REGD: NO. H 18 విడిప్రతి 0-20పై. 24-12-65 శుక్రవారం

ఉదయాదిత్య

నంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37] నంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 51

అదనపు భూమిశిస్తు

—వసూలుకు సుప్రీంకోర్టు అనుమతి

అదనపు భూమిశిస్తు చట్టం చెల్లదనే హైకోర్టు తీర్పుపై ఆంధ్రప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీలు చేయనేచేసింది. సుప్రీంకోర్టు హైకోర్టు వుత్తరువు అమలు జరగకుండా స్టే యిస్తూ, అదనపు శిస్తు వసూలుకు తాత్కాలికంగా అనుమతి కూడా యిచ్చింది. అయితే అదనపు శిస్తుకు వేరే రసీదులివ్వాలని, దీనికి వేరే ఖాతా నిర్వహించాలని ఆదేశించింది. అంటే ఈ పిర్యాటు సుప్రీంకోర్టులోకూడా ప్రభుత్వానికి వ్యతిరేకమైతే, చెల్లించినమొత్తాలు రైతుకు ముదరావచ్చుటకన్నమాట. అందుకే శ్రీ గౌతు లచ్చన్నగారు డిమాండులేకుండా అదనపుశిస్తు చెల్లించవద్దని రైతాంగాన్ని హెచ్చరిస్తున్నారు.

రాష్ట్రీరాజకీయాలు: శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీనుండి హైదరాబాదుదారి అంత సుగమంగా కనపడని స్థితి!

(మా హైదరాబాదు విలేఖరి)



నెల్లూరుజిల్లా కాంగ్రెసువర్గాలలో ఇటీవలవచ్చినమార్పులు యింత అనూహ్యమో అంత ఆశ్చర్యకరమని 'ఉదయాదిత్య' పాఠకులకు చెప్పనవసరంలేదు. కాని అంతమాత్రంతో వాటిప్రభావం రాష్ట్రవ్యాప్తంగా ఏలానివిధంగా వుంటుందని యిప్పుడే ఖచ్చితంగా చెప్పటానడం సాహసమవుతుంది.

ఇనవ్వటికి, టిటికి, రాష్ట్రస్థాయిన జరుగుతున్న, జరగబోతున్న పరిణామాలకూ సంబంధంలేదనుకోవడం పొరపాటవుతుంది.

గత ఐదారుమాసాల్లో రాష్ట్ర రాజధానిలో శీఘ్రమైన కార్యకలాపాలు జరుగుతూవచ్చాయి. ఈకాలంలో నీలం సంజీవరెడ్డిగారు నాలుగుసార్లు యిక్కడికి వచ్చారు. గవర్నర్‌జనరల్ పదవికంటే, యూనియన్ మంత్రివర్గంలో నత్యత్వం కంటే, మద్రాసురాష్ట్ర ముఖ్యమంత్రి పదవినే ప్రధానంగా కాంక్షించారని అదివరకు రాజాజీనిగురించి చెప్పుకునేవారు. అది నిజమవునో కాదో కాని; స్వయంగా నెహ్రూగారిఆహ్వానంపై కాంగ్రెను అధ్యక్ష పదవినలంకరించినప్పటికి సంజీవరెడ్డిగారిలో మళ్లీ హైదరాబాదు ఎప్పుడు వెళ్లిపోదామా, 'గ్రీన్‌లాండ్స్'లో మళ్ళీ మకాం యెప్పుడుపెడ్దామా అనే తహతహ పోలేదు. దివరికి కృతకృత్యులయ్యారు. కాని విధి బలీయమంటారు. పదవినుంచి వైదొలగవలసివచ్చింది. తమకు రాజకీయనన్యాసమే శరణ్యమనిపించినరోజుల్లో నెహ్రూగారు నిర్యాణంచెందడం, కామరాట్ పుణ్యమా అని లాల్‌బహదూర్‌శాస్త్రిగారి మంత్రివర్గంలో ప్రవేశించడం, ముఖ్యమైన మంత్రిత్వబాధ్యత వహించడం జరిగింది. ఈ పరిణామంవల్ల ఆంధ్రదేశంలో అందరికీ ఆనందంకలిగింది. అదివరకెన్నడూ కేంద్రమంత్రివర్గంలో యిద్దరు కేబినట్ స్థాయి ఆంధ్రనభ్యులులేరు.


సంజీవరెడ్డిగారిది విరామంలేని ఆత్మ. వారి యీ తత్వం, వారి సంకల్పబలం, కార్యదీక్షవలెనే బలీయమైనవి. తమ మనోగత భావాలను దాచుకోలేని, కసినంవాటిని అనునయపూర్వకంగా వ్యక్తంచేయలేని వారి స్వభావంతో, సంజీవరెడ్డిగారికి గత 18 మాసాల్లో, ఒకవైపు ఆర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారితో, మరొకవైపు సంజీవయ్యగారితో అడుగడుగున ఘర్షణలు, విభేదాలు పిర్యడినవి. ఇవి పత్రికలకుకూడా ఎక్కాయి. "స్టేట్స్‌మన్" రాజకీయ విలేఖరి ఇందర్ మల్హోత్రా తన "పొలిటికల్ కామెంటరీ" లో రెండుమాసాలక్రితం ఈ విషయాన్ని ఉల్లేఖిస్తూ, సామాన్యమైన నరనమైన

—కొరవ 12 వ పేజీలో

జిల్లా రాజకీయ పరిణామాలు ఢిల్లీలో సంజీవరెడ్డిగారికి నివేదన?

నెల్లూరు జిల్లాలో చెలరేగిన రాజకీయ తుపాను చెలిసింది. వునరావానకృషి ప్రారంభమైంది. తుపాను వీస్తుండగా పిజ్లు వున్నది పీజ్లు పోయింది; పిచ్చుపువున్నది, పిది పోయింది తెలియదు. చెలిసినతర్వాత, అపీరత్నంలో చెతుకలాడవలసివుంటుంది. జిల్లా రాజకీయాలలో నేడు అదే పరిస్థితి కనపడుతుంది.

ఒకవర్గం గంభీరంగా వుంటున్నది. ఎవరు మన, ఎవరు పరాయి అని తేల్చుకునే ప్రయత్నం అవర్గంలో అంతగా వున్నట్లులేదు. ఆ చేరికకు యిది అదను కాదని వారు భావిస్తున్నట్లున్నది బలాబలాలు పరిశీలకు పెట్టుటకుకూడా యిది సమయంకాదని వారు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది. కాననసభ్యులలో కాని, నమితి అధ్యక్షులలోకాని తమకు ప్రస్తుతం మెజారిటీ లేదనేది ఈ వర్గంవారు పూర్తిగా గుర్తించినట్లుంది. అందువల్లనే మౌనం అనువరణీయమని పిరు భావించి వుండవచ్చు. అవకాశంకొరకు నిరీక్షించడమే వుత్తమని పీరు అనుకొనివుండవచ్చు.



రెండోవర్గం, అంటే చంద్రశేఖరరెడ్డిగారివర్గం, జిల్లా రాజకీయాలలో తమస్థానమేదో, తమ బలమేదో తెల్సుకొనే ప్రయత్నంలో నిమగ్నమై వున్నట్లున్నది. విరామంలేకుండా కమశక్తులను నమీకరించుకున్నట్లున్నది. జిల్లా ప్రజలలో ప్రస్తుతం వ్యక్తమవుతున్న అభిప్రాయం—ఇటీవలి పరిణామాలకు విచారంకాదు; ఆనంవారి వర్గాన్ని వ్యతిరేకించి బయట పడినవారు గట్టిగా, నమైక్యంగా నిలువగలరా లేదా అనే ఈ నందేహం ప్రతి ఒక్కరిలో కనవడుతుంది. ప్రజలలోని ఈ నందేహం ఆధారరహితమని రుజువుచేయవలసిన భారం తమపై వడింది కాబట్టి, ఈవర్గంవారు నిర్విరామంగా కృషిచేస్తుండవచ్చు. ఆదిగాక జిల్లా స్థాయిలో భిన్నవర్గాలకు చెందిన నాయకులు పిరమైనారు కాని, స్థానికంగా అవర్గాలు, ఆ విభేదాలు అట్లనేవున్నవి. అన్ని స్థాయిలలో తమవర్గం వారందరిని కలవవలసిన బాధ్యత కూడా వీరిపైన వడింది. అందువల్లనే వీరి మధ్య ఎడతెగని నమావేశాలు, నంప్రతింపులు, చర్చలు జరుగుతున్నట్లున్నది. ఈ రాజకీయ తుపానులో చంద్రశేఖరరెడ్డి అనారోగ్యం బేతంచీద పోయినట్లుంది; క్షణంపాటు రెండుకార్లు ఒక్కచోట పెట్టకుండా వరుసలు తీస్తున్నాడు. ఈవారంలో వారివల్ల తెలునుకోదగిన విశేషాలు అడగదామనుకుంటే, దొరకనేలేదు.

వి. సి. వర్గంవారు గంభీరమైన మౌనం వహిస్తున్నారనేకాని, లోపల అశాంతి లేకుండా యెట్లావుంటుంది? ఈ పరిణామాలవెంటనే నెల్లూరుకువచ్చిన మంత్రి శ్రీ వి. సి. తాను ఆరుమాసాలవరకు పరిస్థితులు గమనిస్తూ వూరుకుంటానని అన్నారట. హైదరాబాదులోమాత్రం, తానుప్రజలముందుకు పోయి నిలబడతానన్నారట. వారి ఈ అభిప్రాయం జిల్లావరకే పరిమితంగా కనబడుతుంది. జిల్లా రాజకీయాలు కేవలం జిల్లాకే పరిమితంకాలేదు కాబట్టి, రాష్ట్రవ్యవహారాలతో పెనవేసుకొనివున్నవి

—కొరవ 7.వ పేజీలో

పూర్ణా బిస్కెట్టు ఫ్యాక్టరి

సుబేదారుపేట—నెల్లూరు

క్రిస్తసు, నూతన సంవత్సరములకు



రకరకాల అలంకారముల కేకులు మా వద్ద విక్రయమునకు సిద్ధముగా యున్నవి.

కావలిలో మా వస్తువులు లభించుచోటు :

లక్ష్మీస్టోర్సు (కోర్టుఎదుట)

**** అన్ని రకముల కేకులు ****

అందమైనవి! నిపుణులచే తయారుకాబడినవి!! రుచికరమైనవి!!!

సకల రుచులకు - బుతువులకు అర్హమైనవి.

(జన్మదిన బహుమతులకు - వివాహములకు -

తేనీటివిందులకు చాల అవసరము)

ఈ ఏడు మా ప్రత్యేకత:.

బోవా, బాదం, చాకోలేట్, క్రీం

ఇంకను

అన్నిరకముల బిస్కెట్లు, బన్నులు, రొట్టె, రస్కులు, వారి వారి రుచులకు తగినట్లు దొరకును.

Phone :: Office : 294, Factory : 496, Residence : 492.

భూమి అమ్మబడును

మాదరాజుగూడూరు పొలంలో వుండు మా తాలూకు మాగాణి భూములు అమ్మబడును. యకరం 1-కి రూ. 5500/- లు. పుష్కలమైన నీటిపారుదల గలదు. యెలక్ట్రిక్ మోటారు, పంపు మున్నగు సౌకర్యము లమర్చియున్నవి. తోటపైర్లు, సేద్యముగూడ పెట్టుకొనవచ్చును.

వివరములకు:-

Advt. Box No. 148,

జమీన్ రైతు—నెల్లూరు.

నంద్యాల డి॥ ము॥ కోర్టులో

ఒ. నె. 284/60. ఇ. పి. 236/65.

నగలా సంజీవరాయుడు, సాకిన్ - చుండూరు - ఆళ్ళగడ్డ తాలూకా —వాది.

మూల చిన్నలక్ష్మి రెడ్డి, సాకిన్ - బత్తలూరు, ఆళ్ళగడ్డ తాలూకా —ప్రతివాది.

ప్రతివాది తాలూకు స్థిరాస్తి బత్తలూరు గ్రామం పొలంలోని సర్వే నెం. 330 రు పైకి య 2-92 ట్లు నాగులచేను పై కోర్టు వారివల్ల, పై కోర్టు యెదుట 2-2-66 తేదిన పగలు 11 గంటల నుండి యేలం వేయబడును. కావలసిన సవాలు దార్లు హాజరై సవాలు చేయవచ్చును.

—యినుకపల్లి సుబ్బమూర్తయ్య, వాది అడ్వకేటు.

రాజమండ్రి డి॥ ము॥ కోర్టులో

E.P. 203 of 65. O.S. 65 of 62.

మిద్దల రాతయ్య ... —వాది.

వెంకకోట అప్పలస్వామి వగయిరాలు —ప్రతివాదులు.

ఈ నెంబరు వాదికి ప్రతివాదుల వల్ల రావలసిన డిక్రీబాకీ వసూలు చేసుకొను టకుగాను ప్రతివాదుల తాలూకు ఆస్తిహోరు చిలా మునగాలగ్రామం తా॥ యీనాం పట్లం రివిజన్ సర్వే నె. 246 రు పూరాయ 2-68 ట్లలో ఉత్తరంవైపు య 2-40 సెంట్లున్ను (2) రామవరం గ్రామం తా॥ జరాయితివల్లం రివిజన్ సర్వే నె. 138 రు. పూరా య 2-12 ట్లు భూమిని నదరు రెండు అయిటములు య 4-52 ట్లున్నూ పై కోర్టువారు 18-1-1966 తేది పగలు 11 గం॥ లగాయతు వేలము వేయుదురు. నదరు వేలములో పాడుకొన దలచినవారు ఆస్తియొక్క వివరములు వాది అడ్వకేటు గారి ఆఫీసులోగాని, శ్రీ సెంట్రల్ నాజరు వారి ఆఫీసులోగాని తెలుసుకొనవచ్చునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

—టి. వి. యస్. రామకృష్ణారావు, అడ్వకేటు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

O. P. No. 23 of 1965.

కొలిశెట్టి అంకారావు వగయిరాలు —పిటిషనర్లు.

కొలిశెట్టి వెంకటసుబ్బరావు వగయిరాలు —రెస్పాండెంట్లు

రెస్పాండెంట్లు: (1) కొలిశెట్టి వెంకటేశ్వర్లు భార్య వెంకటసుబ్బమ్మ (2) కొత్తమాసు పేర్రయ్య భార్య యీశ్వరమ్మ-

ఈ నెంబరున పెద్యాలలో నమూదు చాలిన బాకీను రాబట్టుకొను నిమిత్తము వారిపేర్లతో వుండిన పిలుసామాను అమనలించి పిటిషన్ దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తము 10-1-1966 తేదికి వాయిదావేసి యున్నారు. వాయిదారోజు పగలు 10 గం॥కు ఈ కోర్టువారియెదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

—కొండవలూరు సుబ్బరాయుడు, పిటిషనర్ల అడ్వకేటు.

కొండవలూరులో

జమీన్‌రైతు

ప్రతులు

యీ క్రిందిచోట దొరకును:

* * *

శ్రీ కొండవలూరు బలరామయ్య

బస్టాండు

జమీన్‌రైతు

శ్రీ విశ్వావసు పుష్య శుద్ధ విదియ
శుక్రవారం 24-12-1965

బియ్యం ధర

ఆహారధాన్యాల కొరత ఒకటి తీరని సమస్య అయితే; వాటి ధరలు, పంపకం అంతకంటే తీరని సమస్యగా వుంటున్నది. ఆహార పదార్థాల విషయంలో స్వయం పోషకత్వాన్ని సాధించుకోలేక పోయాం, సరే; పద్దెనిమిదేళ్ల అనుభవం తర్వాతకూడా ధరల నిర్ణయము, పంపకం విషయంలో సైతం నిలకడైన విధానాన్ని రూపొందించలేక పోతున్నాము, అమలు జరపలేకపోతున్నాము.

ఆహార సమస్యా పరిష్కారానికి అవసరమైనది కేవలం అధికారుల్నేకాదు; అశాఖకు సమర్థవంతులైన, ధైర్యవంతులైన, స్వతంత్ర విధానాన్ని అనుసరించగలిగే పలుకుబడిగల్గిన మంత్రులుకూడా అవసరం. 1952 లో కేంద్ర ఆహారమంత్రిగా కీర్తిశేషులు శ్రీ కిద్వాయ్ కంట్రోళ్లను, రేషనింగును రద్దుజేసి, దేశానికి వాటినుండి విముక్తిని ప్రసాదించారు. సాహసోపేతమైన వారి ఈ నిర్ణయానికి కారకులు అనాటి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రాజాజీ. మద్రాసురాష్ట్రంలో రేషనింగుకు, కంట్రోళ్లకు స్వస్తిచెప్పి, దేశానికి మార్గం చూపినవారు వారు. కంట్రోళ్లను రద్దుచేసినందువల్ల ధరలు పెరగలేదు, కొరత ఏర్పడలేదు. ప్రజలు సుఖ సంతోషాలను పొందారేకాని, కష్ట నష్టాలకు గురికాలేదు. ప్రణాళికలు అమలు జరిగకముందు, దాదాపు ఇరవై వేల కోట్లరూపాయలు అభివృద్ధి కార్యాలపై వెచ్చించక మునుపు; రేషనింగు, కంట్రోళ్లతో అవసరం లేకుండా, ఆహార సమస్య ఆందోళనకు ఆస్కారం కల్గించనపుడు; మూడుప్రణాళికలు పూర్తికావస్తున్న నేడు, ఆ సమస్య అస్తవ్యస్తంగా, ఆందోళనకరంగా, భయవిహ్వలంగా తయారైనదంటే, మనగమనంముందుకా వెనుకకా అనే సందేహం కలుగుతున్నది. భవిష్యత్ ప్రణాళికలనుగూర్చిన ఆలోచనలకంటే, ముందు ఈ తిరోగమన కారణాలనుగూర్చిన సమాలోచనలు జరపడం అవసరంగా కనబడుతుంది.

బియ్యంధరలనుగూర్చి మన ప్రభుత్వవిధానాలు ఎంతఅస్థిరంగావున్నవో చూపటం యిచ్చట మా వుద్దేశ్యం. ప్రభుత్వ నిర్ణయాలకు, ఫుడ్ కార్పొరేషన్ విధానాలకు సమన్వయంలేదు. మిల్లర్లకు, వర్తకులకు వర్తించే ప్రభుత్వచట్టం ఫుడ్ కార్పొరేషన్‌కు వర్తించేట్టులేదు. ఉదాహరణకు చూడండి: ప్రభుత్వం ధాన్యానికి గరిష్ఠ ధర నిర్ణయించింది. బియ్యానికి చిల్లరధర కూడా ఏర్పాటుచేసింది. మొలగొలుకులు బియ్యం కిలో 0-76 పైసలు. అంతకంటే ఒక్కపైసా యెక్కువకు అమ్మినా వర్తకులను పట్టుకున్నారు, కేసులు

ఈ వారం విశేషాలు

యుగాలు మారుతున్నా, అయాయుగాలవల్ల వచ్చే అరిష్టాలు మాత్రం అట్లనే వుంటున్నాయి. లేకుంటే చలికాలంలో ఢిల్లీ రాజధాని నగరంలో ఇప్పటికి తొమ్మిది చలిచావులా? ఘోరం! ఇకమీదట నగరంలో ఎవరూ రాత్రులపూట పడుకోకుండా నగర పౌరీసులు గట్టిపర్యలు తీసుకోవాలని శ్రీ నందాగారు పౌర 'సుగ్రీవాజ్ఞ'ను జారీచేశారు. పోలీసులు రాత్రులపూట నగరమంతా తిరిగి పేవ్‌మెంట్లమీద నిద్రపోతున్నవారిని లేవగొట్టి నగరంచుట్టూ నెలకొల్పబడివున్న 'రాత్రి వసతి స్థలాల్లో'కి చేర్చాలట. అక్కడ వారికి పౌక దుప్పటికూడా యివ్వబడుతుందట. పురపాలక సంఘంవారు యిప్పటి వరకు 22 రాత్రి వసతిస్థలాలను ఏర్పరచి 4700 మందికి పడకయేర్పాట్లు చేసివున్నారట. ఇంకా 5 వేలు వుంటారని అంచనా అట. ఇట్లనే అన్నినగరాల్లో యీయేర్పాట్లు చేయకూడదా?

పెట్టారు, జరిమానాలు విధించారు. ఇప్పుడు ప్రభుత్వఅధ్వర్యాన నెలకొల్పబడిన చిల్లరఅంగళ్లలో కిలో 85 పైసలకు అమ్ముతున్నారు. ప్రయివేటు వర్తకులు ఈధరకమ్మితే అది బ్లాక్‌మార్కెట్ అయింది, చట్టవిరుద్ధమయింది; ఫుడ్ కార్పొరేషన్ కాబట్టి అదే న్యాయ ధర అయింది, చట్టవిహితమైంది! ప్రభుత్వం నిర్ణయించినధర 76పైసలు వున్నపుడు, బయట 80-81 పైసలుఅమ్మింది; ప్రస్తుతం ప్రభుత్వ ధరే 85 పైసలున్నపుడు, బ్లాక్ మార్కెటులో యింకెంత పెరుగుతుందో చెప్పలేము. చట్టం అన్నపుడు వర్తకుల కొకవిధంగా, ప్రభుత్వసంస్థకింకొకవిధంగా వుండుటకు వీలులేదుగదా! ఇంకొకవిషయంకూడావుంది. ఖర్చులు వగైరాలక్రింద మిల్లర్లకు క్వింటాల్‌కు రూ 2 లు అనుమతిస్తే; అదే ఫుడ్ కార్పొరేషన్‌కు రూ 9 లు అవుతుందట. దానివల్లనే చిల్లరధర పెంపకం జరిగినట్లుంది. దీనినిబట్టి ఒకవిషయం స్పష్టమవుతుంది. ఎప్పుడైనా ఏవిషయంలోనైనా, ముఖ్యముగా వ్యాపారాదికాలలో, ప్రభుత్వ సంస్థలకంటే, ప్రయివేటు వ్యాపారులే ఖర్చులు పొదుపుచేసి, కొంత చౌకగా సరఫరా చేయగలరు. ఈ సత్యాన్నే ఈ బియ్యంధరలలేడా రుజువు చేస్తుంది. బియ్యం చిల్లరధర పెరిగినా, రైతుకు ధాన్యంధరమాత్రం పెరగదు. అంటే అటు వుత్పత్తిదారుకు ఎక్కువధర ముట్టడములేదు, ఇటు కొనుగోలుదారుకు సరసంగా బియ్యం లభించడంలేదు. ఫుడ్ కార్పొరేషన్‌వల్ల ప్రజలకు కనబడుతున్న ప్రత్యక్షఫలితం యిది!

లెవీ విధానంలో నెల్లూరుజిల్లాకు సంబంధించి ఒక క్రొత్తమార్పు చేయబడింది. పూర్వం రైతులకొక్కరికే లెవీవుండేది. ఇప్పుడు లెవీధాన్యంపోను, మిగతా ధాన్యాన్నికొనే మిల్లరు అందులో 75 శాతం లెవీని ప్రభుత్వానికివ్వాలె. అంతేకాదు, మిగిలిన 25 శాతంకూడా కలెక్టరు అనుమతిలేనిదే అమ్ముకోకూడదు. దీనివల్ల ధాన్యం, బియ్యం వ్యాపారము, అమ్మకము, పంపకము అంతా అష్టదిగ్బంధనమైపోతుంది. ధర ఎక్కువైనా, ముక్కిపోయినా ఫుడ్‌కార్పొరేషన్ యిచ్చే బియ్యమే కొనుగోలుదారుకు గతి! ఇంకో మార్గంలేదు.

అటు రైతుకు, ఇటు వినియోగదారుకు లాభదాయకం కాకపోవడంకాదు, నష్టదాయకమైన ఈ విధానాన్ని అనుసరించుటలో ప్రభుత్వోద్దేశ్యమేమిటో అర్థం కాదు. మిల్లర్లు, వ్యాపారులవర్గాన్ని తుడిచిపెట్టడమే ప్రభుత్వ ఆశయమైతే, దానివల్ల ప్రజలకుకలిగే మేలేమిలేదు.

—

* * *

నెల్లూరుమీదకు విరుచుకు పడవల్సిన తుఫాను తూర్పుపాకిస్తానుమీదకు పోయి పడ్డది. తూర్పుపాకిస్తాన్ కోస్తాలోని చిటగాంగ్, కాక్స్ బజార్ ప్రాంతాలమధ్య భయంకరమైన తుఫాను చెలరేగి మూడు గంటలపాటు ఎడతెరిపిలేకుండా గంటకు నూరుమైళ్ల వేగంతో తుఫాను గాలులు వీచాయట. కోస్తాప్రాంతమంతా వుప్పెన కెరటాలు చెలరేగి తీరంలోని అనేకదీవి గ్రామాలను ధ్వంసంచేశాయి. దాదాపు 25 వేలమంది మరణించారంటున్నారు. ఆరు నెలలక్రితమే 17 వేల మంది మరణించి తుఫాను దెబ్బకు గురి అయిన తూర్పు పాకిస్తాన్ మళ్ళీ యీ ఘోరానికి గురి కావడం మహా విషాదం.

* * *

వెర్రి వేయివిధాలన్నారు పెద్దలు. వెనకటికెప్పుడో ఔరంగజేబు రాజ్యపాలన చేస్తున్నప్పుడు సంగీతాన్ని నిషేధించి పారేశాడట. ఇప్పుడు పాకిస్తానులో యీ బాపతు మూర్ఖత్వమే దర్శనమిస్తున్నది. తూర్పు పాకిస్తాన్ రేడియో ప్రసారాల నుంచి 'రవీంద్ర సంగీతం' నిషేధించివేస్తూ తూ. పా గవర్నరు అబ్దుల్ మునీంఖాన్ వుత్తర్వులు జారీచేశాడట. రవీంద్ర సంగీతమంటే అదొక సాంస్కృతిక సామ్రాజ్యవాదమట. ఇకమీదట విజాతీయ సంస్కృతిని సహించబోమంటున్నాడు ఆ ప్రభ్వుడు! తిక్క కుదిరింది తలకు రోకలి చుట్టమన్నాడట వొకాయన, అట్లావుంది వీరి తిక్క, సంకుచితమనస్కత! తూర్పు పాకిస్తానులో అధికసంఖ్యాకులు బెంగాలీలు. విశ్వకవి రవీంద్రుని అక్కడనుండి వెలివేయడం షేక్స్పియర్‌ను ఇంగ్లండువానిగా భావించి, వెలివేయడమే అవుతుంది. రవీంద్రుని గానం ప్రధానంగా మానవ హృదయగానం. ఆయన సంగీతంలో బెంగాలీ జానపదగానరీతులేకాదు, చైనీస్, జపనీస్ బాణీలెన్నోకలిసి, బౌద్ధ, సూఫీ, మంగోలియన్, హిబ్రూ సంస్కృతులెన్నో మేళవించిన సంగీతసంస్కృతి. ఇవన్నీ మతమౌఢ్యులైన పాక్ సోదరుల తలకెక్కుతాయా?

* * *

చంద్రలోకానికి వేసిన నిచ్చెనలో మరోమెట్టు పైకివెళ్లారు శాస్త్రజ్ఞులు. అంతరిక్షంలో జెమినినౌకల సమాగమం సుసాధ్యమైంది. రోదసీనౌకలను ఇష్టంవచ్చిన రీతిలో త్రిప్పడం, అనుకొన్నచోటుకు నౌకను తీసుకెళ్లడం, ఏ కక్ష్యలోనైనా సులువుగా ప్రవేశించడం, నిరాఘాటంగా రోదసిలో తేలియాడడం— ఈ ప్రక్రియలన్నీ వీరి శాస్త్రజ్ఞులు హస్తగతం చేసుకుంటున్నారు.

డిసెంబరు 4 తేదీన ప్రయోగింపబడిన



సైప్రెస్‌లో అకస్మికంగా మరణించిన భారత మాజీ సైనిక దళాధిపతి జనరల్ తిమ్మయ్య


మొదటి జెమిని-7 నౌక అంతరిక్షంలో భూమికి కొన్నివందలమైళ్ల ఎత్తున గంటకు 17 వేల 500 మైళ్ల వేగంతో పరిభ్రమిస్తుంటే; 15 తేదిన పంపబడిన జెమిని-6 నౌక అంతకుముందు ప్రయాణిస్తుండిన యీ 7 నౌక కక్ష్యలోకిప్రవేశించి, దానితో కల్సి రెండింటికిమధ్య కొన్ని అడుగుల దూరంమాత్రమే వుండేవిధంగా నడిపించి రెండూ బృందయానాన్ని ప్రారంభించడం వ్యోమయాత్రలో ఒక ప్రధానమైనప్రక్రియ. ఈ రెండు మైళ్ళ వ్యోమనౌకల వేగాలలో రెండు వ్యత్యాసంమాత్రం వుండినదట. ఒకదశలో ఈ రెండింటిమధ్య కేవలము 6 అడుగులదూరమే వుండిందట. వారు మామూలుగా భూమిమీది ప్రయోగస్థావరాలకు నివేదికలు పంపుతూనే వున్నారు. సుమారు 6 గంటలసేపు సమీపంగా ప్రయాణించి తర్వాత విడివడ్డారట.


ఇంతవరకు ప్రయోగించిన నౌకలన్నిటిలోకి యీ జెమిని-7 బరువైనది. ఇందులోని యాత్రికులిద్దరూ ఎక్కువకాలం "ప్రెషరైజ్‌డు" దుస్తుల్లోగాక మామూలు దుస్తుల్లోనే గడపడంకూడా గమనార్హమైన అంశం. చంద్రమండలాన్ని చేరుకోవడానికిముందు రోదసీనౌకలపై భూమ్యాకర్షణశక్తి ప్రభావం లేకుండా చేయడానికి వేదికల మాదిరిగా నిర్మించుకొని వాటినుంచి నౌకలను ప్రయోగిస్తే చంద్రమండలాన్ని చేరుకోవడం సులభసాధ్యం కావచ్చు. ఈ ప్రక్రియలన్నిటిలో నూ శాస్త్రజ్ఞులు విజయాన్ని సాధించి చంద్రమండలాన్ని సమీప భవిష్యత్తులోనే చేరుకోవడం సాధ్యం కావచ్చునేమో చూద్దాం.

* * *

మన్గస్గరు అమెరికన్ నటీమణులు, సుంగురు నటులుకల్సి సంయుక్తంగా దిగంబరులై నగ్నంగా నృత్యంచేసిన సన్నివేశాలతోకూడిన పాట ప్రదర్శనను స్వీడిష్ టెలివిజన్‌సంస్థ మొన్న రాత్రి ప్రసారం చేసిందట. నాగరికత గాలివాటమెటున్నదో గమనించని ప్రభుత్వాలెవరున్నారిప్పుడు యీ యుగంలో? —కొరవ 12పేజీలో

* * *





14 రోజులపాటు అంతరిక్షంలో జెమిని-7 వ్యోమనౌకలో యాత్రచేసి ప్రపంచ రికార్డు స్థాపించిన అమెరికా రోదసీ వీరులు ఫ్రాంక్ బోర్మన్ — జేమ్స్ లోవెల్

లోకసంచారి

★ నంబూద్రిపాదం, అయూబ్‌ల పని మనలను ఏమరుపాటులో వుంచడమే
★ చైనాబలమెంతో తెలుసుకుంటారా?
★ సుకర్ణాయపని ఐపోయింది!
★ నాజర్ సంకటంలో పడినాడు
★ ఐ. ర. స. లో టిబెట్ సమస్య

టాష్కెంట్ సమావేశంలో రష్యా-అమెరికాల ఒత్తిడి వస్తుంది; పాకిస్తానుకు కొంతవరకు నంచివ్వమంటారు; మన వ్రధాని బాగ దూకుడుతో వుండవలెను; చైనాతో పాకిస్తానుకు దోస్తు కలిగివుండడం అమెరికా-రష్యాలకు గిట్టదు; అందువలన ఈ ఒత్తిడి సంభవం-డిసెంబర్ 17 న బహిరంగసభలో అలహాబాద్‌లో సంయుక్త సోషలిస్టుపార్టీ (లోహియావర్గం) అధ్యక్షుడు శ్రీ యస్. యమ్. జోషి నుడువు.

తాను కాశ్మీర్ విషయంలో తటస్థంగా వుంటానని (అంటే అమెరికా తటస్థంగా వుంటుందని) బాస్సా అఖరున అయూబ్‌తో చెప్పివంపినాడని ఈ వంక్తులు వ్రాసే టప్పటికే వార్త అందినది.

ఈ మర్మాలన్నీ ముందుగానే ఎరిగిన వారై 'వృషిడు బుద్ధులుగల' మన 'పొట్టి' శాస్త్రి కాశ్మీర్ ఎక్కడా ఎప్పుడూ చర్చనీయాంశం కాదన్నాడు.

. . .

అంతేగాదు. మనపై కత్తిగట్టిన వారి ద్దరు వచ్చిమోసగాండ్రని మన వ్రధాని నుద్దించి, అవాజ్ - కిసాన్ - వ్రజలంతా యుద్ధానికి సిద్ధంగావలెననీ, శత్రువుపై దెబ్బకు దెబ్బతీసి పాఠం నేర్పుతామనీ ఆయన వ్రకటించాడు. ఈ ఆజ్ఞను మనం శిరసావహింతాం.

. . .

అదేరోజున, కాదు, అంతకుముందు రోజున డిసెంబర్ 16 సాయంత్రం బొంబై సభలో మాట్లాడుతూ, టాష్కెంట్‌లో పాకిస్తానుతో సంధి మాటలు జరుగుతున్నట్లైతే, చైనాతో ఎన్నటైనా సామరస్యం తప్పదు గనక తప్పక్క లేమ్యం అని లెఫ్ట్ కమ్యూనిస్టు (చైనాభక్త) నంబూద్రిపాదం సలహా యిచ్చాడు.

అటు అయూబ్‌గానీ, ఇటు నంబూద్రిపాదంగానీ, వీరి పని ఏమంటే మనలను ఏమరుపాటులో వుంచడం.

వాస్తవమేమిటంటే, చైనా-పాక్‌శక్తులు కలిసి మనలను తిప్పలు పెడుతున్నవి. వాటిని ఎదుర్కొని, మన బలవ్రదర్శనం ద్వారా, వాటి కోరలు పీకితే, అనాడు రెండూ జాయింట్‌గాగానీ, వేర్వేరుగాగానీ దాసోహం అంటవి.

అందువల్ల మన రక్షణశక్తినీ, యుద్ధ ప్రాతిపదన్నీ పెంచుకోవడమే మన కర్తవ్యం.

. . .


చైనా బలమెంతో తెలుసుకుంటారా? ఎంత బలమున్నా మనకు భయంలేదు. మన స్వాతంత్ర్యాన్ని హరించేవారితో ప్రాణాలొడ్డి పోరాడ్డానికి మనం సిద్ధంగా వున్నాము. కాని ముష్కరుడైన శత్రువుతో పోరేటప్పుడు వాని బలాన్ని తక్కువగా అంచనా వేయకూడదు.

సేన చైనావద్దగలది ప్రపంచంలోకల్లా పెద్దది. దానివద్ద అటంబాంబువున్నది. మిగ్-21 వంటి డెల్టావింగ్ సూపర్సానిక్ ఫైటర్ రకం యుద్ధవిమానాలను చైనా స్వయంగా తయారుచేసుకుంటున్నది.

ఇంతకంటె ముఖ్యమైనది చైనా నౌకాశక్తి. లోకం దీనిని గమనించడంలేదు. లండన్‌లోని యుద్ధతంత్ర వరిశీలన విద్యాసంస్థద్వారా తెలిసినసంగతులు వినండి. 400 మైళ్ళ పోగల మిసైళ్లను విసిరే జలాంతర్గాములను చైనా తయారుచేస్తున్నది. అమెరికా నౌకానిపుణుడు లెఫ్టినెంట్ కల్నల్ ఫ్రాంక్ కేస్ వొక వత్రికలో చెప్పినదానినిబట్టి, చైనావద్ద 28 జలాంతర్గాములున్నవి. అందులో 21 ఆధునిక లాంగ్-రేంజిరకాలు. 1956 నుండీ యివి చైనా నౌకాకర్మాగారాలలో సిద్ధమవుతూ వున్నవి. మనకింకా ఒక జలాంతర్గామి రానున్నది!

చైనావద్ద మూడు కొత్త డిస్ట్రాయర్లు నిర్మాణంలోవున్నవి. షాంగే, కాంటన్

—తొరవ 10-వ పేజీలో



దామోదరలోయ ప్రాంతంలోని చంద్రపురిలో నెలకొల్పబడి నవభారత నిర్మాతకు సగౌరవంగా అంకితమివ్వబడిన థర్మల్ విద్యుత్ కేంద్రం. 4 లక్షల 20 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తినివ్వగల ఈ కేంద్రం అమెరికాసహాయంతో నిర్మించబడింది. దీనివల్ల బీహార్, బెంగాల్ పరిశ్రమలకు విద్యుచ్ఛక్తిఅందగలదట.

వారం... వారం... దేశభ్రమరి

టాష్‌కెంటులో ఏమి జరగబోతుంది?

టాష్కెంట్ ఫలితం అప్పుడే కొంతవరకు చేకూరింది. అయూబ్ అమెరికాలో అక్షింతలు వేయించుకుని వచ్చినాడు. అంతకంటె ముందుగానే మనకు అమెరికా ఆహారం వంపడానికి సిద్ధమైనది.

ఇక టాష్కెంట్‌లో ఏమి జరగబోతుంది? మనకేమి అపకారం జరగకుండా మన ప్రధాని కాపాడుతున్నాడు; కాశ్మీర్ చర్చనీయాంశం కాదని ఆయన స్పష్టంగా వదేవదే తెలియజేస్తున్నాడు. ఇది రష్యా నాయకుల కార్యభారాన్ని తేలికచేస్తుంది.


ఎందుకంటె - అవకాశవాదాన్ని ఒక శాస్త్రంగా అభ్యసించిన పాక్‌నాయకులు తమ దురాక్రమణవృత్తికి పనికివచ్చే లాభం వారి వేరానికే వస్తారు. మనతో, వారితో సమానంగా మైత్రిని సాగించదలచిన రష్యన్ల సూత్రవిధానాన్ని అవకాశంగా పురస్కరించుకుని, టక్కులమారి పాక్ నాయకులు రష్యా ఆదరణవల్ల తమకేమి లభించినట్లు? అని ప్రశ్నిస్తే, మనపై ఏదో విధంగా ఒత్తిడి ఆరంభమవుతుంది. అందువలన, పాక్ దుష్టుల ముందరికాళ్ళకు బంధాలు వేయవలసివచ్చింది. మనప్రధాని ఆపని చేసివేశాడు.

బొకారో స్టీల్‌మిల్లుకు పథకం అప్పుడే తయారుచేసి యిచ్చిన రష్యన్ వైజ్ఞానికుల యత్నాన్ని మనం ఒక సంకేతంగా పరిగణిస్తే, రష్యా సూత్ర విధానంలోకూడా భారతదేశంపట్ల అనేక అవలంబించే స్నేహ సాంప్రదాయంలో మార్పులేనట్లు తోస్తుంది.

కాని, ఈ సూత్రవిధానంలో పాకిస్తాన్ పట్ల రష్యా వృద్ధిచేసుకున్న సద్భావఫలితం మనకేవిధంగానూ అడ్డురాకుండా కాశ్మీర్ చర్చనీయాంశం కాదని మన ప్రధాని స్పష్టీకరించడం రాజకీయంగా యుక్తియుక్తంగానూ మనకు ఒక కవచంతో సమానంగానూ వున్నది.

పాక్ దురాక్రమణను రష్యా ఖండించలేదు; భద్రతామండలిలో ధాంట్ అధికార అభిప్రాయాన్ని అడ్డుకున్నప్పుడుకూడా రష్యా పాక్ వ్యక్తిని ఖండించలేదు; స్వామాన్య

—తొరవ 8 వ పేజీలో



మనం మన కార్మికులను చూచి గర్విస్తున్నాము. వాళ్లు దేశ అభివృద్ధికి, దేశరక్షణకు అవసరమయిన సామగ్రిని యంత్రముల సహాయంతో తయారు చేస్తున్నారు యుద్ధము యిప్పుడు ఆగిపోయినప్పటికి పాకిస్తాను, చైనాలనుండి మన స్వాతంత్ర్యానికి భంగము కలిగే ప్రమాదం వుందని వారికి తెలుసు. అవును నిజమే. మన కార్మికులు దేశానికి సేవ చేస్తున్నారు. మీరు చేస్తున్నారా?

భారత దేశం ఒక్కటే
భారత ప్రజలు ఒక్కటే

DA 65/F 8

జనవాణి

జిల్లా రాజకీయ తుఫాను

విగత సమయాలలో ఎట్టున్నప్పటికి యుద్ధసమయంలో తగాదాలను పెంచు కోవడం దేశానికి అరిష్టం. దేశం వుంటేనే కదా పార్టీలు! ఇంతకూ ఈ రాద్ధాంతాలకు వెనుక ఏసిద్ధాంతాలు వున్నట్లూ హేతుృగా కనపడదు. కుటుంబ నియంతృత్వాలు వుండకూడదనే వాదాన్ని ఎవ్వరు ప్రతి ఘటించకూడదు. గాంధీగారు ప్రసాదించిన స్వాతంత్ర్యాన్ని వ్యక్తుల ఆగ్రహానుగ్రహాలకు బలియొనర్చడం క్షమించరాని అవమానం; క్షమించరాని ప్రజాద్రోహం.

యుద్ధసమయాల్లో చీమ చిటుక్కు మన్నప్పటికి గోరంతను కొండంతలుగా మారిపోయి అరాచకానికి అట్టంపోస్తుంటాయి. ఈ ప్రమాదాన్ని తప్పించుకోవడానికి సంపూర్ణ ఆత్మసమర్పణ అత్యవసరము. అనేక అవులపాలు ఇన్నాళ్లనుండి గ్రోలుతుండిన అతికాయులు, మహోకాయులు కొన్ని సంవత్సరాలపాటైనా అధికార పిపాసను వర్జించి, అట్టి కోరికలకే తాముకూడ అట్టులుదాచుచుండే తోడివాన వులకు కొంతకాలమైనా వదలడం వాంఛనీయము. తప్పు ఒప్పు అని నిర్దుష్టముగ నిర్ణయించగలవారు ఈ తగాదాలలో ఎవ్వరులేరని అందరికి కొంతో, గొప్పో మాసిపోని మచ్చలున్నాయని మనము గ్రహించగల్గినచో నహనము, శాంతి మండలంలో ఏర్పడగలదు.

మన కో-ఆపరేటివ్ సంస్థలను, కాంగ్రెసు ఆలయాలను, పరిషత్తులను, విద్యా సంస్థలను, పంచాయతీలను, నూతనంగా

—తరువ 9-వ పేజీలో

లాభదాయకమైన ప్రత్తి పంట

స్వీయానుభవాలు – ప్రత్యక్ష ప్రయోగాలు

నెల్లూరు-కోవూరు డెల్టాభూములలో రెండవకారుకు ప్రత్తిపంట లాభదాయకమైనదని వ్యవసాయ శాఖచెప్పడమేకాదు; ప్రయోగశీలురైన కొందరు రైతులు స్వీయానుభవంతో దీన్ని నిజమని రుజువు చేశారు. వారిలో ఒకరు మినగల్లు వాసి, విద్యావంతుడైన యువకర్షకుడు శ్రీ ఆల్తూరు కోటారెడ్డి వీరు ప్రత్తి సాగుజేసి ఎకరాకు రూ 1438 లు నికరాదాయం పొందారు. కోటారెడ్డిగారి స్వీయానుభవాలే ఈక్రింది వ్యాసం. —సం. జ. రై.

రత్నాలోకం

నేను నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా మినగల్లు వాస్తవ్యుణ్ణి. నాకు వూరికి సమీపంలోనే ప్రత్యేకంగా మంచి సారవంతమైన నాలుగెకరాల మాగాణి–అరెకరం మెట్ట కల్పినప్లాటువుంది. గత ఫిబ్రవరిలో అక్కడ ఫిల్టరు పాయింటుదించి మాగాణిలో కేసరి వేయాలనుకొంటూ వుండేవాణ్ణి. ఇంతలో 'జమీన్‌రైతు'లో ప్రత్తిపంటను

శ్రీ ఆల్తూరు కోటారెడ్డి బి. యస్‌సి.

గూర్చి పడినవ్యాసం నాలో ఆసక్తిని రేకెత్తించింది. పి 216 ఎఫ్ అనే మేలు రకం అమెరికన్ జాతిప్రత్తిని వరికోసి మరల వూడ్పులుపెట్టే మధ్యకాలంలో– అంటే నవంబరు, డిసంబరునుండి జూన్, జూలై వరకు యీ ప్రత్తిని పండించి రైతులు అధికలాభం పొందవచ్చునని జిల్లా వ్యవసాయ శాఖాధికారి (ఇప్పటి కావలి డి. ఏ. ఓ.) శ్రీ బి. నరసారెడ్డిగారు విపులంగా ఆ వ్యాసంలో వ్రాశారు. అదిచూసిన తర్వాత పైనచెప్పిన నాలుగెకరాల్లో ప్రత్తిని వేయదలచాను. కాని మావూరి రైతుసోదరులందరు నన్ను నిరుత్సాహపరిచి కేసరి పెట్టవయ్యా అని చెప్పడం ప్రారంభించారు. శ్రీ నర్సారెడ్డిగారు మా గ్రామానికి విచ్చేసి రైతులతో సంప్రతించి, వారిని నచ్చచెప్పి, కనీసం వొక ఎకరమన్నా వేసి చూడమని నన్ను ప్రోత్సహించారు. అందుకు సంసిద్ధుడనై వారిద్వారా కొన్ని ఇంగ్లీషు, తెలుగు వ్యవసాయిక పుస్తకాలు, పత్రికలను తెచ్చి యీ పైరునుగూర్చి వివిధ రచయితలు వ్రాసిన సమాచారాలను చదివాను.

నేను ప్రత్తివేసినభూమిలో మొలగొలుకుల వరికి మెడవిరుపు (Blast) మొదలైన తెగుళ్లు ఆశించాయి. భూమిలోని చెత్తా చెదారం, లేక, కొయ్యకాలు తగులబెట్టితే వేయబోయే పైరుకు తెగుళ్ల తదితర జబ్బులబాధ అంతగా వుండదని, బూడిద వల్ల భూమికి పొటాష్ లభ్యమవుతుందని వొక ఆంగ్ల వ్యవసాయపత్రికలో చదవడం తటస్థించింది. సాధారణంగా ప్రత్తి పైరు భూమినుండి నత్రజనిని, భాస్వరముకంటె పొటాష్‌ను యెక్కువగా తీసుకొంటుందని కూడా వినివున్నాను.

నేను ప్రత్తివేసిన ఎకరంలో సరిగా మధ్యన గనిమవుంది. అందులో ప్రయోగం చేయదలచాను. అరఎకరంలో కొయ్యకాలుతగులబెట్టించాను. మావూరిలో అదే సమయంలో యాదృచ్ఛికంగా వొక రైతు సోదరునికుప్ప తగులబడిపోతే అందులోని బూడిద వొకబండి అంటే 2 బళ్లలు తెచ్చి మిగతా అర ఎకరంలో చల్లించాను. రైతు సోదరులంతా విరగబడినవ్వారు. ఆక్రితం సంవత్సరంలో బుచ్చిరైతు శ్రీ అత్తివల్లి మల్లారెడ్డి మాగ్రామ సమీపం

—తరువ 8-వ పేజీలో

1980 బంగారం బాండ్లు

విరివిగా కొనండి

* * *

15 ఏండ్ల తరువాత బాండ్లకు బంగారం తిరిగి లభిస్తుంది. పది గ్రాములకు 2 శాతం వడ్డీ గిట్టుబాటౌతుంది.

* * *

దీనికి వృత్తి పన్ను, సంపద పన్ను, పెట్టుబడి లాభాల పన్ను ఉండవు. నాణాల రూపంలో గాని, నగల రూపంలోగాని, మరే యితర రూపంలోగాని చెల్లించవచ్చు.

* * *

దేశ రక్షణకు బంగారాన్ని

ఇవ్వండి.

కొందరు నెల్లూరు గొప్పవారు

శ్రీమతి పి. సి. సరస్వతి

(బం. గో. రె.)



శ్రీమతి పి.సి.సరస్వతి

ముందుగా చిన్న వుపోద్ఘాతం. ఎవరు గొప్పవారు? అనే వూకదంపుడు నిర్వచనాలకు నేనిప్పుడు దిగడంలేదు. పూర్వం ఈ 'కొందరు నెల్లూరు గొప్పవారు' అనే ప్రాణవంతమైన శీర్షికను స్వర్గీయ బంగోలు వెంకటరంగయ్యగారు మూడు దశాబ్దాలక్రితం వొక నెల్లూరు స్థానిక పత్రికలో నిర్వహించారు. కొందరు, నెల్లూరు మహామహులనుగూర్చి వ్రాశారు. కీర్తిశేషులు యరగుడిపాటి వెంకటాచలం, వేముగంటి పొన్నెమ్మ, వెన్నెలకంటి సుబ్బారావు, హాజీహాఫీ మహమ్మద్ రహింతుల్లా సాహెబ్, పళ్ళ డెంచల్‌రావు, రేబాల లక్ష్మీనరసారెడ్డి, ఆమంచర్ల సుబ్బకృష్ణరావు, వేదం వెంకటరాయశాస్త్రి ఇల్లా దిగా దాదాపు ఇరువదిమంది జీవితచరిత్ర చిత్రణలను ప్రసాదించారు. ఆ తరంలో ఆ మహనీయులు నెల్లూరుకుచేసిన విస్తారమైనసేవలు ప్రసిద్ధికెక్కినవే.

అయితే యీ తరంలోని కొందరు నెల్లూరు గొప్పవారినిగూర్చి వ్రాయడమే యీ శీర్షిక ధ్యేయం. అయితే నిదివ్వుడు చెప్పబోయే శ్రీమతి పి. సి. సరస్వతి ఏమంత గొప్పామె? ఆమెపేరు మేము విననైనా వినలేదే? ఏ పేపరులోనూ ప్రముఖంగా చూడలేదే? అని మీరడగబోతారని తెలుసు. పేపర్లలో రోజూ పేర్లువస్తున్నంత మాత్రంచేత వాళ్ళంతా గొప్పవారనుకోవడం మనదౌర్భాగ్యం. అయితే ఆ గొప్పవాళ్లకాని పేర్లంతా రోజూ పేపర్లలో పడటం యెందుకు? అదీ మన దౌర్భాగ్యమేనా? అంటే, అంతే అవునవలసివుంటుంది.

"The Politicians and world leaders whose actions make headlines and whose news worthiness is obvious............"

అని అన్నాడొక పాత్రికేయుడు. దీనిఅర్థం యేమిటంటే– రాజకీయజ్ఞులు, ప్రపంచ నాయకులు– వారుచేసేపనులే పత్రికలలో పతాకశీర్షికలు ప్రసాదిస్తుంటాయి, వారి వార్తాప్రాధాన్యత అప్రతిహతమైనది. దీన్ని బట్టి మనఅనుభవంలోచూస్తే మన పత్రికా రచనఅంతా యీరకం రాజకీయప్రముఖులతో కూడుకొనివుంది, ముడిపడివుంది.

రాజకీయాలు మంచివే. ఆర్థికాలు అంతకంటేమంచివే. సాంఘికాలు అంతకంటే కూడామంచివే. కాని వీటన్నిటికంటే మంచివి సాంస్కృతికాలు– అని అన్నా

—తరువ 9 వ పేజీలో



* ఇందుకూరుపేటలో మరో రాజీనామా
* స్వంత తమ్ముని చేతిలో అన్న హత్య- పడమటి గంగవరంలో దారుణం
* ధనేంకులపై కేసు త్రోసివేత
* కావలి చిట్‌ఫండు-మోసగించాడని కమ్యూనిస్టుమీద కోర్టులో కేసు
* బలిజపాళెంలో స్త్రీపై అత్యాచారం?

ఇందుకూరుపేట ప్రకటన

ఇందుకూరుపేట పంచాయతీ గిరిజన సభ్యుడు శ్రీ యాకసిరి చినసుబ్బయ్య గారిలా వ్రాస్తున్నారు-

"1964 లో పంచాయతీసభ్యుడుగా యున్నప్పటినుండి నేను కమ్యూనిస్టులతో వుంటుండినాను- కాని వారి విధానాలు, పద్ధతులు నాకు ఏమాత్రం సరిపడడంలేదు. అదీగాక, స్థానిక కమ్యూనిస్టునాయకుడు శ్రీ కాగవరపు సుబ్రహ్మణ్యం నాపట్ల జరిపై పుత్త రెల్లకాగితాలమీద సంతకాలు పెట్టించుకునివున్నాడు. ఆ విషయము ప్రజలకు తెలియజేయుటకే నేనీ ప్రకటనచేస్తున్నాను. ఈరోజునుండి నేను నా మనస్ఫూర్తిగా పంచాయతీ కార్యకలాపాలలో కాంగ్రెస్‌సభ్యులతో కలసి పని చేయుటకు నిర్ణయించుకున్నాను."

ఇదీ వారి ప్రకటన. తనకు కాంగ్రెస్ సభ్యత్వాన్ని యివ్వంచవలసిందిగా శ్రీ చినసుబ్బయ్య గ్రామకాంగ్రెస్ వారికికూడా వ్రాసుకున్నారు. మొత్తానికి ఇందుకూరుపేట కమ్యూనిస్టుకోటను బ్రద్దలుబద్దలు చేసారు, శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారి అండతో- ఇందుకూరుపేట కాంగ్రెస్ యువకులు. ఇది సంతోషమే. కమ్యూనిస్టుల శక్తిని దిద్రున్నంచేయడం యెంత ముఖ్యమో, గ్రామకాంగ్రెస్‌లో ఐక్యతను కాపాడుకోవడంగూడా అంత అవసరం. మేమీమాటను పూరకనేమాత్రం అనడంలేదు.

గంగవరం హత్య

దర్శితాలూకా పడమటి గంగవరంలో భూమి తగాదాలో వనువులేటి గురవయ్యను అతని స్వంతతమ్ముడు వెంకటస్వామి ఐరిశతో పొడిచి హత్యచేసినట్లు; గురవయ్య ఆ విధంగా గ్రామమునసబుకు స్టేట్‌మెంటు యిచ్చినట్లు తెలుస్తున్నది. గురవయ్య కొన్ని గంటల తర్వాత మరణించాడని; వెంకటసుబ్బయ్య మరురోజు సబ్‌మేజిస్ట్రేటు కోర్టులో హాజరగుటకు దర్శికి బస్‌లో పోతుండగా, కురిచేడు పోలీసుకు ఆ విషయం తెలిసి, అతనిని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. —ఒ. వి.

ధనేంకులకేసు త్రోసివేత

వరికుంటపాడు పంచాయతీ సమితి అధ్యక్షుడుగా శ్రీ ధనేంకుల నరసింహం, ఆ సమితిలో విద్యాశాఖ గుమాస్తా అయిన శ్రీ మోదర్ల రామసుబ్బరావును 19-3-64 తేది చెప్పుతో కొట్టాడని, వింజమూరు పోలీస్ నరసింహంగారి మీద ఇం. పీ. కో. 189, 353, 355, 504 సెక్షన్లక్రింద మోపిననేరాన్ని ఆత్మకూరు జుడిషియల్ సెకండ్‌క్లాసు మేజిస్ట్రేటు శ్రీ జె. వి. రామమోహనరావుగారు విచారించి, ప్రాసిక్యూషన్ సాక్ష్యం గట్టిగా నమ్మతగినట్లుగాలేదని భావిస్తూ, కేసును త్రోసివేస్తూ 30-11-65 తేది తీర్పుచెప్పారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ పక్షంగా 13 మంది సాక్షులు విచారించబడినారు.

ఈ సాక్ష్యాలకు సంబంధించి మేజిస్ట్రేటు గారు తన తీర్పులో గమనార్హమైన ఒక మాటన్నారు: ఆ సంఘటన జరిగినరోజు ఆఫీసులో పనిచేస్తున్నవారెవరూ ప్రత్యక్షంగాచూచిన సాక్షులుగా వేయబడక పోవడం; ప్రత్యక్ష సాక్షులంతా క్యాంపు పోయివుండి, ఆరోజు ఆ క్షణానికి ఆ సంఘటన చూచుటకా అన్నట్లు అదృటకుచేరిన వారు కావడం అసాధారణ విషయం- ఇదీ వారన్నమాట.


విద్ధవచ్చినా పురిటికంపు పోలేదన్నట్లు; సమితి అధ్యక్షత పోయినా, నరసింహం గారికి కేసుల బెడద తప్పినట్లులేదు. —ఒ. వి.

కావలి చిట్ ఫండు

శ్రీ పి. ఎల్. ఎన్. శర్మ పిర్యాదిగా; శ్రీ జి. కోటారెడ్డి దోషిగా కావలి అడిషనల్ జిల్లా మునిసిఫ్ కోర్టులో ఒక దావా దాఖలు చేయబడినట్లు తెలుస్తున్నది.

ముద్దాయి శ్రీ కోటరెడ్డి కావలి టవున్ లెఫ్టుకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అని; బుక్ బైండింగ్ వృత్తితో పెక్కుమందితో పరిచయము, స్నేహము కలిగినవాడని; 'శాంతి చిట్‌ఫండ్' పేరుతో అతనొక చిట్‌ఫండు కంపెనీని ప్రారంభించాడని, ప్రతిసభ్యుడు నెలకు రూ 30 ల వంతున 40 మాసాలు చెల్లించవలెనని; ప్రతినెలా చిటీఎత్తి, ఎక్కువకు పాడినవారికి మొత్తం యివ్వబడుతుందని; ఈపాటలో వచ్చే మొత్తం బోనస్‌గా సభ్యులందరికి పంచబడా లని; పిర్యాది ఈచిట్‌ఫండులో ఒకసభ్యుడని, ప్రతినెల రూ 30 లో చెల్లిస్తున్నాడని,

—తరువాయి 11 వ పేజీలో



* నేతిబీరకాయలో నెయ్యా? ** ఢిల్లీదాకా వెళ్లనున్న నెల్లూరు ఆహార రాజకీయం

ట్రంకురోడ్డు పాదచారి యువక మిత్రుడు మొన్నిమధ్య నడిరోడ్డో నన్ను అడ్డగించి అడిగాడు - ఏమండీ లోకలిస్టుగారూ సాంస్కృతిక విషయాలని కొటకలాడుతూవుండేవాడివి, ఈ మధ్య మీరూ రాజకీయాల్లో పడిపోయారే! మీపత్రికంతా రాజకీయాలు గుప్పించేస్తున్నారే! జిల్లాలో మరేమీ వ్యాసంగాలులేవా? అవేమీ వార్తాప్రాధాన్యంకల్గినవికావా? మా వి. ఆర్. కాలేజిలో మూడురోజులపాటు సాంస్కృతికోత్సవాలనే పేరుతో సభలు, నాటకాలు, గీటకాలు జరిగితే సాంస్కృతిక మిత్రులైన మీరుకూడా వొక్క ముక్కయినా వ్రాయలేదే! ఇది మంచిదేనా చెప్పండి?-అని నిలదీసిఅడిగాడు.

క్షణంపాటు ఏమి చెప్పడానికీ నాకేమీ తోచలేదు. ఏదోవొకటి చెప్పాలగనుక తకిమని అనేశాను- అబ్బాయీ, నేతిబీరకాయలో నెయ్యివుంటుందా? ఉన్నదంటే మీ వి. ఆర్. కాలేజి సాంస్కృతికోత్సవాల్లో కూడా సంస్కృతి వుంటుందనుకోవచ్చు, సరేనా? సంస్కృతివాసన పొత్తిగాలేని మీకాలేజి వుత్సవాలనుగూర్చి నన్నేంవ్రాయమంటారు? నిజంవ్రాసి మిమ్మల్ని బాధపెట్టడందేనికని, అబద్ధం వ్రాయలేక గమ్ముగుండిపోయాను, అదికూడా తప్పేనా? పైగా మీ కాలేజివారికే నమ్మకంవున్నట్లులేదు. మన కాలేజిగురించి బయటకుచెప్పుకోవల్సిన మంచి ఏమున్నదనే మలకనథానం మీవారిలోనే బాగా నాటుకొనిపోయివున్నట్లున్నది, అందుకే వొక్క ప్రెస్‌వానికీ ఆహ్వానపత్రం పంపదల్చుకోలేదు మీరు. అయినా జరిపింద మూడురోజుల సభలు- ఆ మూడురోజుల్లోను రెండురోజులు సినిమావారిని ఆహ్వానించారు, అదీ ఆకాశవాణివారిని- పిల్లనటుడు జె. వి. నాగేశ్వరరావుగారిని, ఇంకో సినీ సంగీత రాయుడు నాగేశ్వరరావుగారినిపిల్చి- ఇవే మా సాంస్కృతికోత్సవా

—తరువాయి 11.వ పేజీలో

నిర్మలవారి క్యాలెండరు
అందరి అందుబాటు కొరకు
ప్రతి 200 గ్రాములు కాఫీపొడి తీసుకొన్న వారు మా రెండు షాపులలో ఎచ్చటనైనను 14×22 సైజు క్యాలెండరు అడిగి తీసుకోవలయును డిసెంబరు 15 నుంచి జనవరి 15 వరకు ఆపైన సరుకువుంటే ఇవ్వబడును.
H.O. నిర్మల కాఫీ వర్క్సు B.O.
ఎ.సి. సుబ్బారెడ్డి పార్కు, ట్రంకురోడ్డు, శివరాజువారిసత్రంవద్ద, నెల్లూరు.

ఒంగోలు వార్తలు

ఆకులఅల్లూరులో స్త్రీహత్య
రెండు కేసులు త్రోసివేత: ఒకదానిలో శిక్ష

అల్లూరు హత్య

ఒంగోలు తాలూకా అల్లూరులో 15 తేది రాత్రి దాసరి సంతోషం అను స్త్రీ కత్తితో పొడవబడి హత్యగావించబడినట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో కందులూరు గ్రామవాసి పనుమర్తి మోషే అనువ్యక్తిని, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. శంకరరావుగారు కత్తితో సహా అరెస్టుచేసినట్లు కూడా తెలుస్తున్నది. ముద్దాయి రిమాండులో వుంచబడినాడు.

త్రోసివేయబడిన కేసులు

అక్రమ సంబంధానికి అంగీకరించని పల్లపు అంజమ్మ, భర్తతోకూడా నిద్రపోతుండగా అర్థరాత్రివేళ ఆమెపై యాసిడ్ పోసి ఆమెను తీవ్రంగా గాయపరచాడని, మేదరమెట్లలో కర్పూరపు పొగాకుకంపెనీ వాచ్‌మ్యాన్ దావ రాఘవులుపై అద్దంకి పోలీస్ మోపిననేరాన్ని ఒంగోలు అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ వై. వి. కుటుంబరావుగారు విచారించి, కేసును త్రోసివేస్తూ తీర్పుచెప్పారు. ఈ కేసులో సాక్ష్యమిచ్చిన ఒక డాక్టరు ఊర్మిళాదేవి అంజమ్మకు కలిగిన గాయాలు తీవ్రమైనవని అభిప్రాయం వెలిబుచ్చగా మరో డాక్టరు శ్రీ పి. సూర్యనారాయణగారు గాయాలు స్వల్పమైనవని చెప్పారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు శ్రీ ఆర్. ధనుంజయరావుగారు; ముద్దాయి పక్షంగా శ్రీ నాగిశెట్టి రంగారావుగారు వాదించారు.

* * *

ఒంగోలు, సింగరాయకొండ, కావలి వగైరా అనేకచోట్ల అనేక దోపిడులు కారకుడై, ప్రజలలో భయభ్రాంతులు కల్గించిన పొతినేని వెంకటేశ్వర్లును కావలిలో అరెస్టు చేసి కేసు పెట్టగా, ఒంగోలుజిల్లా అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ కుటుంబరావుగారు, ముద్దాయికి 8 నెలలు కఠినశిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

* * *

సిలోజాతో దొంగవ్యాపారం చేయుటలో యితరులతోపాటు సంబంధంకలదని ఒంగోలు పంచాయతీసమితి మాజీ అధ్యక్షుడు శ్రీ కె రామలింగారెడ్డిమీద మోపిన నేరాన్ని, రుజువుకాలేదని అభిప్రాయపడుతూ, త్రోసివేస్తూ జిల్లా అడిషనల్ మునిసిఫ్‌గారే తీర్పుచెప్పారు.

—తరువాయి 11 వ పేజీలో

రామచంద్రపురం డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

Rajahmandry Sub-court O.S. 71 of 63. E.P. 500 of 65.

సత్తెళ్ళ కాంతమ్మ ... —వాది-డిక్రీహోల్డరు.
వెలిచేటి సత్యనారాయణమూర్తి వగైరా—ప్రతివాదులు-జె. డెట్టర్లు.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా, ఇస్తిహారు దాఖలా ఆస్తి యిస్తిహారు షరతులకు లోబర్చి సదరు కోర్టువారియెదుట 15-2-66 తేదిన పగలు 11 గంటల లగాయతు వేలం పాడబడును. కావలసినవారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు:- తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా, ద్రాక్షారామ సబు డి. లో చేరిన పేకేరు గ్రామం తాలూకు 1 to 3 ప్రతివాదులు తాలూకు డిక్రీ షెడ్యూలు దాఖలా హామీ ఆస్తి వివరము:-

(1) జిరాయితీ పల్లం రివిజను సర్వే నెం. 326/3 రు పూరా య 2-73 ట్లులో దక్షిణం - యిందుకు హద్దులు:- [తూ] శేతినాడి పట్టాభిరామయ్యగారి భూమి [ద] బలుసు వీరన్నగారి భూమి [ప] 1 to 3 ప్రతివాదులు తాలూకు భూమి [ఉ] యీ నెంబరులోని భూమి — య 1-10 ట్లు.

(2) జిరాయితీ పల్లం రివిజను సర్వే నెం. 326/8 రులో — య 0-40 ట్లు.

(3) జిరాయితీ పల్లం రివిజను సర్వే నెం. 331/1 రులో — య 0-35 ట్లు.

(4) జిరాయితీ పల్లం రివిజను సర్వే నెం. 331/2 రులో 2-13 సెంట్లులో పడమరవైపు - యిందుకు హద్దులు:- [తూ] ఈ నెంబరులోని భూమి [ప] ధూళిపాళ వీరన్న గారి భూమి [ద] పుంత [ఉ] 1 to 3 ప్రతివాదులు తాలూకు భూమి. — య 1-08 ట్లు

(5) జిరాయితీ పల్లం రివిజను సర్వే నెం. 331/3 రులో — య 0-66 ట్లు.

(6) జిరాయితీ పల్లం రివిజను సర్వే నెం. 333/2 రులో — య 0-64 ట్లు.

(7) జిరాయితీ పల్లం నెం. 334/8 రులో య 0-81 సెంట్లులో దక్షిణం య 0-10 ట్లు - యిందుకు హద్దులు:- [తూ] R. S. నెం. 333/2 రు భూమి [ద] నెం. 334/9 రు భూమి [ప] 1 to 3 ప్రతివాదులు భూమి [ఉ] యీ నెంబరులోని మిగతా భూమి. — య 0-10 ట్లు.

(8) జిరాయితీ పల్లం రివిజను సర్వే నె. 369 రులో య 9-15 సెంట్లులో దక్షిణం - యిందుకు హద్దులు:-[తూ] ఈ నెంబరులో మిగతా భూమి [ద] పుంత [ప] 1 to 3 ప్రతివాదులు భూమి [ఉ] 1 to 3 ప్రతివాదులు భూమి. — య 5-50 ట్లు.

(9) జిరాయితీ పల్లం రివిజను సర్వే నెం. 170/2 రులో 4-10 సెంట్లులో దక్షిణం - యిందుకు హద్దులు:- [తూ] చిట్టూరి నారాయణమ్మభూమి [ద] R. S. నెం. 170/3 రు భూమి [ప] 1 to 3 ప్రతివాదులు తాలూకు భూమి [ఉ] చెరో. — య 2-20 ట్లు.

(10) జిరాయితీ పల్లం నెం. 368/1 రు పూరా య 4-58 సెంట్లులో తూర్పుగా వొక్క. — య 4-42 ట్లు.

(11) యీనాం మెరక రివిజను సర్వే నెం. 330/1 రు పూరా — య 1-40 ట్లు.

(12) జిరాయితీ పల్లం రివిజను సర్వే నెం. 360/2 రులో — య 1-00 ట్లు.

—మొత్తం:- య 18-85 ట్లు.

Upset Price:- 1 to 9 Items Subject to mortgage of Rs. 3838-58. Upset Price in one lot Rs. 44,361-21 n.p. 10th Item: Rs. 17,680/-, 11th Item: Rs. 5600/-, 12th Item. Rs. 4000/-

సదరు 1 to 9 అయిటములు ఒక లాటుగాను, 10, 11, 12 అయిటములు విడిగాను యీలము కాబడును.

—గాదేపల్లి సత్యనారాయణ - వాదిప్లీడరు.

నెల్లూరు సమాచారం

విమర్శకుడు

మంత్రుల రాకపోకలు

సహకారమంత్రి శ్రీ తోట రామస్వామి గారు 22, 23 తేదీలలో పర్యటించి పోయారు.

పంచాయతీరాజ్యం మంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్యగారి కార్యక్రమం మారింది. వారు 26 తేదీ రావడము లేదు. 26 తేదీ టి. టి. కి వస్తారు. 28 తేది 11 గంటలకు పెను బల్లి, భోజనానంతరం ముత్తాయపాలెం, సాయంత్రం కోవూరు, కమవర్తిపాడు, రాత్రి నెల్లూరు. 29 తేది చిన్నూరు, నెల్లూరుపల్లి కొత్తపాళెం, వాకాడు, కొట, పాడు, రాత్రి నెల్లూరు. 30 తేది అల్లూరు, సా. 4 గంటలకు విద్యగుంట నుంచి హైదరాబాదు ప్రయాణం. లక్ష్మీనరసయ్యగారి కార్యక్రమం జిల్లాకాంగ్రెస్ రాజకీయ విప్లవంలో ఒక భాగంగానే కనపడుతుంది!

మునిసిపాలిటీల మంత్రి శ్రీ ఎన్. వెంకురామానాయుడుగారు 25 తేది తిరువతికి చేరుతున్నారు. 26 తేది తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 1 గంటకు నెల్లూరుకుచేరి 3 గంటలవరకు టి. బి. లో వుంటారు.

యువ అధికారత్రయం

అల్మూరు తాలూకా అమ్మవారిపాలెం కొమ్మి ఆదెవనాయుడుగారి కుమారుడు శ్రీ ఆనంద్ (ఎం. ఎ., ఎల్. ఎల్. బి.), కనుమూరువాసి చీకేపల్లి నారనవనాయుడు గారి కుమారుడు శ్రీ రామచంద్రయ్య (ఎం.ఎ.) డిప్యూటి.ఎస్.పి.లుగాను; కోవూరు వాసి ఆర్. మస్తాన్‌రెడ్డిగారి పుత్రుడు శ్రీ కోదండరామరెడ్డి (ఎం.ఎ.,ఎల్.ఎల్.బి.) ఆర్. డి. ఓ. గాను ఆంధ్రప్రదేశ్ సర్వీస్ కమీషన్‌వారి డైరెక్టు సెలక్షన్‌లో ఎన్నిక చేయబడినారు. డైరెక్టు సెలక్షన్‌లో యీ మున్నత అధికారపదవులకు యెన్నికకావటం జరిగితే యీ ముగ్గురూ మంచి ప్రతిభావంతులై, సమర్థులైవుండనిదే ఇది సాధ్యమై వుండదుగదా! ఈ ముగ్గురు నెల్లూరు యువకులకు మా అభినందనలు తెలియచేస్తున్నాము.

కవికోకిల జయంతి

కవికోకిల శ్రీ దువ్వూరి రామరెడ్డిగారి జయంతి 26 తేది సా. 5-30 లకు టవున్‌హాలులో జరుగుతుంది. శ్రీ కె. వి. రమణారెడ్డి అధ్యక్షతవహిస్తారు. శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి వుపన్యసిస్తారు. డా॥ శ్రీ పొత్త గోపాలకృష్ణమూర్తిగారు కవికోకిల వైజ్ఞానిక జయంతిని స్వీకరిస్తారు.

ముగ్గురికి జీవితఖైదు

సూళ్లూరుపేట రైల్వేస్టేషన్‌వద్ద బి. దక్షిణామూర్తి అనువ్యక్తిని పొడిచి హత్యచేశారని మద్రాసీయులైన రామలింగం, ఎతిరాజులు, దయాళన్‌లమీద మోపబడిన నేరాన్ని అడిషనల్ సెషన్సుజడ్జి శ్రీ జి. ఎన్. శాస్త్రిగారు విచారించి, ముద్దాయిలు ముగ్గురికి యావజ్జీవ కారాగారశిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

ప్రాసిక్యూషన్‌తరపున శ్రీ కొండా రామచంద్రారెడ్డి; ముద్దాయిలపక్షంగా శ్రీ ఎల్. జె. వి. మెనేజెస్ (మద్రాసు), శ్రీ టి. రామమూర్తి (నెల్లూరు) వాదించారు.

రేషన్ షాపులు

ప్రభుత్వ అధ్వర్యంలో టవున్‌వగైరా చోట్ల 75 చిల్లరదుకాణాలు నెలకొల్పబడి బియ్యంఅమ్మబడుతున్నవి. నిర్ణీతధరలకున్యాయంగా పంపకం జరిగేటట్లు ఆర్.డి.ఓ. శ్రీ పి. రామకోటయ్యగారు ప్రత్యేక శ్రద్ధేకాదు, శ్రమకూడా తీసుకుంటున్నారు. ఆర్.డి.ఓ. గారుగాక, ఏ. పి. జి. ఓ. శ్రీ లాజరస్, తాసిల్దారు శ్రీ శిరోమణి వగైరా పదెనిమిది మంది సిబ్బంది వీటిపై పర్యవేక్షణ చేస్తున్నారు.

ఎవరిదీ పేనా?

ఆడిటర్ శ్రీ పి. దశరథరామరెడ్డిగారి పనిమనిషి పెంచలయ్యకు టవున్‌హాలువద్ద రోడ్డుమీద ఒక పేనా దొరికిందట. ఎవరిదో రుజువుపరచుకొని తీసుకవచ్చు.

పేనా విలువకంటే, పేదవాడైన పెంచలయ్య నిజాయతీ విలువ వేయిరెట్లు ఎక్కువైనదిగదా!

నెల్లూరు బజారు

మొలగొలుకులు 8క్కీ క్వీ (పుట్టి)	రూ	450
కొన్ని గ్రామాలలో	,,	500-00
కొత్త జి. బి.	,,	400-00

శ్రీ వెంకటేశ్వర రేడియో స్కీము

మా వాయిదాల పద్ధతి రేడియో స్కీము ద్వారా U. M. S. Electro A. C. రేడియో, టేబుల్ మోడల్ ట్రాన్సిస్టర్ రేడియో గ్రండిగ్ (GRUNDIG - West Germany) పోర్టబుల్ ట్రాన్సిస్టర్ రేడియోకాని పొందవచ్చును.

స్కీము ప్రారంభము 29-1-1966

(1) యీ స్కీములో కనీసము 160 మంది మెంబర్లు వుందురు.

(2) ప్రతి మెంబరు నెలకు రూ. 20/- చొప్పున 16 నెలలు కట్టవలెను.

(3) ప్రతినెల 10-వ తేదిలోగా నేరుగా గాని, మనియార్డరు ద్వారా గాని పైకము చెల్లించవచ్చును.

(4) ప్రతినెల 15-వతేదీ సాయంత్రము 6 గం॥ ఆఫీసులో హాజరైన మెంబర్ల సమక్షమున లాటరీ జరుపబడును.

(5) బహుమతి పొందిన మెంబరు మిగిలిన వాయిదాలకు పైకము చెల్లించనవసరములేదు. ఆ దినమే అతనికి ఎలక్ట్రో P-16 (వెల : రూ. 310) రేడియో యివ్వబడును.

(6) 16 నెలలు పూర్తి అయిన వెంటనే అందరికి రేడియోలు యివ్వబడును. డబ్బు వాపసు యివ్వబడదు.

(7) పై మెంబరైన స్కీములోని రేడియో కాక, పెద్దమోడలు కావలెనన్నను ట్రాన్సిస్టరు రేడియో కావలెనన్నను వాటి ధరలోని తేడాను చెల్లించి రేడియో పొందవచ్చును.

(8) వరుసగా 2 వాయిదాలకు సొమ్ము చెల్లించని మెంబరును స్కీమునుండి తొలగించి వేయబడును. అతని నెంబరుకు ప్రైజు వచ్చినను రేడియో యివ్వబడదు. అంతవరకు కట్టినడబ్బు వాపసు యివ్వబడదు.

(9) స్కీము విషయమై అన్నిటా అంతిమ నిర్ణయము కంపెనీవారిదే.

—: పూర్తి వివరములకు :—

శ్రీ వెంకటేశ్వరా రేడియో ఎలక్ట్రికల్స్,

ట్రంకురోడ్డు—నెల్లూరు

మరణాలు



డాక్టర్ కె. రాజమన్నార్

డి. ఎం. ఓ. గా నెల్లూరులో రిటైరై, నెల్లూరులోనే స్థిరనివాసమేర్పరచుకొన్న డాక్టరు కె. రాజమన్నారుగారు 20 తేది వేలూరులో ఒక ఆపరేషన్ చేయించుకొని స్పృహరాకుండానే మరణించారు. వారి భౌతికకాయం నెల్లూరుకు తీసుకరాబడి, 21 తేది అంత్యక్రియలు జరిగినవి. వారి వయస్సు 63 సంవత్సరాలు.

శ్రీ రాజమన్నార్ శస్త్రచికిత్సలో పేరెన్నికగన్నవారు. వ్యక్తిగా సౌమ్యులు, సహృదయులు. స్వల్పచికిత్సకనిపోయి, మృత్యువాతబడినారు. తండ్రి అనూహిత ఆకస్మిక మరణానికి విలపిల్లుతున్న తనయులు శ్రీ వెంకటరావు, డాక్టర్ సత్యనాథ్‌గారలకు మా గాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

లెక్చరర్ కాంతారావు

కావలికాలేజి లెక్కల లెక్చరర్ శ్రీ ఆర్. ఎల్. కాంతారావు 20 తేది వుదయం హృదయచలనమాగిపోయి హఠాత్తుగా మరణించారు. వయస్సు 34 సంవత్సరాలు. వీరికి తల్లి, భార్య, ముగ్గురు చిన్నబిడ్డలువున్నారు. వీరి స్వగ్రామం ఒంగోలు తాలూకా రుద్రవరం.

కాంతారావు నిర్మొగమోటి, నిష్కల్మష హృదయుడు, ప్రేమాస్పదుడైనవ్యక్తి అనిపేరు.

దేవళ్ల సుబ్బరామరెడ్డి

మోపేగుంట వాసి, పెద్దరైతు, బహుసంతానవంతుడే కాదు - సత్సంతానవంతుడు, గంభీరహృదయుడైన శ్రీ దేవళ్ల సుబ్బరామరెడ్డి 12 తేది రాత్రి అకస్మాత్తుగా గుండె ఆగిపోయి మరణించారు. వయస్సు 66 సంవత్సరాలు. ఐదుగురు కుమారులు, అర్గురు కుమార్తెలుకలరు.

శోకపరితప్తులైన సుబ్బరామరెడ్డిగారి కుటుంబీకులకు మా సానుభూతి తెలియజేస్తున్నాము.

కొల్లి సుబ్బరామరెడ్డి

రాజ్యసభ సభ్యుడు శ్రీ కె. రఘునాథరెడ్డిగారి వృద్ధజనకుడు శ్రీ సుబ్బరామరెడ్డి హైదరాబాదులో కాలధర్మంచెందగా, స్వగ్రామం విరువూరుకు తీసుకరాబడి, అంత్యక్రియలు జరిగినవి. శ్రీ రఘునాథరెడ్డిగారికి మా సానుభూతి.

——

చావా? హత్యా?

దొంగ మర్డరుకేసులో నెల్లూరులో అపూర్వముగా సాక్ష్యమిచ్చి 14 తేది కందుకూరుకువచ్చిన దేవదారి శేషయ్య (30) శవం పి. డబ్ల్యు. డి. ఆఫీసు వరండాలో పడివుండినట్లు, అతని నోటివెంట రక్తపు నురుగు వచ్చివుండినట్లు తెలుస్తున్నది. కందుకూరు పోలీసును విచారించగా అతని ఒంటిమీద గాయాలులేవని, నురుగువున్నందున రసాయనికపరీక్షనిమిత్తం హైదరాబాదుకు పంపారని తెలుస్తున్నది.

ఇది చావా? హత్యా? అనేది తేలకపోవ జలం పరివరివిధాలుగా అనుకుంటున్నారు. ——



కుప్పకూలిన గూడూరు రైల్వే స్టేషన్ పైఅంతస్తు దృశ్యం.

గూడూరు రైల్వే స్టేషన్ పైఅంతస్తు కూలింది!

ధన నష్టమేకాని జన నష్టంలేదు

గూడూరు రైల్వేస్టేషన్ పై అంతస్తు భవన నిర్మాణానికి యింకా పూతలు, రంగులు పూర్తయి, ఏ మంత్రిగారోచ్చి ప్రారంభోత్సవం చేయకముందే వొక్క దెబ్బన అమాంతం కూలిపోయిందని వ్రాస్తూ మా గూడూరు విలేఖరి పంపిన విపుల వర్తమానమూ, శ్రీ పి. సి. రెడ్డి వ్రాసిన కథనమూ చదివిన తర్వాత వొక 'అగ్నికవి'గారు వ్రాసిన గేయచరణం జ్ఞాపకానికొచ్చింది.

> "సిమెంటుకుబదులు యిసుక
> వొరబడడం చూడలేక
> కడుపుమండి ప్రాజెక్టులు
> గంగలోన దూకెనంట!
> ఇంజనీరు కంట్రాక్టర్
> దియ్యంకుల కయ్యంలో
> తీర్పరియై లక్ష్మిదేవి
> తిరిగిందట ముచ్చటగా."

సమయానికి జ్ఞాపకానికి రాతగిన గేయంకదూ!

ఇంతకూ అసలు విషయానికొద్దాం. గూడూర్లో ఎప్పుడో దాదాపు వందసంవత్సరాలక్రితం రైల్వే స్టేషన్ బిల్డింగును కట్టారు. 6, 7 సంవత్సరాల క్రితం కాబోలు అతల్ బిల్డింగును రీమాడల్ చేయించారు. రీ మాడలింగ్ ఎట్లా చేశారయ్యా అంటే ఆ పురాతన బిల్డింగుగోడలు అట్లనేవుంచి, కొంచెం బేస్‌లెవల్ పైకిలేపి, కిటికీలు, ద్వారాలు కొంచెం విశాలమైనవి పెట్టి, కొంచెం ఎత్తుగా సిమెంటు కాంక్రీటు కప్పువేశారు. ఇదంతా గందరగోళంగా జరిగిపోయింది. అంతవరకు బాగానే వుంది.

ఈమధ్య కొత్తగా దీనిపైన పై అంతస్తు కూడా నిర్మించాలన్నారు. రిజర్వేషన్ రూమ్సు కోసం యీ పై అంతస్తు కడుతున్నాం అన్నారు. ఈ నిర్మాణమంతా మొన్న నవంబరులోనే అయిపోయింది. అయితే యిటీవల వర్షాలవల్ల పూతపని వగైరా లింకా జరగలేదట.

ఈ స్థితిలో వుండగా 19 తేది ఆదివారం రాత్రి జరిగిన వుదంతం వినండి: సదరన్ ఎక్స్‌ప్రెస్ వెళ్ళిపోయి 15 నిముషాలై వుంటుంది. టైము రాత్రి 7-15 అయివుంటుందట. 'దభీ'మని శబ్దం వినిపించిందట. ఏమిటయ్యా అంటే యీ కొత్తగా రైల్వేస్టేషన్‌పై నిర్మించబడిన ఈ పై అంతస్తు గభీలున నేలకూలింది.

సుమారు 30 అడుగుల పొడుగాటి సిమెంటు కాంక్రీటు దూలాలు ఒక్కొక్కటి 4-5టన్నుల బరువుగల్గినవి, అమాంతంగా వాటికిందవున్న గోడలను త్రొక్కివేసి దభాలున పడిపోయాయి. మొత్తం 11 దూలాల్లో 6 దూలాలు విరగబడి కూలిపోయాయట. ఈ వార్త విద్యుల్లతలా గూడూరంతా ప్రాకిపోయి రైల్వేస్టేషన్‌లో గుమికూడింది. ఏముందక్కడ? కూలిన భవనావశేషాలు కుప్పలుకుప్పలుగా పడివున్నాయి! రైల్వేవారి నినాదం "లెస్ లగేజిమోర్ కంఫర్ట్" లాగ "లెస్‌సిమెంట్ మోర్ శాండ్" కారణమన్నారు చాలమంది. అపొడుగాటి భారమైన దూలాలను సన్నటి గోడలు మోయలేక పోయాయన్నారు కొందరు. సరిగాకాలనిఇటుకలకట్టుబడిఅన్నారు మరికొందరు. అందులోవాడినఇసుక కూడా మంచిదికాదన్నారు యింకామరికొందరు.

కారణం యేమైతేనేం, జననష్టం లేకుండా, ఒట్టిభవననష్టంతోనేసరిపోయింది, గూడూరు జాతకఫలం మంచిదేనన్నారు.

—తరువాత 7 వ పేజీలో

సంక్రాంతి సంబరాలకు హృదయ ఆనందానికి

★ ★ ★ ★

మీ పిన్నలకు - పెద్దలకు
మీకు నచ్చిన దుస్తులు
పలురకములైన రంగులతో
వివిధములైన డిజైనులతో

మేము ప్రారంభించిన రెడిమేడ్ డ్రెసెస్ షాపునందు ఉన్నవి.

ఒక్కసారి విచ్చేయండి

వెల సరసం
నాణ్యత - మన్నికకు తగినవి.

వాస్ ఏజన్సీస్,

(మధు ఏజన్సీస ప్రక్కన)
ట్రంకురోడ్డు—నెల్లూరు.

జిల్లారాజకీయాలు: ఈవారంపరిణామాలు

(మొదటి పేజీ తరువాయి)

కాబట్టి, జిల్లా వరకు వారు ప్రస్తుతానికి మిన్నకుండినా, రాష్ట్రరంగంలో పూరకుండలేరు. మాకు విశ్వసనీయంగా తెలుస్తున్నదాన్నిబట్టి, శ్రీ ఏ. సి. మొన్న ఆహారమంత్రుల సమావేశానికి ఢిల్లీకిపోయినపుడు, జిల్లా పరిణామాలనుగూర్చి, వాటితో రాష్ట్ర రాజకీయాలకున్న సంబంధాలను గూర్చి శ్రీ నీలం సంజీవరెడ్డిగారితో ప్రస్తావించారని తెలుస్తున్నది. ఈ వారంలో శ్రీ సంజీవరెడ్డిగారితో శ్రీ ఏ. సి. శ్రీకాకుళం జిల్లాలో పర్యటించినపుడు వారిరువురిమధ్య ముఖ్యమైన రాజకీయచర్చలు జరగకుండా వుండవని రాజకీయజ్ఞులు వూహిస్తున్నారు.

శ్రీ సంజీవరెడ్డితో ప్రస్తావించినపుడు కాని, అంతకుముందు ముఖ్యమంత్రి ముందుజరిగిన ప్రస్తావనలోకాని– ఏ. సి. మీదకాకుండా; జిల్లాలోని వారి కుటుంబీకుల రాజకీయాలపట్ల ఆరోపణలు, అసంతృప్తి వ్యక్తమైనట్లు తెలుస్తున్నది. "ఏ. సి. మంచివాడు. కాని..." అనే అభిప్రాయం చాలమందిలో ఈ పరిశీలకుడు గమనించడం జరిగింది. ఏ. సి. మీద వ్యతిరేకత లేదని, వెంకటరెడ్డి – సంజీవరెడ్డిమీద జిల్లాలో తీవ్రమైన వ్యతిరేకత కనబడుతుందని ముఖ్యమంత్రి పూర్వం ఒకప్పుడన్నట్లు కర్ణాకర్ణిగా వాచవినబడింది. గతవారంలో శ్రీశైలంలో ఒక జిల్లాపరిషత్తుఅధ్యక్షుణ్ణి ఈ పరిశీలకుడు కలుసుకోవడం సంభవించినపుడు వారు ఆదేఅభిప్రాయం వెలిబుచ్చారు. "ఏ. సి. స్వంతంగా జిల్లావ్యవహారాలు చూచుకొనివుంటే ఈనాడు ఈ పరిస్థితి కలిగివుండేదికాదు. వారు పూర్తిగా జిల్లాను విస్మరించి, ఇంకొకరిమీద వదలి నందువల్లనే యింతటి వ్యతిరేకత యేర్పడింది" అన్నారు ఆయన. ఏ జిల్లాలోను యింతటి తీవ్రపరిణామాలేర్పడలేదని, రాష్ట్రంలో ప్రస్తుతం విశేషమంతా నెల్లూరు రాజకీయాలేనని వారన్నారు. నాకంటే ముందు ఆ జి. ప. ఛెర్మెన్‌తో మాట్లాడుతుండిన ఒకవ్యక్తి వారితో ఇలాఅన్నాడు– "దేశానికి 1947 లో స్వాతంత్ర్యం వచ్చింది. నెల్లూరుజిల్లాకు యిప్పుడు స్వేచ్ఛ లభించింది" అని. ఆ వ్యక్తి నెల్లూరుజిల్లావాడే. అయితే నెల్లూరులో వుండేవాడుకాదు. నిత్య రాజకీయాలతో సంబంధంవుండేవాడుకూడాకాదు. అసలు రాజకీయవాదికాదు. స్వతంత్ర వృత్తిలో ఇతరజిల్లాలోవున్న విద్యావంతుడు. అతనన్నంత కఠినంగా మనమెవ్వరమూఅనలేము. అతనిమాటలు అనౌదార్యంగా, అతిశయోక్తిగా, తప్పుంబంధీకులకు ఆగ్రహకారణంగావుండవచ్చు. కాని రాజకీయాలకు దూరంగా వున్న సామాన్యులలోకూడా ఎలాంటి భావాలుండేది తెలిసికొనుటకు దీన్నొక మచ్చుతునకగా గమనించదగి వుంటుంది.

ఏ. సి. వర్గానికి సంబంధించి పైవారివరకు పోయినవిషయం కనిగిరి రిజర్వాయరుక్రింద రెండవ కాలువకు వసూలుచేసిన ధనం: ఈ మొత్తం 71 వేల రూపాయలని, చంద్రశేఖరరెడ్డిగారు చీలి వచ్చిన

> ## వైస్ ఛేర్మెన్‌కూడా మారాడు!
>
> జి. ప. వైస్ ఛేర్మెన్ శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు గారుకూడా శ్రీ చంద్రశేఖర రెడ్డిపక్షంవహించారు. ఆవిషయంవారే మాతో స్వయంగా చెప్పారు. ఇదికూడా ఆశ్చర్యకరమైన పరిణామమే.
>
> కనిగిరి, కావలి, ఉదయగిరి తాలూకాల సెకండరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన అధికారాలను ఛేర్మెన్ వైస్ ఛేర్మెన్‌కు దఖలుపరచడం కూడా ఈరోజు జరిగింది.

తర్వాత బయటపడింది. ఈ విషయాన్నిగూర్చి ఢిల్లీలో శ్రీ సంజీవరెడ్డి ఏ. సి. ని అడిగారని: పూరకనే అడగడమేకాకుండా, ఇది వుచితముకాదని విమర్శించారనికూడా తెలుస్తున్నది. ముఖ్యమంత్రికూడా ఈవిషయాన్నే ఎత్తిచూపినట్లుంది. ఈ అపవాదంతాకూడా, పాపం, కడకు ఆనం సంజీవరెడ్డినెత్తిన పడినట్టుంది.

ఈ రెండవకాదు వసూళ్ల విషయం జిల్లాలో యిదివరకే రచ్చకెక్కింది. ముఖ్యమంత్రికి రిపోర్టు చేయబడింది. దానిపై కొంత విచారణకూడా జరిగినట్లు జ్ఞాపకం. ఇదివరకు ఏ. సి. వర్గ వ్యతిరేకులు దీన్ని గూర్చి విమర్శిస్తే దానికి బలంరాలేదు, విలువ కలుగలేదు; కాని ఇప్పుడు ఆ వర్గంలోని ఒక ముఖ్యుడైన చంద్రశేఖరరెడ్డి నుండే వచ్చేవరకు దానికి ప్రత్యేక ప్రాధాన్యత కలిగింది.

జిల్లా రాజకీయాలలో సంభవించిన నూత్నపరిణామాల పర్యవసానంగా యికయిలాంటివెన్ని వెలుగులోకి వస్తవో చెప్పలేము. కాని, విడిపోయిన క్షణంవరకు పరస్పర విశ్వాసపాత్రంగా, ఆత్మీయంగా వుండినారు కాబట్టి చంద్రశేఖరరెడ్డి నుండి ఇలాంటివి బయటకు రాకుండడం వుదాత్తంగా, సత్సాంప్రదాయకంగా వుంటుంది.

ఇక ఆగొడవ వదిలేద్దాం. ఈ వారంలోని చిల్లరవిశేషాలను పరిశీలిద్దాం–

వెంకటగిరి సమైక్యత

ఇప్పటి రాజాగారు–వెంకటస్వామిరెడ్డి ఉత్తర దక్షిణ ధృవాలుగా వుంటున్నారు. కాని, జిల్లా రాజకీయాలలో వీరిరువురూ ఏ. సి. వర్గ వ్యతిరేకులు. ఆనం సంజీవరెడ్డిగారి రాజకీయ తంత్రం విఫలమైన సాదృశ్యాలలో యిదొకటి. మొదట వెంకటస్వామిరెడ్డికి వ్యతిరేకంగా రాజాగారిని వురికొల్పారు. తర్వాత రాజాగారి నుండి రామవరెడ్డిని చీల్చడంద్వారాను, యితర విధంగాను వారికి మనస్తాపం కల్గించారు. తాను తటస్థుడుగా శ్రీ సంజీవరెడ్డి నమ్మజూపినా అది సాధ్యంకాలేదు. అందువల్ల రాజాగారూ వీరికి వ్యతిరేకులయ్యారు. ఇప్పుడు చంద్రశేఖరరెడ్డి చీలడం, వీరికి సంతోషాన్ని కూర్చింది.

జిల్లావరకు ఏ. సి. వ్యతిరేకవర్గాన్ని వెంకటగిరి రెండువర్గాలు బలపరుస్తున్నవి. కాని స్థానికంగా వారికున్న విభేదాలు అట్లనేవున్నవి. అందువల్ల గతవారంలో గూడూరులో శ్రీ సిద్దయ్యనాయుడుగారి గృహంలో యువరాజాలను–వెంకటస్వామిరెడ్డిని సమావేశపరచడం, గతాన్ని విస్మరించి, సూతనాధ్యాయంతో సమైక్యంగా మెలగవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగిందట. ఈ కృషిలో శ్రీయుతులు చంద్రశేఖరరెడ్డి, సిద్దయ్యనాయుడు, టి. సి. కొండయ్య, వేమారెడ్డి వెంకురెడ్డి ప్రభృతులంతా పాల్గొన్నట్లున్నది.

దీని పర్యవసానంగా నిన్న సహకార మంత్రి వెంకటగిరికి పోయినపుడు వెంకటస్వామిరెడ్డిగారి కార్యక్రమాలకు రాజాగారు హాజరుకావడం, ప్యాలెస్ టీ కి వెంకటస్వామిరెడ్డి పోవడం జరిగిందట. సమితి ఎన్నికల అనంతరం వీరిరువురూ ఎచ్చటా ఏ సందర్భంలోను కలసుకున్నదిలేదు. అందువల్ల వీరి సమైక్యతకు యిదొక సూచనగా తీసుకోవచ్చు.

వెంకటాచలంకు పరీక్ష

ఈవర్గ స్పర్ధలలో మొదటిపరీక్ష వెంకటాచలం అధ్యక్షుడికేవచ్చి కూర్చుంది. దశరథరామరెడ్డి కాస్త స్వతంత్రుడు, స్వంతంగా ఆలోచన చేయగలవాడు, వ్యక్తిత్వం కలవాడు. రాజకీయ పరిణామాలనంతరం ఇంతవరకు ఏవర్గంలోను చూరకుండా, ఇరువురివద్ద ప్రవేశం కలిగివున్న వ్యక్తి. రేపు 30 తేదీ జరగబోయే లైబ్రరీ అథారిటీ ఎన్నికలలో వీరి లైబ్రరీ అటోయిటో తేలిపోవాలని అంటున్నారు. లైబ్రరీ అథారిటీకి ఏ. ఏ. వర్గంవారు ఒక అభ్యర్థిపేరు సూచించి ఆతనిని బలపరచమని దశరథరామరెడ్డిని కోరారని, ఏ. సి. చేతకూడా చెప్పించారని వినికిడి. ఆ అభ్యర్థి ఈ అధ్యక్షునికి బావవుకాబట్టి తప్పకుండా బలపరుస్తాడని వీరినమ్మకం. కాని అది జరిగేట్లులేదు. కడకు దశరథరామరెడ్డి తానే అభ్యర్థియై ప్రస్తుతానికి పోటీని నివారించవచ్చు; బలాబలాల ప్రదర్శనకు అవకాశం యివ్వకపోవచ్చు; తాను యిప్పుడే బయటపడవలసిన అవసరాన్ని తప్పించుకోవచ్చు. జిల్లారాజకీయాలలో దశరథరామరెడ్డి అభిప్రాయాలు, వైఖరులు కొంతవరకు మాకూ తెలుసు. తర్వాత చెప్తాం.



నెల్లూరు మూలపేట కూడలిలో నెలకొల్పబడిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టరు శ్రీ శ్రావణకుమార్. ప్రక్కనున్నవ్యక్తి దీక్షతో ఈపని పూర్తిచేసిన శ్రీ తుమ్మల వెంకటరామరెడ్డి.

సూళ్లూరుపేట పేచీ

సూళ్ళూరుపేట సమితి అధ్యక్షుడు ముందు చంద్రశేఖరరెడ్డి వర్గీయుడేనను కున్నారు. కాని కథకాస్త అడ్డంతిరిగినట్లుంది. అతని బంధువులద్వారా ఒత్తిడి తేవడం జరిగిందని, అందువల్ల వారుకాస్త వెనకడుగువేశారని అంటారు. సమితి ఉపాధ్యక్షుడు వగైరాలంతా మాత్రం చంద్రశేఖరరెడ్డి పక్షం వహిస్తున్నారట. అందువల్లను, ఆ అధ్యక్షుని నిజాభిప్రాయాలనుబట్టి, పరీక్షా సమయం వచ్చినపుడు అతను యింకోవిధంగా పోడని వీరినమ్మకం. మొత్తానికి ప్రస్తుతం సూళ్ళూరుపేట సమితితప్ప; గూడూరు డివిజన్‌లోని సమితులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు అందరూ సాలిడ్‌గా చంద్రశేఖరరెడ్డి పక్షం వున్నట్లే!

అవిశ్వాసం వదంతి

ఇందుకూరుపేట సమితి అధ్యక్షునిమీద అవిశ్వాసంతెచ్చే ప్రయత్నం వున్నదనే వదంతి ఒకటి వినబడింది. విచారిస్తే ప్రస్తుతానికి అదేమీలేనట్లే తెలుస్తున్నది. అయితే వర్గసమీకరణ ప్రయత్నంమాత్రం లేదని చెప్పలేము.

పొదలకూరుకు సంబంధించికూడా ఏవో గాలులు వీస్తున్నట్లున్నది. కొత్తగాలులు యిక అన్ని ప్రాంతాలలో వీచేదే గదా!

స్థాయి సంఘాలు

స్థాయి సంఘాల తీర్మానాల్లో పేర్కొనదగినది ఒకటుంది, ఉపాధ్యాయుల ప్రావిడెంటుఫండు నిధి నుండి మూడులక్షల రూపాయలు స్పిన్నింగు మిల్లుకు ఇప్పించవలసిందిగా ఆ అధ్యక్షుడు విజ్ఞప్తిచేయగా ఉపాధ్యాయ సంఘాల సమ్మతిపై యివ్వాల్సిందేగాని, లేకుంటే వీలుకాదని తీర్మానం చేశారట. పూర్వమైతే విషయమేమోకూడా తెలియకుండా తీర్మానం ఆమోదింపబడి వుండేదిగదా!

బ్యాంకు సమావేశం

సహకారమంత్రిగారిరాక సందర్భంలో బుధవారంరోజు సెంట్రల్ బ్యాంకు, మార్కెటింగు సొసైటీ డైరెక్టర్ల సమావేశాలు జరిగాయి. వెంకురెడ్డిగారి విందుకుతప్ప, సమావేశాలకుమాత్రం హాజరైనారట శ్రీ చంద్రశేఖరరెడ్డి. విందుకు ఈ క్రొత్తవర్గం వారెవరూ హాజరుకాలేదట. అట్లా ఎందుకు చేయాలి?

అంతస్తు కూలింది

(6 వ పేజీ తరువాయి)

మరికొందరు. మొత్తం పైఅంతస్తు నిర్మాణం కాంట్రాక్టు ఖర్చు రు. 50 వేలట! ఇనుము, సిమెంటు కాక మొత్తం 22 వేలట! రైల్వే వాచ్‌మెన్ శ్రీ సోదారత్నం అనే అతనికి మాత్రం తీవ్రమైనగాయాలు తగిలి నెల్లూరు ఆసుపత్రికి చేర్చబడ్డాడు. ఇంకానయం. క్రింది అంతస్తు అట్లనేవుంది. లేక అదీ కూలిపోయివుంటే మొత్తం స్టేషన్ నేలమట్టమైపోయి నానాబీభత్సంగా వుండేది!

ఇంత జరిగితే యిప్పటికి ఏ అధికారీ వచ్చిచూడలేదట. కూలిపోయిన భవనం శ్రీ వి. దొరస్వామి రెడ్డి (విద్యగుంట) అట. ఈకూలిపోవడానికి కారకులు కంట్రాక్టర్లో, ఇంజనీర్లో, లేక అందరూనో తేల్చడం అవసరంగదా!

భార్యా–భర్తల సంభాషణ

సరోజ:- అబ్బ! కండ్లు చెదిరిపోతున్నవండీ!

సురేష్:- యేమిటి సరూ! మెరుపులా - లేక లైట్లకాంతా?

సరోజ:- కాదండీ! రెడిమేడ్ దుస్తులరకాలు చూస్తుంటే కండ్లు చెదిరిపోతున్నవండీ! బాబాసూట్లు, ఫ్రాకులు, లాగులు, పాంట్లు, షర్టులు అన్ని రకాలలో చెరిలినికూడా వున్నవండీ!

సురేష్:- యెక్కడేమిటి?

సరోజ:- సిటీడ్రెస్ హౌస్‌లోనండి. మామూలు మనపాతఅంగడే. మీ కేమి తెలుసులెండి, ఎంతసేపూ ఆఫీసూ - ఇల్లూతప్ప ఏమీతెలియదు. పండుగలు వస్తున్నవిగా - మీరు కుట్టించుకొనుటకు షర్టింగ్, పాంటింగ్, షర్టింగ్ యింకా కాటనులో కూడా చాలా డిజైన్లు వున్నవండి - ఒకసారి వెళ్ళి చూడండి. సాయంత్రం నుంచి సోటి పెవింగుకుపోతే - అవి రకాలండీ? కొత్తషాపులు ఎన్ని పెడితే ఏమి - వాళ్ళదగ్గరకాకే వేరు. అన్నీ కొత్తరకాలే - వెళ్ళి చూడండి - లేదా రింగ్ చేయండి 444.

సిటీ డ్రెస్ హౌస్

ట్రంకురోడ్డు — నెల్లూరు

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

25–12–65 శనివారం నుండి

రోజూ 3 ఆటలు మ. 3.00; సా. 6.30; రా. 9.30



శని, ఆదివారములు 4 ఆటలు
ఉ. 9 30 గంటలకు

అమెరికా రాత్రి రహస్యాలు

(కలర్)

(పెద్దలకు మాత్రమే)

అందమైన అమెరికా నగరములో రాత్రులందు జరిగెడు నృత్యవినోదములు, శృంగారలీలలు, రాత్రిక్లబ్బుల సుందర దృశ్యములు, నృత్యకళాదర్శనాలు మీ హృదయములను రంజింపజేయును.

ప్రత్తిపంట : స్వీయానుభవం

(4 వ పేజీ తరువాయి)

లోని వారి పొలంలో ప్రత్తివేసినప్పుడు ఉప్పునేల (Saline soil) నవుడుగా వున్నందువల్ల ఏ ఒకరంలో పూర్తిగా పైరు పట్టనేలేదు. కాబట్టి చవుడుభూములు (Saline soils) ఈ పైరుకు పనికిరావని స్పష్టమైంది. ఆ సంవత్సరమే పండేదు రైతు శ్రీ సూరామల్లారామిరెడ్డిగారు 75 సెంట్లు మెట్టలో ప్రత్తివేస్తే అంతగా నష్టపడకుండా బాగాబాగా పైరైనది. అది పాటివరుసనేల. ఇటువంటి నేలలు యీ పైరుకు శ్రేష్ఠంగా వున్నట్లున్నదని తేలింది. కృష్ణా, గోదావరి జిల్లాల్లో కొందరు అనుభవజ్ఞులైన రైతులు యీ పైరుకు పూర్తి ఇసుకనేలలు (Purely sandy soils) పనికిరావని చెప్పుతున్నారు. నేను చేలో బాదిరకువ్వ తోలినచోట బాదిక చాలా ఎక్కువైంది. (వర్షంవచ్చి బాదిక భూమిలోకి చాలా వరకు దిగించికూడా) ఆ ప్రదేశంలో పైరు అంతగా ఎదగలేదు. బాదిదాని (Alkaline nature) క్షారధర్మం ఎక్కువ. దీన్నిబట్టి ఎక్కువ క్షారధర్మంగల Alkaline నేలలు యీ పైరుకు మంచివి గావని తోచింది.

ఆ ఏకరంలో మరివొకవైపున కొద్దిగా ఒక్కగా ఆమ్ల (Acidic nature)గా వుండింది. అక్కడకూడా పైరు అంత ఏపుగా ఎదగలేదు. కాబట్టి దీనికి ఎక్కువ (acid) ఆమ్ల స్వభావంగల భూములు సరిపడవు. బాదిదను చేసంతా వల్సగా చల్లించాను. భూమి కొంచెం Normal or slightly alkaline- అంటే మామూలుగా వున్నా లేక కొద్ది ఎక్కువక్షారధర్మం-కలదిగాని వుంటే పైరు ఆద్భుతంగా వస్తుంది. కనుక క్షారధర్మం తగుమాత్రలో వుండే నేలల్లో ప్రత్తి బాగావస్తుందని చెప్పవచ్చు.

బుచ్చి రైతు శ్రీ దొడ్ల వెంకటనరసారెడ్డి యీ సంవత్సరం బీడనేల (కొత్తగా చేసినది) లో యీ ప్రత్తిని సాగుచేశారు. మంచి సత్తువకూడా చేసినట్లు విన్నాను. కాని తృప్తికరంగా ఫలితాలనివ్వలేదు. కొత్తనేల్లో యీపైరు వేసేటప్పుడు ఎక్కువగా ఆకుసత్తువ, పశువులఎరువు, రసాయనిక ఎరువులతోవేస్తే అధికోత్పత్తి సాధించవచ్చునని నావూహ. కాని బాగా నీరుపోయే, ఎక్కువ తితలేని నల్లరేగడి నేలలు శ్రేష్ఠమని వ్యవసాయశాఖ నిపుణుల నంబో (cotton grows best on well-drained, wellaereted soils with good moisture holding capacity). ఇది వర్షాధారంతో పండే నేలకు, నీటివసతి తక్కువగల నేలకు వర్తిస్తుంది. మన ప్రత్తి నీరుకట్టే పండిస్తున్నాము గనుక నల్లరేగడినేలే ప్రధానం కాదు. నేను ప్రత్తివేసిననేలనీరును అత్యధికంగా పీల్చే (sandy loam) తెల్లపాటి వరుసనేల. నా అనుభవాన్నిబట్టి భూమిలో Humus Content ఎక్కువగావున్న నేలలో ప్రత్తి దిగుబడి ఎక్కువగా వుంది. (A deep homogeneous soil is desirable for development of tap roots and for water penetration.)

నెల్లూరుతాలూకా జగదేవిపేట వాస్తవ్యులు శ్రీ జక్కా రంగారెడ్డిగారు యీ ప్రత్తిని 1964 సంవత్సరంలో అరటి చెట్లలో మిశ్రమపంటగా వేశారు. వారి అనుభవంప్రకారం కొంచెం అలస్యమైనా, ఎక్కువ ఖర్చులయినానరే కనీసం 7, 8 సార్లు దున్ని దుక్కి బాగా తయారుచేసు కోమని సలహాయిచ్చారు. నేను అదే విధంగా సాలుకు వొకటిరెండు రోజుల వ్యవధితో 7, 8 సార్లు బాగా దున్నించాను. మామూలుగా 3, 4 సార్లు దున్నితే చాలు. తర్వాత బాగా గడ్డలు కొట్టించాను. వరికోసిన వెంటనే కొయ్యకాళ్ళలోనే దున్నకుండా కొలతవట్టి ఆ పదునులోనే గ్రుచ్చి పెడతారట కృష్ణ, గోదావరి ప్రాంతాల్లో కొందరు రైతులు. మొక్కలు కొంచెం పెద్దవికానిచ్చి తైదుకయ్యలు మాదిరిగా కయ్యలుకట్టి నీరుపెట్టి తర్వాత త్రవ్వి బోదెలు చేస్తారట. కొంచెం యించుమించుగా శ్రీ అత్తిపల్లి మల్లారెడ్డి ఆలానేచేస్తే అంత అనువుగా కన్పించలేదు. మన నేలలలో కలుపు, పూదర ఎక్కువగా వస్తుంది గనుక అంత మేలులేదు. నేలకు వొకటి రెండు పర్యాయాలు దున్ని తర్వాత తడిపి బాగా కలుపు పట్టనిచ్చి మరల దున్ని బోదెలుచేస్తే కలుపును చాలవరకు అరికట్టవచ్చునని కొందరివూహ. ఆ విధంగా కలువువట్టనిచ్చి దున్నేపక్షంలో తర్వాత దుక్కి ఎంత ఎండితే అంతమంచిది. అలా చేయకుండాపోతే భూమిలోనే యేమిలి పోయి గింజలు తృప్తికరముగా మొలకెత్తవు. ఇది అంత మంచిపద్ధతి కాదని నా వూహ. మనం భూమిని తడిపి దున్నేది కలుపు పోవడానికి. ఈ ప్రత్తికి రెండు మార్లు త్రవ్వి బోదె తిరగవేస్తున్నాము కావున కలుపు పూర్తిగా నశిస్తుంది.

నేను మొలగొలుకుల వరికి బాగా ఎరువుతోలి, ఎకరానికి బస్తా (220 కిలోగ్రాములు) సూపర్, 33 కిలోగ్రాములు మూరేట్ ఆఫ్ పొటాష్ వేసివున్నందున యీపైరుకు ప్రత్యేకంగా పశువుల ఎరువు తోలడానికి మనస్కరించలేదు. బెల్లాయపాలెంరైతు శ్రీ సింగరాజా లింగమూర్తి ఎకరానికి షుమారు 36 బండ్లు పశువుల ఎరువుతోలి ఎకరానికి రు 740 లు నికరాదాయం పొందారు. వారు రసాయనిక ఎరువులు ఎక్కువ వాడినట్లుగాలేదు. శ్రీ దొడ్ల వెంకటనరసారెడ్డి, బెజవాడ రామచంద్రారెడ్డిగారలు సూపర్ మొదలగు ఎరువులు వాడినట్లున్నారు. కాని పెద్దగా ఫలితాలనివ్వలేదు.

వ్యవసాయశాఖవారు వుదితంగా యిచ్చిన సబ్సిడీ సూపర్‌లో కొంచెం సూపర్‌ను చేనులో వొకభాగం దుక్కిలో బోదెల ప్రక్కగా వేయించి, ఇంకో భాగంలో వేయించలేదు. ఆ తర్వాత గమనించిచూస్తే ఫలితాల్లో పెద్దతేడా యేమీ కనుపించలేదు. అదేవిధంగా మొదటిదఫా నత్రజని (అమ్మోనియం సల్ఫేటు) వేసేటప్పుడు వేరే యింకోభాగంలో కొంచెం సూపర్‌కూడా వేయించాను, కొంత భాగంలో వేయించలేదు. ఇక్కడకూడా ఫలితంలో పెద్దతేడా కనుపించలేదు.

సూపర్‌వేస్తే కాయలు పెద్దవిగాపెరిగి త్వరితంగా ముదురుతాయని విని యున్నాను. నేను సూపర్ వేయకుండానే నేనంతా పెద్దతేడాలేకుండా కాయలు చాల పెద్దవిగా పెరిగి చాలత్వరితంగానే ముదురుతుండినాయి. నేను తొలుత మొలగొలుకులకు సూపర్‌వేసినపుడు ప్రక్కచేలో వేయలేదు. ముందువేసిన సూపర్ భూమిలోనే వుండి రైతు మిత్రులైన కొన్ని సూక్ష్మక్రిములకు తోడ్పడి భూమిలో కంపోస్టు చేసే పనులన్నిచేసి భూమిలో యెక్కువ Humus ను ఏర్పరచి వుంటుందని వూహించవల్సి వుంటుంది.

ముఖ్యంగా మెట్టచేలల్లో (మాగాణిలో అయితే అంతగా పైముండదు) పిల్లిపెసర లేక జనుమువేసి కొద్దిగా ఎదగనిచ్చిగాని ముందుగాగాని, ప్రత్తివేయదలచుకొంటే సూపర్‌నువేసి బాగా ఎదిగిన తర్వాత (6 వారాల తర్వాత) పూతకువచ్చేటప్పుడు బాగా కలియదున్ని ప్రత్తి పైనపెడ్తే మంచి ఫలితాలనివ్వగలదని నా సలహా. నేను మొలగొలుకుల వరికి ఈ చేనులో పొటాష్ వేయించాను. ప్రక్కచేలో వేయించలేదు. రెంటి ఫలితాల్లో తేడా కన్పించలేదు. (బహుశా భూమిలో పొటాష్ వుండవల్సిన పాళ్లలో వుండివుంటుందేమొ)

నాచేలో ప్రత్తికాయలు బాగాముదిరి పగులుతుండేవి. మంచి దూదికూడా వచ్చింది. పూతా, పిందె బాగాపట్టాయి. చెట్లుకూడా బాగా ఏపుగా పెరిగాయి. ముందు మొలగొలుకులకు వేసిన పొటాష్ వుండివుంటుందా? మొదటి అర ఎకరంలో తోలిన బాదిదలో కొంత పొటాష్, రెండో అరఎకరంలో కాల్చిన కొయ్యకాలులో మరికొంత పొటాష్ వుండివుంటుందా? ఉన్నా అది చాలా కొద్దిగానే వుండి వుంటుందేమొ. మొక్కలలో బలమైన కాండం, ఆకులలో రసాయనిక మార్పులు, మంచిపూత కావాలంటే పొటాషియం అవసరమని, అది చెట్టును బాగా పుష్టికరంగా పెంచుతుందని, అది లోపించినప్పుడు ఆకులు సరిగావుండక, కాయలు సరిగా పెరిగి పగలవని, మేలురకం ప్రత్తినివ్వదని, పైరుకూడా చీడ, పీడలకు గురికావచ్చునని చదివాను. ఏమైనా పైచెప్పిన కారణాలవల్ల కాటోలు పొటాష్‌లోపంవల్ల జరిగే యిబ్బందులేవీ జరగలేదు.

నేను పశువుల ఎరువు వేయలేకపోయిన రెండు బస్తాల అమ్మోనియం సల్ఫేటు (200 కిలోగ్రాములు) మూడుదఫాలుగా వేసాను. మొదటిదఫా విత్తిన నెలరోజులకు, రెండోదఫా తర్వాత 20 రోజులకు, మూడోదఫా మరో 20 రోజులకు వేసాను. ఈ నత్రజనిని మూడవదఫాకూడా వేసాను కాబట్టి పైరుకాలం అలస్యమై కొంత పొడుగింపబడింది. భూమిలో వొకమూల కొద్దిగా ఆమ్లధర్మం వుండినదని ముందుగా చెప్పివున్నాను. అందులో మొదటి దఫా సల్ఫేటు వేశాను, చెట్లలో పెద్ద మార్పు రాలేదు.

రెండోడోసు నత్రజని వేసేటప్పుడు ఆ భాగంలో మాత్రం సల్ఫేటు బదులు కాల్షియం అమ్మోనియం నైట్రేటు వేయించాను. చెట్లు చాలాఏపుగా పెరిగివచ్చాయి.

ప్రయోగాత్మకంగా ప్రత్యేకంగా కొన్ని చెట్లకుమాత్రం నత్రజని అతి ఎక్కువగా వేయించి పరీక్షించాను. ఆచెట్లు మాత్రం అతిగా పెరిగిపోయి కాపు తగ్గిపోయింది. చెట్లు పోశులుసిపోయినవని తోడి రైతాంగం ఘోషించింది. కొన్నిచెట్లకు నత్రజని పూర్తిగా తగ్గించాను. చెట్లు పెరగడంలోను, పంట దిగుబడిలోను తక్కువగా కనుపించింది.

నా అనుభవాన్నిబట్టి నేను గమనించిందేమంటే—ప్రత్తికి నత్రజని వేసినప్పుడు ఆపైరు నత్రజనితోపాటుగా పొటాష్‌ను తీసుకోవడం ఎక్కువవుతుంది, పొటాష్ వేయకపోయినప్పటికీకూడా. కాబట్టి ఎక్కువగా పశువులఎరువు, దీనైతే ఆకుపత్తువ రెండు డోసులుగా సల్ఫేటు వేసుకొని అధికోత్పత్తి సాధించుకోవచ్చును. ఉత్త పశువులఎరువు, ఆకు సత్తువమాత్రం చాలదు. ముఖ్యంగా యీ ప్రత్తికి పూతవేసేటప్పుడు, కాయతీసేటప్పుడు నత్రజని ఎక్కువగా కావలసి వుంటుందని గమనించాను.

ఆకుల్లోని రసాయనికమార్పులు, కాయల్లోని భాగాలు నత్రజనిపైన బాగా ఆధారపడివుంటాయి. నత్రజని, భాస్వరం, పొటాష్—మూడూ బాగావేస్తే కాయలు పెద్దవిగాను, బరువైనవిగానువచ్చి అధికపంటనిస్తాయని విన్నాను. పొటాష్‌వేసినా తెగుళ్లబాధ తప్పడంలేదు. భూమి కొంచెం నవుడులేక నవరపాడుగావుంటే సూపర్ వేయవచ్చును. మంచి సారవంతమైన భూములు అంటే మన మొలగొలుకుల పైరు సాధారణంగా ఎక్కువ గానుపోయే పొలాల్లో (రెండవపైరు పెట్టనిదో) సూపర్ గాని, పొటాష్‌కాని వేయనవసరముండదు. భూసారాన్నిబట్టి ఎకరానికి 15 బండ్లు మొదలు 30 బండ్లదాక పశువుల ఎరువు తోలుకొని రెండుదఫాలుగా సల్ఫేటు, లేనిచో ఏదైనా నత్రజని ఎరువు విత్తిన 45-50 రోజుల్లోగా మొత్తం వేయదలుచుకున్నది వేయడం మంచిది. రసాయనికపు నత్రజని ఎరువు విత్తిన 25 రోజులకు ఒక భాగం, మిగతా రెండుపాళ్లు విత్తిన 15 రోజులకు వేయడం మంచిదనికూడా తోస్తున్నది. ఇది మాగాణికి వర్తిస్తుంది. మెట్టలో పైరు ఎక్కువరోజులు వుండవచ్చునుగనుక సమయానుకూలంగా కొంచెం మార్పులు చేసుకోవచ్చును. కొంచెం నవర (Acid soil) గావున్న భూమిలో సల్ఫేటు బదులు యూరియాకాని, కాల్షియం నైట్రేటుకాని వేసుకోవడం మంచిది. సాధారణంగా నత్రజని—పశువుల ఎరువు రూపేణా అయితేనేమి, రసాయనిక ఎరువుల రూపేణా అయితేనేమి – ప్రత్తి దిగుబడిని పెంచుతుంది. మిగిలిన రెండు అంటే పొటాష్, పాస్ఫేటు (భాస్వరం) దిగుబడిని అంత ప్రముఖంగా పెంచకపోవచ్చు. (Application of nitrogen alone is essential for increasing the yield, the other two phospate and potash may not increase the yield significautly).

(సశేషం)

వారం వారం

(3 వ పేజీ తరువాయి)

వారల తంత్రంవల్ల పాకిస్తాన్-ఇండియాల సంఘర్షణ జరిగిందని రష్యా అన్నదేగాని పాక్ దురాక్రమణను గురించి, యుద్ధవిరమణ గీతను వెయ్యిసార్లకుపైగా పాకిస్తాన్ ఉల్లంఘించడాన్నిగాని రష్యా ఖండించలేదు; అయూబ్ తోగా మాస్కో వచ్చి వెళ్ళినతరువాత పాక్ విధానంలో మార్పు వచ్చేటట్లు కన్పించిందని రష్యా భావించింది. కొన్ని పురోగామిశక్తులు పాకిస్తాన్‌లో తనవైపు మొగ్గినట్లు రష్యా గుర్తించింది.

ఇన్ని ప్రయోజనాలు రష్యావలన పాక్ సీమకు చేకూరినవి. ఐనప్పటికీ, మనకూ పాక్‌వారికి సంఘర్షణ జరిగినప్పుడూ, తరువాత, మనకు సాయుధ – తదితర సాయాన్ని అడ్డులేకుండా రష్యా (ఇంతకు మునుపు వాగ్దానం చేసిన మేరకు) పంపింది; కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని రష్యా ప్రకటించింది. ఇవి పాకిస్తాన్ హర్షించే విషయాలు గావు.

ఇక తటస్థంగావున్న విషయాలేమంటే, తాష్కెంట్ సమావేశానికి తాను భారత–పాక్ ముఖ్యులను పిల్చినతర్వాత కాశ్మీర్ భారత భాగమని రష్యా ప్రకటించలేదు. యుద్ధ విరమణ గీతయందు పాక్‌వారికి ఒకతావున కొంచెం అనుకూలంగా రష్యా కల్పించినట్లు వినికిడి.

ఈ జమా-ఖర్చులు గమనించి, పాక్ ప్రభువులు తాష్కెంట్ సమావేశానికి ఉత్సాహంతో వస్తారా? రాకపోతే? మరి కొన్ని సమావేశాలు జరుగవచ్చును. అందుకు మనం సిద్ధంగా వున్నాం.

మొదట తాష్కెంట్, పిదప పాకిస్తాన్–భారతదేశాలలో సమావేశాలు జరిపించవలెనని రష్యా నాయకుల తలంపని తెలిసింది. ఇదీ మంచిదే. పాక్ నియంత కలిసివస్తే, ఏదైనా సంభవమే.

ఆ మాయలమారి కలిసిరావడానికి అవసరసరమైన ప్రోత్సాహం ఏదీ? అదీప్రశ్న. రష్యా నాయకులు అంతరంగికంగా పాక్ నాయకులకేమని తెలియజేశారో? మొదట తాష్కెంటుకు రానున్నవారు మళ్ళీ మతం మార్చుకోవడానికి కారణమేమిటో?

ఈ ప్రశ్నలకు సమాధానాలు మనకిప్పుడు లభ్యం కావు. ఎందుకంటే, ప్రశ్నించేవారికెక్కడ సంశయమో, జవాబు చెప్పవలసిన వారికక్కడే సందేహం!

ఇటువంటి పరిస్థితులలో కాశ్మీర్ చర్చనీయాంశం కాదని మన ప్రధాని అనడం ఎందుకైనా మంచిదనుకోండి!


* * *

యథావిధిగా అయూబ్ అందరితోనూ అన్నిమాటలు మాట్లాడుతూ రహస్యంగా తన సంకల్పాన్ని సాధించే మార్గాన్నే అనుసరిస్తున్నాడు.

సాక్ష్యం: న్యూఢిల్లీ: డిసెంబర్ 16: శ్రీ కె. రంగస్వామి 'హిందూ' పత్రికకు పంపిన వృత్తాంతం: పాక్ సేనాధిపతి మేజర్ జనరల్ తిక్కాఖాన్, పాక్ రజాకార్ అధిపతిచౌదరి నియామతుల్లా యిప్పుడు ఉత్తర వీట్నాంలో వున్నారని తెలుస్తున్నది. గెరిల్లా పోరాటంలో వారు శిక్షణ పొందుతున్నారని వినికిడి. అక్టోబరు ప్రథమపాదంలో వీరు అక్కడికి వెళ్ళినారు. తమ 'దొంగ సైనికచర్యలు' ఏ విధంగా విఫలమైనదీ తెలియజేసి, అవలివారి అనుభవంద్వారా తమ కార్యం మరింత సఫలమయ్యేటట్లు చేసుకోవాలని వారి తలంపు కావచ్చును.

చైనా కవ్వింపుచర్యలు నిత్యం సాగుతూనే వున్నవి. పాక్ వుల్లంఘనలు జరుగుతూనేవున్నవి. ఈ ముష్కరులిద్దరి కలయిక మునుపటివలెనే దృఢంగా వున్నదని ఈ సంఘటనలు ప్రాసేవరకూ తెలిసిన సంగతి.

అందువలన మనం అధిక జాగరూకులమై వుండవలెను.



వ్యాధి లక్షణాలు కనిపించగానే జమ్మివారి సలహా తీసుకోండి. పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు చికిత్స చేయుటలో వారికి 60 ఏళ్లకు పైగా అనుభవమున్నది.

జమ్మివారి
లివర్‌క్యూర్
పసిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు పరమౌషధము
జమ్మివారి డాక్టర్లు ముఖ్యమైన పట్టణాలకు ప్రతి నెలా వస్తారు.
వివరాలకు వ్రాయండి:
జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
హెడ్ ఆఫీసు: మద్రాసు-1.
బ్రాంచీలు: బొంబాయి-4 — బెంగుళూరు-2 — కలకత్తా-7 — ఢిల్లీ-6 — కుంభకోణం — ఒంగోలు — నాగపూరు-1 — పాల్ఘాట్-1 — తిరుచిరాపల్లి-2 — విజయవాడ-2 — విజయనగరం.
JV-15 TE

పసిరికలు – కామెర్లు భయపడవనిలేదు
డాక్టరు సి. రామయ్యంగారు, రంగనాయకులపేట—నెల్లూరు



హరనాథబాబు — నెల్లూరు

ప్ర: హైదరాబాద్‌లో నాగేశ్వరరావు రక్షణనిధిని సమర్పిస్తూ "నాకు కర్రసాము రాదు. నాపై రాళ్లువిసిరే వందలాది ప్రజలను ఒక్క బలమైన కర్రతోనే ఎదుర్కోగలను" అన్నాడు. ప్రజలపై వారు చూపదగిన గౌరవము ఇదేనా?

జ: అమునలరుపై రాళ్ళురువ్విన ప్రజలనే ఆయన దృష్టియుంచుకొని మాట్లాడి వుంటారు.

జి. బి. ఆనంద్ — కడప

ప్ర: బాబూమూవీస్‌వారు 'విశాలనేత్రాలు' కలర్‌లో నిర్మిస్తారుకదా! దానిలో హీరోయిను యెవరు?

జ: 'విశాలనేత్రాలు'కు కలర్‌ఫిలింకావాలి. తెలుగునిర్మాతకు కలర్‌ఫిలిం పర్మిట్ యివ్వరు. అందుకే 'తేనెమనసులు'కు పర్మిట్‌వున్న మరొకరితో భాగంకలిసి నిర్మించాల్సివచ్చింది. ఇంతకీ అసలు 'విశాలనేత్రాలు'నిర్మిస్తారో లేదో కూడా తెలియదు.

షేక్ కాలేషా — కోట

ప్ర: సాంఘికాల్లో 'మూగమనసులు', జానపదాల్లో 'సువర్ణసుందరి', చరిత్రాత్మకాల్లో 'తెనాలి రామకృష్ణ', పౌరాణికాల్లో 'లవకుశ' ఆడినన్నిరోజులు యింకేవైనా చిత్రాలు ఆడాయా?

జ: లేదు.

> **ప్రశ్నలను**
>
> ఈ క్రింది చిరునామాకే పంపాలి.
>
> శ్రీ కొలను బ్రహ్మానందరావు,
> 69 లేక్‌వ్యూరోడ్, మాంబళం,
> మద్రాసు-33.

యం. కోటయ్య — కందుకూరు

ప్ర: 'వీరాభిమన్యు'లో ఘటోత్కచునికి దహనక్రియలు జరిపిన సన్నివేశాన్ని యెలా తీయగలిగారు?

జ: ట్రిక్‌ఫొటోగ్రఫీ.

ఓ. చెంచయ్య — నెల్లూరు

ప్ర: గుమ్మడి రామారావునటించే చిత్రాల్లో కన్పించడంలేదేమి?

జ: గుమ్మడిని 'హైదరాబాద్‌గ్రూప్' క్రింద లెక్కవేశారు!

కె. కేశవరావు — తానాయపాళెం

ప్ర: ఇదివరలో ప్రతిభావారిచే నిర్మించబడిన 'పిచ్చిపుల్లయ్య'లో నాయకీ నాయకులుగా యెవరు నటించారు?

జ: నాగభూషణం, జానకి.

మనోజ్ కుమార్ — తిరుపతి

ప్ర: నేడు వస్తున్న చిత్రాలు అసందర్భపు శృంగారపుట్టాలతో, వచ్చివచ్చి బాతు సన్నివేశాలతో 'కళ'ను లోపింపజేస్తున్నాయికదూ?

జ: నేటిసినిమాల్లో 'కళ' ధనార్జనే!

జి. సుబ్బరాయలు — వెంకటగిరి

ప్ర: 'దొరికితే దొంగలు' చిత్రం ప్రారంభంలో నేపథ్యంలో మాట్లాడినదెవరు?

జ: రచయిత కె. వి. ఆర్. ఆచార్య.

కె. రామయ్య — యల్లాయపాళెం

ప్ర: 'మాయాబజారు'లో నాగేశ్వరరావు అభిమన్యుని పాత్రను బాగా పోషించాడా, లేక 'వీరాభిమన్యు'లో శోభన్‌బాబు అభిమన్యుడుగా బాగా నటించగలిగాడా?

జ: రెంటిలోనూ అభిమన్యుడే కాని— 'వీరాభిమన్యు'లో అభిమన్యుడు వీరుడుకదా! అయినా శోభన్‌బాబును అప్పుడే నాగేశ్వరరావుతో పోలిస్తే యెట్లా?

బి. రవికుమార్

ప్ర: 'నటసామ్రాట్' బిరుదు నాగేశ్వరరావుకు యెవరిచ్చారు?

జ: ఆయన అభిమానులిచ్చినబిరుదు.

పి. రాజయ్య — నెల్లూరు

ప్ర: 'బాటసారి', 'వివాహబంధం' లాంటి ఉత్తమచిత్రాలనువదలి, ప్రభుత్వంవారు 'డాక్టరు చక్రవర్తి'ని ఉత్తమచిత్రంగా పరిగణించి, బహుమతినిచ్చుటకు కారణమేమంటారు?

జ: న్యాయనిర్ణేతలు ఏ అంశాలను లెక్కలోకితీసుకునియిచ్చారో నాకూ తెలియదు. తెలియచెప్పేవారూలేరు. ఈ బహుమతుల్లోకూడా సినిమా రాజకీయాలు చోరబడకుండాచూస్తే వాటికి గౌరవంవుంటుంది.

శ్రీమతి సరస్వతి

(4 వ పేజీ తరువాయి)

డొకాయన. అధికారపిపాసగలవారు రాజకీయాలవెంట పరుగులుతీస్తే, జ్ఞానపిపాసకలవారు సాంస్కృతిక, విజ్ఞానశాస్త్రాలవైపు పయనం సాగిస్తారు. ధనపిపాసులు కళలవైపు పయనంసాగిస్తారు. చాలమంది దేనివైపూ ప్రయాణించకుండా జీవితంలో నిమగ్నులవుతారు. వీళ్ళందరిప్రమేయమూ మనకవసరం.

ఇప్పుడు ప్రస్తావనలోవున్న శ్రీమతి పి. సి. సరస్వతి విద్యాధికురాలు, విదుషీమణి. అఖిలాంధ్రలోనేకాదు, అఖిల భారతంలోనే సంస్కృతంలో డాక్టరేట్‌పట్టాన్ని పొందిన మొదటిమహిళ శ్రీమతి సరస్వతి. కులాలకు అంత ప్రాధాన్యత యివ్వవాల్సి కాకపోయినా, పొరమాటచెప్తే అన్యథా భావించరని తలుస్తాను. డాక్టర్ సరస్వతి వైశ్యకులంలో జన్మించారు. వైశ్యకులంలో విద్యాధికులుతక్కువే యీమధ్యదాక. అందులో స్త్రీవిద్య మరీతక్కువ. ఈ చీకటిసాంప్రదాయాలన్నీ అధిగమించి అఖిలభారతంలోనే యింతటి పరిగణను స్థాపించారంటే యిది మరీ గణనీయమైనఅంశంకదా!

నెల్లూరు అడివకట్ల శ్రీ డి. సి. రాఘవయ్యగారి పుత్రిక శ్రీమతి దేవతా చెంచు సరస్వతి నెల్లూరు వి. ఆర్. కాలేజిలో విద్యనభ్యసించి, మద్రాసు విశ్వవిద్యాలయంలో 1961 సంవత్సరంలో సంస్కృతం ఎం. ఏ. లో ప్రథమ తరగతిలో పుత్తీర్ణురాలైంది. అనంతరం మద్రాసు విశ్వవిద్యాలయ సంస్కృతాచార్యులుడాక్టర్ వి. రాఘవణాచార్యవేక్షణలోసంస్కృతంలో వారి అనుంగు శిష్యురాలుగా పరిశోధనవ్యాసంగాన్ని కొనసాగించి "విశ్వేశ్వరుని చమత్కార చంద్రిక" పై పరిశ్రమచేసి 1963 లో పి.హెచ్‌డి. పట్టాన్ని పొందింది. అనంతరం కొంతకాలంపాటు మద్రాసు విశ్వవిద్యాలయంలోనే సంస్కృతశాఖలో అధ్యాపకురాలుగా పనిచేసి, మరి కొంతకాలం ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగార నిర్వాహకురాలుగా పనిచేసి వివరణాత్మకమైన విపులసూచికలను తయారుచేసి సార్థకమైన కృషిచేసింది.

ఐదేళ్లనాడే వివాహమైంది. ప్రఖ్యాత పారశ్యత తెలుగు పత్రిక 'కిన్నెర'సంపాదకులైన శ్రీ పందిరి మల్లికార్జునరావుగారి కుమారులు శ్రీ కృష్ణమోహన (డబుల్ ఎం. ఏ) గారి భార్య అయింది. డి. సి. సరస్వతి పి. సి. సరస్వతి అయింది. భర్త శ్రీ కృష్ణమోహనగారు అమెరికాలోని న్యూయార్కు రాష్ట్ర ఇథాకా కళాశాలలో భారతీయ తత్వశాస్త్ర ఆచార్యులుగా పనిచేస్తున్నారు. సరస్వతి వివాహానంతరం భర్తతో పాటుగా అమెరికా వెళ్ళింది. విద్యావంతులకు దేశ సరిహద్దులు లేవు. వారు విశ్వపౌరులుగదా!

భర్త భారతీయతత్వశాస్త్రంలో ఆచార్యపదవిలోవున్నా వారికి సంస్కృతంలో అంతగా ప్రవేశంలేదు, భార్య సంస్కృతభాషా విదుషీమణి గనుక యికమీదట వారికి ఆలోటు అంతగా కానరాకపోవచ్చు. ఈ విజ్ఞానపథంలో భర్తకు సహాయమందివ్వడమే కాకుండా, అమె స్వయంగా అమెరికాలో పరిశోధన వ్యాసంగాన్ని కొనసాగిస్తున్నది. ప్రత్యేకించి Oriental manuscriptology అంటే ప్రాచ్య లిఖిత గ్రంథాలయశాస్త్రంలోను, సంస్కృత రామాయణ కవులమీదను, భాషాతత్వ శాస్త్రాల్లోను పరిశోధన చేస్తున్నది. ఆంధ్రాంగ్ల సంస్కృతాల్లోనేకాదు, జర్మన్ భాషలోను మంచి ప్రవేశాన్ని సంపాదించుకొన్నది. జర్మన్ భాషలో హయ్యర్ పరీక్షపాసై మంచి అభినివేశాన్ని కూడా సంపాదించుకొన్నది. మంచి సంభాషణాశీలి. ఇన్ని భాషలను, ఇన్ని సంస్కృతులను మేళవించుకొన్న మనోహర సంస్కారం ఆమె సంభాషణల్లో జాలువారుతుంటుంది.

స్వర్గీయ సి. ఆర్. రెడ్డిగారన్నట్లు సంస్కృతం మనకిప్పుడు తల్లిభాషకాదు, 'అమ్మమ్మభాష'. అమ్మలనే మర్చిపోతున్న యీ యుగంలో మనం అమ్మమ్మ భాషలను పట్టించుకోగలమా? ఏమైనా ఆ భాషలో ఎన్నో నిధులున్నాయి, పెన్నిధులున్నాయి. శ్రీమతి సరస్వతిగారు ఆ మరుగుపడిన మాణిక్యాలను వెలికితీసి వెలుగును ప్రసరింపజేయగలరని ఆశిద్దాం.

జనవాణి

(4 వ పేజీ తరువాయి)

లక్షలాది ప్రభుత్వ ద్రవ్యంతో నిర్మింపబడ్డ పరిశ్రమలనుచుట్టుకొన్న మాలిన్యాన్ని, మసినిని తుడిచివేసి సామాన్య ప్రజానీకానికి వాటి వుపయోగాలను పూర్తిగా అందజేసి, ఎరువుల పంపకానికి నీతిబాటలను ఏర్పరచి 'ఉత్తరుడియవు' ధనార్జనకు అడ్డుతగిలి, 16 అణాల కాంగ్రెసు కాకున్నప్పటికి 8 అణాల కాంగ్రెసునైన నెల్లూరు జిల్లాలో వెంటనే స్థాపించకపోతే, మన బలహీనమే తమ బలముగాగల కమ్యూనిస్టు దేశద్రోహులు చెలరేగక మానరు.

కొన్నాళ్లపాటు ఓట్లు, ఎన్నికలు, అధికారాలు, ఉండవని అందరం అనుకొని దేశ సంరక్షణ ప్రయత్నమందు అందరం మైమరచి నిమగ్నులమగుట తక్షణ కర్తవ్యము.

ఏ పార్టీల్లోను ఇంతవరకు తలదూర్చక కాంగ్రెసువారికుండవలసిన గౌరవ మర్యాదలను పోగొట్టుకొనక అందరికి "కావలసిన" వానివలె జీవితాన్నిగడుపుతున్న శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారివంటి పెద్దయొక్క సమక్షంలో అందరు చేరి భేదాలను సరిదిద్దుకొనడం శ్రేయస్కరమని నా సూచన.

ఏ పరిష్కారానికైనా అసలు గిరిలోకి దూకే కోడిపుంజులేకాక, వెలుపలినుండి పోరువున్నా లేని మూగప్రజలనే మూడవపార్టీకూడ వున్నదని అందరం మరువకూడదుగదా!

నెల్లూరు —వెన్నెలకంటి రాఘవయ్య

జిల్లా అభివృద్ధికి విఘాతం

పంచాయతీరాజ్ యేర్పడినప్పటినుండి జి. వ. ఆధ్వర్యంలో అభివృద్ధిరంగంలో జిల్లా ముందుకు సాగుతుండినందుకు మండలీయులందరూ యెంతో సంతోషిస్తుండినారు. జిల్లా సమస్యలన్నిటినీ ఎప్పటికప్పుడు ప్రభుత్వదృష్టికితీసుకపోయి, అలస్యములేకుండా పరిష్కారమగుటకు పరిషత్తునాయకులు కృషి చేస్తుండినారు. ఇప్పుడు జిల్లాలో యేర్పడిన రాజకీయ పరిణామం జిల్లాఅభివృద్ధికి తీరని విఘాతం కాగలదనే యనుమానాలు కలుగుతున్నవి. తమమధ్య వ్యక్తిగతంగా పొడసూపిన విభేదాలను ఈ మండలనాయకులు విస్మరించి, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి యధాపూర్వకంగా కృషిచేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

మద్రాసు —ఎన్. రామచంద్రారెడ్డి

చంద్రశేఖరరెడ్డి ఒక కృషేవ్ కావాలె!

జిల్లాను నిరంకుశాధిపత్యంగా పాలిస్తుండిన వర్గంనుండి శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు బయటపడి, ఆ వర్గ వ్యతిరేకకూటమికి నాయకత్వం వహించడం హర్షించదగినవిషయం. చంద్రశేఖరరెడ్డిగారి యీ నిర్ణయం నిరాశా నిస్పృహలలో మునిగిపోయివుండిన జిల్లా ప్రజానీకానికి నూతనోత్సాహాన్నిచ్చింది. చంద్రశేఖరరెడ్డిగారు ఈ ముఠావ్యవహారాలను కొన్ని కొన్నిమాత్రమేకొందరు కొందరుమిత్రులకు మాటలసందర్భంలో చెప్తున్నట్లు తెలుస్తున్నది. అలా వ్యక్తిగతంగా కొందరికి వివరించడంకాకుండా; స్టాలిన్‌యుగంలో జరిగిన హింసాకాండను కృషేవ్ కమ్యూనిస్టుకాంగ్రెసుముందు సవివరంగా తెలియజేసినట్లు, ఈ ముఠావారి గతచర్యలను జిల్లాలోని ప్రముఖులను, పత్రికలవారిని సమావేశపరచి వారిముందు తెలియజేయవలసిందిగా చంద్రశేఖరరెడ్డిగారికి విన్నవించుకుంటున్నాను. కృషేవ్‌లాగే చంద్రశేఖరరెడ్డిగారుకూడా వుమ్మడినాయకత్వమువుండాలని, నిరంకుశప్రవృత్తులకు అవకాశమివ్వకూడదని నమ్ముతున్నారుకాబట్టి; తాను నిమిత్తమాత్రుడుగా వుండి, తన పేరుతో జరిగిన అనుచితకార్యాలన్నిటినీ వెల్లడించగలిగితే, శ్రీ చంద్రశేఖరరెడ్డి పూర్వమొకప్పుడు కలిగివుండిన ప్రజలప్రేమాభిమానాలను తిరుగా పొందగలరని నా నమ్మకం.

గూడూరు —కె. డి. రెడ్డి

పెనుకొండ డి॥ ము॥ కోర్టులో

O.S. 123 of 58. E.P. 345 of 65

ఎ. ఎజా. సుబ్బరావు, కొర్టరు —వాది,

(1) యం. రామచంద్రరావు వగైరాలు, గుట్టూరు, పెనుకొండ తా॥—ప్రతివాదు.

ఈ నెంబరులోని ప్రతివాదుల బాపతు షెడ్యూలు దాఖలా ఆస్తులను పై కోర్టు యెదుట 4-1-1966 తేదిన వేలము వేయబడును అని ఇందువల్ల అందరికి తెలుపడ మయినది.

షెడ్యూలు:- అనంతపురం రి. డి. పెనుకొండ సబ్ డి. కు చేరిన గుట్టూరు గ్రామములో గల ఆస్తులు:- (1) యింటికి చెక్కుబంది:- [తూ] నేపప్ప బైలుబాగా [ప] దేవస్థానం అరుగు [ఉ] దోవ [ద] మొండి వారాదప్ప. ఈ మధ్యగల [ఉ] వాకిలిగల డోర్ నె. 4/21 రు యిల్లు. (2) యింటికి చెక్కుబంది:- [తూ-ఉ] జరిపోతుల వెంకటప్ప - పావన్నగారల యిండ్లు [ప] ఎ. ఎజా. కేశవరావు కొట్టాలు [ద] బజారు. ఈ మధ్య [ద] వాకిండ్లుగలది. డోర్ నెం. 3/33, 3/32 ర్లు.

—కె. జి. వెంకట్రావు - ప్లీడరు.



దినెల్లూరు కో-ఆపరేటివ్ హవుస్ బిల్డింగు సొసైటీవారి

వేలం నోటీసు

The Nellore Co-oprativeHouse Building Society Ltd., V, 271, Nellore —Decree Holder.

(1) Marujolla Kuppamma & others —Judgment Deptor.

పై సొసైటీవారికి రావలసిన బాకీ మొత్తము రాబట్టుకొనుటకుగాను జె. డి. ల యొక్క షెడ్యూలు స్థిరాస్థి ఇంటిని సదరు ఆఫీసువద్ద 29-12-65 తేది పగలు 10 గంటలకు సేలుఆఫీసరుచే బహిరంగముగ వేలము వేయబడును. పాటదారులు వేలం షరత్తులకు లోబడి పాటపెట్టవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయుకాలములో ఆఫీసులో కనుగొనవచ్చును.

— షెడ్యూలు —

నెల్లూరుటౌన, వార్డు నె. 20 రు కోనేటిమిట్ట మూలపేట, నెల్లూరు C. A. S. నెం. 361/1 రు, డోర్ నెం. 314/2 రు. [ఉ] రోడ్డు [తూ] 29-వ నెంబరు ప్లాటు [ద] శ్రీ మూలస్థానేశ్వర స్వామి ప్రహరి గోడ [ప] 27-వ నెంబరు ప్లాటు.

యీ హద్దులలోని 52 అంకణములు, 61 చదరపు అడుగుల స్థలము. అందులో కట్టబడిన మిద్దెయిల్లు.

—R. L. REDDY,
Vice President.

ఏలూరు డి॥ ము॥ కోర్టులో

E P. 521 of 65, S.C. 170 of 65

శ్రీ పొట్టి తాతారావు —వాది.

కుక్కపల్లి శోభనాద్రి - తీగెలమంచ శివారు - కొమ్ముగూడెం - చింతలపూడి తాలూకా ... —ప్రతివాది.

పట్టికేషను:- ఈ నెంబరు డిక్రీబాకీకింద ప్రతివాది తాలూకు ఈ దిగువ ఆస్తిని 14-2-66 తేదికి వేలము వేయించబడునని తెలియజేయడ మయినది.

ఆస్తి:- చింతలపూడి సబు డి. "యర్రగుంటపల్లి గ్రామంలోని R. S. నె. 407/3 య 2-00 ట్లులో య 1-00 ట్లు మెరక పల్లంభూమికి హద్దులు:- [తూ] ఈ నెంబరులోని కుక్కపల్లి వెంకటేశ్వరరావుభూమి [ద] పొట్టి తాతారావు భూమి [ప] మరియు బిక్కెమ్మభూమి [ఉ] కనిగంటి రామారావు భూమి. బాక్సు రూ. 12-50 పైసలు. సర్కారుపాట రూ. 600/- లు.

E C: 14-10-63 తేదిన ప్రతివాది కుక్కపల్లి రత్నమ్మవగైరాలపేర దానపత్రం, సదరు దస్తావేజు సుముఖమైనది, న్యాయమైనది, చెల్లతగినదికాదు పెదిజర్ల బాకీలు యెగవెయ్య వుద్దేశ్యముతో ప్రతివాది తన ఇష్టప్రకారం మోహవుత్రిక అనువారి పేరను దానపత్రం కల్పించబడినది వాదిని ఐయుండుచేయును.

—పి. వి. సుబ్రహ్మణ్యం—అడ్వొకేటు

WANTED TUTOR

at Nellore, whether male or female who can devote whole time to bring up two children of about 10 years age.

Please contact :-
Advt. Box No. 147.
ZAMIN RYOT,
Nellore.

కడప డి॥ ము॥ కోర్టులో

E.P. 464 of 65. O.S. 273 of 64.
ఖాసింబి ... —పిటిషనరు.
నయ్యద్ బాషాసాహెబ్ (2) అబ్దుల్ సత్తార్ సాహెబ్ - కడపటౌను 11/300 గిడ్డంగి దారిసాహెబ్ వీధి —రెస్పాండెంట్లు.

పై నెంబరు రెస్పాండెంట్లు తా లూ కు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి పై కోర్టు వారివల్ల పై కోర్టుఎదుట 20-1-66 తేదీన బహిరంగముగా యేలంవేయబడును. గాన నవాలుదార్లు యావన్మంది హాజరై నవాలు పాడవచ్చునని ఇందువల్ల తెలుసుకునేది.

— షెడ్యూలు —

కడప డి॥ కడప బట్ డి॥ కడపటౌను గిడ్డంగిదారిసాహెబ్ వీధిలోని రెస్పాండెంట్ల తా లూ కు డోర్ నెం. 11/300 రు గల యింటికి చెక్కుబందీ- [తూ] వల్లికురోడ్డు [ప] మహబూబ్‌సాబ్ యిల్లు [ఉ] నందు [ద] సాహెబ్ తాళింఅఖాదా స్థలం యీ లోనైన 3 అంకణముల యింటిలో 11/27 భాగం కోర్టువారికిమ్మత్తు రు. 400/- లు.

—ఎస్. సుబ్బరామయ్య,
పిటిషనరు ప్లీడరు.

కావలి డి॥ ము॥ కోర్టులో

E.P. 166 of 65. O.S. 130 of 63
అనంతరాజు కోనంరాజు —వాది.
(1) రామలింగం
పావమ్మ వగైరాలు } —ప్రతివాదులు.

ప్రతివాద్లు తా॥ ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టువారి యెదుట 17-1-66 తేదీన బహిరంగంగా వేలం వేయబోవుచున్నారు. పాటదార్లు హాజరై పాటలు పెట్టుకొనవచ్చును.

— షెడ్యూలు —

అల్లూరు సబ్‌రిజిష్టరులోచేరిన కోవూరు తాలూకా, గోగులపల్లె గ్రామంలో:-

(1) నెం. 26 రు పట్టా దాఖలా కోరు మాగాణి సర్వే నెం. 260-A రు యె 1-15 సెంట్లులో యె 0-90 సెంట్లుకు హద్దులు:- [తూ] పినపాళం రామచంద్రారెడ్డి భూమి [ద] పారుదలకాలువ [ప] రామలింగం అబ్బిరెడ్డిభూమి [ఉ] గుంట. ఈ హద్దుల లోని యె 0-90 సెంట్లు.

—సర్కారుపాట రూ. 3000/- లు.

—కేతిరెడ్డి కోదండరామరెడ్డి,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. 331 of 65. Sc. 20 of 64.
మన్నెం నరసయ్యనాయుడు
—డిక్రీహోల్డరు-వాది.
చేవోలు సుబ్బరామయ్య
—జడ్జిమెంటుడెటర్-ప్రతివాది.

యీ నెంబరు షెడ్యూలు దా ఖా లా స్థిరాస్థిని పై కోర్టువారు 17-1-66 తేదికి వేలమునకు వేసినారు. పాటదారులు వచ్చి పాడుకోవలసినది.

— షెడ్యూలు —

నెల్లూరు డి॥ రి॥ యిలాకా కోవూరు తా॥ రామవరం గ్రామంలో నెం. 43 రు పట్టా దాఖలా కోరుమాగాణి సర్వేనెం. 188/3 రు యె 0-22 టుకు హద్దులు:- [తూ] శివాలయ [ద-ఉ] గుంటవోలు రామకృష్ణయ్యభూమి [ప] పొనకగుంట వెంకారెడ్డి వగైరాల సామినితోపు యిందులోని యె 0-22 లు మాగాణి సర్కారుపాట రూ. 400/- లు.

—టి. రామమూర్తి-అడ్వకేటు.

శివారెడ్డి పద్యాలు

ఇజాష్టర్టు

అవ్‌షర్టు, శేద అమెరికావాళట్టో
వేసుకోండి షోకుజేసుకోండి,
పవ్వరు బానుకోండి ప్రతివాడుజేసేది
అప్పుడేటుప్యాషణ అధునికము!

కన్నుగప్పేటుయింపు కటిసీమ గనిపిస్తే
అవసూతురైతె. అంతమటుకె
మనలోమాట, రోత మగవాడికీవేషం
వనికిరాదు అసలు ప్యాషణ గాదు!

తల్లడిందులాయె తలపాగ ముదుగాయె
పంచెకట్టు కుక్కి మంచమెక్కె
అంతరించిపోయె అంగవస్త్రముకాస్త,
పెరిగె నాగరికము పెద్దమార్పు!

చింత చెట్టు

పంటె నాతవన్ను పలితానికొచ్చింది
చింతచెట్టు యింట్లో చేలోగాదు,
పారెపెట్టినాను పూరంత బందాను
మూడుమూట్లుగోసి ముంద కేడు!

మరిపినానుదాంతో నిరుటాల్నె యెయ్యేడు
అడగసాగినారు అందులొచ్చి
చింతకాయలిన్త చింతపండివ్వండి
పొత్తుకెత్తు పోదు మనరిసాత్తు!

అవృతిష్టి

అర్ధవంటలాయె అతివృష్టిదోషంతో
మునిగిపోయె కొన్ని వరిపొలాలు
కోలుకోడురైతు, కొన్నాళ్లపర్యంతం
లేవలేడు, తగిలె రావుదెబ్బ!

పండితేమిచేలు యెండితేనికేడు?
ప్రజరి మూలబడితె ప్రబలుగాని.
నిజమె కొంతవరకు నీవుచెప్పింది రైతె
అన్నమవసరమ్ము అందరకును.

రాజకీయం

అనమోరిమర్థ్య...అవు అంతటితోనె
కలము బెట్టబాక కదలబాక,
నివ్వబడ్డదెట్లొ నెల్లూరుపట్నంలో
కాలుతుంది తండ్రి! వేలు పెడితె!

కుమ్ముకోండి మీరు కుస్తీలుబట్టండి
తన్నుకోండి దీన్లొ తప్పులేదు.
కంకిపొడవలోళ్ల వంక పోబాకండి
చేరనియ్యకండి చెడ్డపేరు.

కమ్యూనిస్టు యువజనసభ

కమ్యూనిస్టుపార్టి కలరు మార్చేసింది
కుర్రవారు పుట్టుకొత్తసెట్టు
నైటు శేక్సపార్టి మీటింగు జరిపింది
జామువేవు గంగజాతరనుకొ!

ఇండియాప్రధాని గుండెలేపోదంట,
యింగలాండు రజాబ దొంగదంట,
పన్నులెక్కువంట ప్రజ తమ్ము గుర్తైై
ముందుముందు, వెంస్పె మోజమంట!!

ఎత్తిపాడివినాడు ఎర్రజెండాయన్న
అర్ధ్వోకేటు కవిని, అర్థమైంది,
ఎంతటోడుగూడ కింతారుబడితాడు
సుత్తికత్తి గాలిసోకినంత!

వనితావేదిక

వనితావేదికలాటా
అనుమానిముంలేదు విషయమంతా మాదే
కలిపెట్టేసిందెట్లో
మనదమయంతమ్మ పిడొమ్మంతము వుంది!

— —

లోకసంచారి

(3 వ పేజీ తొరవ)

నౌకా కర్మాగారాలలో ఎనిమిది క్రాన్స్ టాడ్‌రకం జలాంతర్గాములను చేశారు. ఇటువంటివి 24 జలచరములు చైనావద్ద వున్నవి. చైనావద్దగల మోటారుగనకోట్ల సంఖ్య గొప్పది. వాటిలో 61 స్థానికంగా తయారైనవి. సోవియట్ డిజైనుగల మైన్ స్వీపర్లనేకంవున్నవి; వాటిలో 38 స్థానికంగా చేయబడినవి. ఈవిధంగా ఆసియాలోకల్లా పెద్ద నౌకాశక్తి చైనావద్ద వున్నది. త్వరగా అది అధికమయ్యే వీలున్నది.

ఈ వివరాలు 'హిమ్మత్' (డిసెంబరు 10) వారపత్రికద్వారా తెలియవచ్చినవి.

అందువలననే ఆసియాలోసీమలుకలిసి ఈ చైనాప్రమాదాన్ని యెదుర్కోడానికి ఏకంకావలెనని మనప్రధాని సూచించెను.

ఇంతకుపూర్వం ఆచార్య రంగా ఇటువంటి హెచ్చరికనే చేసివుండెను.

• • •

చైనాశక్తి మున్ముందు యూరపును భయపెట్టేది కావచ్చుననీ, అందుకు విరుగుడు కావలెననీ అమెరికా విదేశాంగ మంత్రి నాటో రక్షణ శ్రేణి ముఖ్యులకు హెచ్చరికచేసెను. ఇక 24 మాసాలలో అటంబాంబులను దూరానవిసిరే ICBM వాహనాలను కొద్దిగా చైనా తయారుచేస్తుందనీ, 1975 లో అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో నగరంమొదలు జర్మనీలోని బెర్లిన్‌వరకు ఏ నగరాన్నయినా దెబ్బతీయగల ICBM శక్తిని చైనా సంపాదించడం సంభవమనీ ఆయన తెలియజేశాడు. ఈ ప్రమాదాన్ని యెదుర్కోడానికి అందిర్నీ సిద్ధపడవలసిందని కోరినాడు.

మనకుమాత్రం అమెరికన్లుగానీ, రష్యనులుగానీ అటంశక్తిని యుద్ధపర్మకై వృద్ధి చేయవద్దని సలహాలిస్తారు. తమ శక్తితో మనలను రక్షించవలెనని వారి తలంపు.

ఓ సంరక్షకులారా! మేమడిగినంతమేరకు తాము సాయపడితే చాలును. మమ్ములను మేము రక్షించుకునేయత్నం చేసుకోనివ్వండి. దీనికి అడ్డుపడమని మీ ఏజంట్లకు తాకీదులివ్వకండి—దయచేసి!

• • •

మనదేశానికివచ్చిన అమెరికన్ 'రాజ్యసభ' ప్రతినిధివర్గాన్నిగూర్చి గత వారం చదువరులు కొంత తెలుసుకున్నారు. మనదేశ పర్యటన పూర్తిచేసుకుని వారు పాకిస్తాను వెళ్లినారు. వెళ్లేటప్పుడు, ఇంక అయిదు సంవత్సరాలలో వ్యవసాయంలో స్వయం పోషకత్వాన్ని ఇండియా సాధించుకోగలదని తామభిప్రాయపడినట్లు వారు తెలియజేశారు.

అమెరికా అధ్యక్షుడు మనకు ఆహారాన్ని సత్వరమే పంపడానికీ, ఎరువుల రవాణాకూ, చేసిన ఏర్పాటుకు వారు ఆనందించారు. మన ఆతిథి మర్యాదలను మెచ్చుకున్నారు. భారతప్రభుత్వ ధ్యేయములను మునుపటికంటె ఎక్కువగా చక్కగా తెలుసుకుని స్వదేశానికి తిరిగి వెళ్ళుతున్నామని అన్నారు. భారతజీవన ప్రమాణాలు పెరగగలవని వాకాశించారు. భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం వచ్చే సంవత్సరం అమెరికా రాగలదనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

• • •

సుకర్ణోయ పని అపోయింది. యిద్దావ్యకారం అవ్వాకావారె - ఇద్యాకావారె నన్నాడు, మళ్ళీ (జకార్తా ప్రసంగం, డిసెంబర్ 12 ఆర్మీ పట్టభద్రుల సభలో) మతం-సోషలిజం-జాతీయవాదం మూడు వుండవలెనన్నాడు. ఇందుకు ఆర్మీ ఒప్పుకోదు.

ఎందుకు ఒప్పుకోదో 'లింక్' వారపత్రికలో (డిసెంబర్ 12) 24 వ పేజీ మొదలు 26 వ పేజీ వరకువుండే వివరణ చదివితే తెలుస్తుంది. 'లింక్' అభిప్రాయాలు మనకనేక వ్యాయములు రుచించక పోవచ్చును. కాని విస్తారంగా వృత్తాంత సేకరణలో అది అందెవేసినచేయి. ఆ వివరణ సారాంశం: ఇండోనీసియా కమ్యూనిస్టుపార్టీ నాయకుడు తొందరపడి సెప్టెంబరు 30 న విద్రోహాన్ని జరిపించాడు. గెలిస్తే అది విప్లవమైవుండును. ఓడింది గనక కుట్రగా పేర్కొనబడినది. ఏమైనా సరే ఆ సీమలో ఈ పార్టీకి భవిష్యత్తు అంధకారమయమైనది.

ఆ దేశంలో అధికారం చేతికిచిక్కుతుందని ఆ పార్టీ విద్రోహించింది. మన దేశంలో అల్లరిజేసి మన ప్రభుత్వాన్ని తిప్పలు పెట్టడానికి రణదివే అధ్వర్యాన విధ్వంసక చర్యలు జరిగినవి. ఈ పార్టీల భాగ్యరేఖ విచిత్రమైనది. అందరూ చీకట్లో నుంచి వెలుగులోకిపోతే, వెలుగులోనుంచి వీరు చీకట్లోకి జొరబడిపోతారు.

ఇండోనీసియాలో రూపాయమూల్యం కూడా వరుగులుతీసింది. ఆ గందరగోళంలోనుంచి బయటపడేటప్పటికి కొంత సమయం పడుతుంది.

• • •

ఆ వైపున మన మిత్రుడైన నాజర్ సంకటంలో పడినాడు. అమెరికాతో ఈతడు సర్దుబాటుకు సిద్ధమవుతున్నాడని చదువరులిదివరకే తెలుసుకుని వున్నారు.

అంతరంగికంగాకూడా ఈతడు బాధలు కొన్ని భరించక తప్పడంలేదు. తన రాజ్యానికి సవాలుగా ముస్లిం-అతివాద శక్తులు కొన్నీ, కమ్యూనిస్టుశక్తులుకొన్నీ, మరి యితరశక్తులు కొన్నీ నిరంతరం కుట్రలు పన్నుతూనేవున్నవి.

చైనా భావపుశక్తులు కొన్ని ఈ తజ్జీ చంపయత్నించినవని లోగా విన్నాం. రష్యా భావపుశక్తులు కొన్నికూడా అందుకు దిగినవని తెలిసింది. అట్టి 'అరబ్ కమ్యూనిస్టు పార్టీ, నామధారియైన వక్షంలోని 11మంది కుట్రదారులతో తనకేమీ సంబంధంలేదని రష్యా పల్కింది.

'ఈజిప్టు పీపిల్సు రిపబ్లిక్' స్థాపనకై అధికారాన్ని వశపరచుకోడానికి పై 11 గురు కుట్రపన్నినట్లు కోర్టులో ఆరోపింపబడినది. ఒక కార్మిక నాయకుడు, వకీల్, ఈ గుంపుకు నాయకుడని ఆరోపణ పత్రంలో వున్నది.

• • •

ప్రపంచవేదికపై అమెరికన్లు, రష్యనులు మధ్య-మధ్య పాత అలవాటుకొలదీ ఒకరొక్కరు బూతులాడుకుంటూ వుంటారు. డిసెంబర్ 12 న, ఐరాసలో జరిగిన యిట్టి ప్రదర్శనవర్ణన వింటారా?

ఫెడరెంకో (రష్యా): బహిరంగంగా, పెనుభూతంవలె అమెరికా ఇతర రాజ్యాలలో జోక్యం కల్పించుకున్నందువల్ల ముఖ్యంగా అంతర్జాతీయ సంబంధాలలో సంఘర్షణ తీవ్రమైనది.

గోల్డుబర్గ్ (అమెరికా): విమోచనం అనేపేరిట రష్యా యితర దేశాలలో కల్పించుకునిచేసే వచ్చిమోసాన్ని ఎవరూ నమ్మరాదు. ఈ మాటక్కిని మే మెరుగుదుము. ఇతర దేశాలలో సోవియట్ జోక్యం ప్రపంచ శాంతికి భంగకరం. దీనిని ఖండించవలసిందే!

• • •

జెమిని ఆరు, జెమిని ఏడు అంతరిక్షాన కలుసుకుని ప్రమాణీకులతోసహా భద్రంగా క్రిందికి దిగినవి. అమెరికన్ల ఈ అద్భుత చర్యను రష్యన్లు ప్రశంసించారు.

ఈ విధంగా పోటీలు పడండి అమెరికన్లూ, రష్యన్లూ! అంతా సంతోషిస్తారు. బూతుల పంచాంగం కట్టిపెట్టండి.

ఈ సందర్భంలో మన రష్యా సోదరులకు, వారి వంటి మాగధులకు ఒక చిన్న మాట. రష్యన్ల అంతరిక్షపు అద్భుతాలకు అక్కడి సోషలిజం కారణమన్నారుగదా, అమెరికన్ల అద్భుతాలకు అక్కడి ఆర్థికవిధానం కారణమని అంగీకరిస్తారా? ఇకనైనా, పిచ్చివాదాలు మానండి.

విజ్ఞానులకు ఉభయరాజ్యాలు మరింత స్వేచ్ఛనివ్వండి. లోక రక్షణా నికి తోడ్పడండి.

• • •

ఐరాసలో టిబెట్‌ప్రజలపక్షాన మన ప్రతినిధి వాదించడం ముదావహం. ఎన్నాళ్లకెన్నాళ్లకు మనం మేల్కొన్నాము.

15 సంవత్సరాలక్రితం ఈసమస్య ఆ వేదికపైవస్తే, అజెండాలో అది వద్దన్నాము. మళ్ళీ 1959 లో వస్తే, సానుభూతి ప్రకటించాము. 1961 లో వస్తే చర్చలో పాల్గొన్నాము.

1962 లో అనుభవించాం ఫలితం. ఇప్పుడు మనప్రతినిధి టిబెట్‌లో చైనా జరిపే అన్యాయకాండను ఖండించారు.

ఇప్పటికీ టిబెట్ జోలికి మనం పోరాదనే దేశభక్తులు మనదేశంలో లేకపోలేదని చదువరులు గుర్తింతురుగాక!

• • •

రోడిసియాలో బ్రిటిష్ మందగమనాన్ని ఆక్షేపిస్తూ, ఘనా-గినీ-మాలీ-టాంజానియారాజ్యాలు బ్రిటన్‌తో దౌత్య బంధాలను త్రెంచుకున్నవి.

ఐరాసలో రోడిసియాసమస్య చర్చకు వచ్చినప్పుడల్లా ఆఫ్రికారాజ్యాల ఆగ్రహం ప్రదర్శింపబడినది.

• • •

ఈవంకన్తులు వ్యాప్తూవుండగా, ఉత్తర వియత్నాంనుంచి రాజీ సంప్రదింపులకై సంకేతం ఐరాస అధ్యక్షునిద్వారా అందినదని వినికిడి. అమెరికా అధ్యక్షుని వలెనే శాంతికోసం ఎక్కడికైనా ఎప్పుడైనా వస్తానని ఉ-వియత్నాం అధిపతి ప్రకటించాడు.

క్యూబాలోని కాస్ట్రోవలె ఈ అధిపతి హో-షి-మిన్ ప్రథమంలో జాతీయవాది. పాశ్చాత్యుల కిదివరలో ఎవరైనా జ్ఞానభిక్ష పెట్టివుంటే, ప్రఖ్యాతిగన్న మన నెహ్రూవలె, లేదా మార్షల్ టిటోవలె వీరు అలీన విధానావలంబకులై ప్రపంచానికి శాంతిని, మూడవమార్గాన్నీ చూపివుండేవారు.

ఇప్పటికైనా స్వతంత్ర ప్రవృత్తిగల వారిని ఆదరించడం పాశ్చాత్యప్రపంచం నేర్చుకుంటే పరిస్థితి ఆశాజనకమవుతుంది.

కాని, నెహ్రూవంటి సామ్యాతిసామ్యమైన రాజకీయవాదిని క్రమంగా ఆదరించలేనివారు ఇతరులను ఆదరించగలరా? ఆదరించవలెననే మాఆసక్తి. అనుభవం, గొప్ప ఉపాధ్యాయుడు గదా! చూదాం, వర్యవసానం. — —

టెండరు నోటీసు

(1) వేనాడు గ్రామ పంచాయతి కార్యాలయ భవననిర్మాణంకొరకు టెండరు.
(2) ఎస్టిమేటు విలువ రు. 5000/- లు.
(3) సెక్యూరిటీ డిపాజిట్టు రు. 125/- లు.
(4) టెండరు ఫారం ఖరీదు రు. 5/- లు.
(5) సేల్ టాక్సు రు. 0—10 పైసలు.
(6) 31-12-65 తేదికి సీలువేసిన కవరు చేరవలెను. సీలువేసిన కవరులు మీ సమక్షములోనే సర్పంచ్ ఓపను చేయగలరు.

యితర వివరములు ఆఫీసుకు వచ్చి కనుగొనవలెను.

కె. రాము మొదలి,
సర్పంచ్ - వేనాడు. సూళ్లూరుపేట తా॥



(5 వ పేజీ తరువాయి)

ముద్దయి బోనస్‌కాని, డివిడెండుకాని సభ్యులకు చెల్లించలేదని, 40వనెల వాయిదా నడుస్తున్న సమయంలో ముద్దయి సభ్యత్వరుసుం వసూలుచేయడం మానివేశాడని, అడిగితే తప్పించుక తిరుగుతుండినాడని; ఇది నమ్మకద్రోహంక్రిందకు వస్తుందని; ముద్దయిని విచారించి, న్యాయం చేకూర్చవలసిందని కోర్టును ప్రార్థిస్తూ, పిటీషను దాఖలు చేయబడింది.

ఇందులో సాక్షులుగా అడ్వకేట్లు, కాలేజి లెక్చరర్లు, డాక్టర్లు మొత్తం 11 మంది సాక్షులపేర్లు వుదహరించబడినవి.

ఈ కేసు విచారణ యింకా ప్రారంభం కాలేదు. —ఓ. వి.

బలిజపాళెం అమానుషం

కనిగిరితాలూకా బలిజపాళెంలో ఒక వడమూరేళ్ల నిండుచూలాలైన యువతిని, ఇద్దరు సోదరులు అడ్డగించి, తిట్టి, కొట్టి, చెడిపి స్పృహతప్పిన స్థితిలో వదలి వెళ్ళిపోయారని; ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నదని; వారు పేదవాళ్ళు కాబట్టి, గ్రామపెద్దలకు చెప్పగా, వారు ఆ సోదరులను పిలిపించి మందలించారని; ఇలాంటి అమానుష కృత్యం యెక్కడా జరిగివుండదని ఒకరు వ్రాస్తున్నారు.

ఇది నిజమా? పోలీస్‌కాని, సమితి అధ్యక్షుడుకాని విచారించరా?

వాకాడు జరిమానా

వాకాడు కరణం నెల్లూరు పిచ్చయ్య నాయుడుగారిని 19-2-65 తేదీ తాసిల్దారు సమక్షంలో దుర్భాషలాడి కొట్టబోయాడని, ఆ గ్రామవాసి శ్రీ నన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డిగారిమీద తేబడిన అభియోగాన్ని గూడూరు జుడిషియల్ సెకండు క్లాసు మేజిస్ట్రేటు శ్రీ మహమ్మద్ ఖాసిం గారు విచారించి, శ్రీనివాసులురెడ్డికి 25 రూపాయల జరిమానా కాని లేక నాలుగు వారాల శిక్షగాని విధిస్తూ గత 30 తేదీ తీర్పుచెప్పారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి అదే సందర్భంలో వాకాడు మునసబు శ్రీ నేదురుమల్లి పద్మనాభరెడ్డి, కరణం శ్రీ పిచ్చయ్య నాయుడుమీద తనను కొట్టబోయినారని తెచ్చిన అభియోగాన్నికూడా విచారించి, నేరం రుజువుకాలేదని త్రోసివేస్తూ తీర్పు చెప్పారు.

పై కేసులలో కరణం, మునసబుల పక్షంగా శ్రీ ఎం.వి. సుబ్బారావు, పి. సి. రెడ్డి, పి. ఎజా. మదన్‌మోహన్‌గారలు; శ్రీనివాసులురెడ్డి పక్షంగా శ్రీ మొగిలి శిలామోహన్ వాదించారు.

—మా. గూ. వి.

అల్లూరు ఆశ్రమం

అల్లూరు బ్రహ్మానందాశ్రమంలో యిటీవల జరిగిన 'గీతాజయంతి' సభలలో నెల్లూరు సంస్కృతపాఠశాలోపాధ్యాయులు శ్రీ సి. శ్రీనివాసులు, నేలటూరు కృష్ణమాచార్యులు గీతనుగూర్చి చక్కగా వుపన్యసించారు. మొదట ఆశ్రమవాసి శ్రీ ఆదిశేషారెడ్డి పరిచయోపన్యాసం గావించారు. శ్రీనివాసులుగారు మాట్లాడుతూ నాటి మహాభారతయుద్ధంలాగే నేటి భారత-పాక్ యుద్ధం 18 రోజులు జరిగిందన్నారు. సభానంతరం ఆశ్రమ శ్రేయోభిలాషి శ్రీ కాశింసాహెబుగారు పండితులను ఘనంగా సన్మానించారు. —ఓ. వి.

పొదిలి ఎరువులు

సమితి ఎరువుల పంపకాన్నిగూర్చి శ్రీ ఎస్. కాశిరెడ్డిగారు ఒకవార్త వ్రాశారు. దాని సారాంశం ఇది: ఎరువుల పంపకం సహకార సంఘాలద్వారా జరగలేదు. సమితి అధ్యక్షుడే స్వయంగా పంపకం చేశారు. వారైనా న్యాయంగా చేసివుంటే సంతోషమే. ఎంతో దూరాన్నుండి వి. ఎల్. డబ్ల్యు.ల చీటీలు తెచ్చినవారికి ఎరువులు లేవన్నారు. వారిముందే, అధ్యక్షుడు చెప్పినవారికి యిచ్చారు. ఈ అన్యాయాన్ని చూచినవారికి ఎట్లా వుంటుందో ఆలోచించండి!- ఇదీ అందులోని సంగతి.

ఎరువుల విషయం ప్రతిచోటా యిట్లనే జరిగింది. ఈ పంపకాన్ని క్రమబద్ధం చేసే నాథుడు కనపడడంలేదు.

వరికుంటపాడు హైస్కూలు

అసిస్టెంట్ తెలుగు పండితుడుగా శ్రీ లక్ష్మీనరసింహం, సెకండరీగ్రేడు అసిస్టెంటుగా శ్రీ ఆకిలి వెంకటరావు వుంటున్నారు. వీరికి యితర పనులు, బాధ్యతలు బోలెడుండి, స్కూలుకు హాజరగుటకే వ్యవధివుండదు. హెడ్మాస్టరుగారు వారినేమీ అడుగలేరు. ఇక జరగడం ఎట్లా? జిల్లాపరిషత్తు అయినా ఆలోచిస్తే బాగుంటుందని మనవి. —గ్రామస్థుడు.

వరికొండ పేరెంట్సు సభ

సంస్కృతోన్నత పాఠశాల తల్లిదండ్రుల తృతీయ సమావేశం యిటీవల శ్రీ ఆనం భక్తవత్సలురెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. జి. వ. డిప్యూటీ సెక్రెటరీ శ్రీ సి. చంద్రశేఖరం విద్యార్థిపాలను, శ్రీ నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి రేడియోను స్విచ్ ఆన్‌చేశారు.

హెడ్మాష్టరు శ్రీ ఎం. రామరెడ్డిగారు నివేదిక చదువుతూ, పాఠశాల దాతలందరికీ కృతజ్ఞతాభివందనాలు తెల్పుతూ; శ్రీ కోడూరు కోటారెడ్డిగారి ఔదార్యం వున్నత పాఠశాల రూపంలో సాక్షాత్కరిస్తున్నందుకు ప్రత్యేకంగా హర్షాన్ని ప్రకటించారు. శ్రీ నరసింహఅయ్యంగార్ వుపాధ్యాయుల కష్టసుఖాలను నివేదిస్తూ; వుపాధ్యాయులకు సరైన గృహవసతి లేనందున వారు అవస్థపడుటేగాక, పిల్లలకు సరిగా విద్యాబోధ జరపలేక పోతున్నారని, ఉపాధ్యాయుల సౌకర్యాలపట్ల గ్రామస్థులు శ్రద్ధ వహించాలని విజ్ఞప్తిచేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం ఒక్కపూట భోజనం మానివేసేదీక్షను శ్రీ ఎం. మస్తాన్‌రెడ్డిగారు చదివి వినిపించారు. పేరెంట్సు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వి. సిద్ధులయ్య మాట్లాడుతూ పాఠశాలకు; ఉపాధ్యాయులకు తగిన గృహవసతి కల్పించడం సంఘ కర్తవ్యమని నుడివారు. చంద్రశేఖరం, హరిశ్చంద్రారెడ్డి, భక్తవత్సలురెడ్డిగారలుకూడా ప్రసంగించారు.

—ఓ. వి.

లింగసముద్రం సంఘం

శ్రీ వి. రామమూర్తి అధ్యక్షతన జరిగిన యంగ్‌మెన్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ సర్వసభ్య సమావేశంలో ఎ. హెచ్. బాబురావు అధ్యక్షుడుగ, ఎ. బలరామరెడ్డి వుపాధ్యక్షుడుగ, కె. వెంకటేశ్వరరావు కార్యదర్శిగ ఎన్నుకోబడినారు. 'బాల నాగమ్మ' నాటక ప్రదర్శనం, వలంటీర్లకు తేనీటివిందు జరిగినవి. కార్యదర్శి సంఘ కార్యకలాపాలను సమీక్షించి, భవిష్యత్ ఆలోచనలను వివరించారు. ఈ సంఘానికి సమితి సహాయంతో రూ 200 ల క్రీడాపరికరాలు కొనబడినవి. —ఓ. వి.

బుచ్చి లెక్కలక్లబ్

బుచ్చి జి. వ. హైస్కూలు 'మాథమాటిక్స్ క్లబ్' ఆహ్వానాన్ని పురస్కరించుకొని నెల్లూరు ట్రయినింగ్ కాలేజి అధ్యాపకులు శ్రీ ఆర్. సత్యనారాయణమూర్తి 'గణితశాస్త్రము-కొన్ని సమస్యలు' అనే విషయంపై వుపన్యసించారు. "పైథాగరస్ సిద్ధాంతం, వర్గమూలము, ప్రోగ్రెషన్స్" మొదలైన అంశాలపై హృద్యంగా చర్చించారు. శ్రీ వి. రాజగోపాలరావు అధ్యక్షించగా 12 తరగతి విద్యార్థి క్లబ్ కార్యదర్శి ఎ. సాయిశంకరం వందనసమర్పణ చేశారు. —ఓ. వి.

కూనిరాగాలు

(5 వ పేజీ తరువాయి)

లని జనంమీదకు ఆహ్వానపత్రాలువదిలితే, దానికితగిన వస్త్రసిద్ధి రాలేదే అనికూడా వాపోవాల్నా?

మీదృష్టిలో సాంస్కృతికాలు అంటే ఒక్క సినిమావాళ్ళేనా సోదరా? ఇంతకు ముందు యీ బాపతు సందర్భాల్లో విశ్వవిద్యాలయాలనుంచి అధ్యాపకులను, విద్యావేత్తలను పిలుస్తుండే రివాజులుండేవి. ఇప్పుడు అవికూడా అమాంతం అదృశ్యమైనాయే. నానాటికీ తీసికట్టు నాగంబొట్టు అన్నట్లుగా తయారవుతున్నదే మీ వ్యవహారం?

ఎన్నన్నా ఏదో మాకు చదువుచెప్పిన కాలేజిగదా అనే కనీసగౌరవం నానాటికీ తరిగిపోవల్సి వస్తున్నదికదయ్యా? పోనీ గుణాత్మకంగా లేకపోయినా సంఖ్యాత్మకంగానైనా వున్నదా అంటే అదికూడా కరవవుతున్నట్లున్నదే. ఎప్పుడూ రెండు డజన్లదాకావుండే నాటికలు యీ సంవత్సరం కేవలం అరడజనుకు దిగాయే! అదీకాకుండా యీ మాత్రం మూడురోజులు ముక్కుమూసుకొని భరించే వోపికకూడా మీలో తగ్గిపోతున్నదా? పెద్దలను పిలిచి వుపన్యాసాలేర్పాటుచేయడం, వాళ్లముందరే వారిరోజు టపాసాలు కాల్చడం, మరురోజు ఆడపిల్లలమీద రబ్బరు పాములు విసిరేయడం-యీ బాపతు అల్లరి చిల్లరి పనులన్నీ విచ్చలవిడిగా జరిగిపోతుంటే కాలేజి నిర్వాహకులు యేమీచేయలేని నిస్సహాయ నీచస్థితిలో పడిపోతుంటే మీకాలేజిని గురించి మమ్మల్నేం వ్రాయమంటారు చెప్పండి?-అని అన్నాము.

ఆ అబ్బాయి కాస్త తెలివైనవాడు గనుక ఇక మారుమాట్లాడక వెళ్లిపోయాడు. ఇదీసంగతి!

* * *

ఇదిట్లావుంటే జిల్లాలో ఆహార రాజకీయాలు విచిత్రంగా వుంటున్నాయి. ముందు లెవీ అన్నారు, ఫుడ్‌కార్పొరేషన్ అన్నారు. ముందు కంట్రోలు ధర కిలో బియ్యం 76 పైసలన్నారు, ఇప్పుడు 85 పైసలంటున్నారు. ముందు 76 పైసలకు ఒక్క పైసా కెక్కువకు అమ్మితే కేసులు పెట్టి శిక్షలు విధిస్తుండేవారు, ఇప్పుడు ప్లేటు ఫిరాయించి 85 పైసలకు ఒక్క పైసాకు తక్కువకమ్మితే శిక్షలు విధిస్తామంటున్నారు. ఏమిటీ గొడవలంతా? ఏమిటీ సమన్వయరాహిత్యం! రానురాను ఆహార ధాన్యాల విషయంలో మన విధానం అధ్వాన్నం చతుర్థ్యం అన్నట్లుగా వుంటున్నది.

ఇదిగాక అచ్చం 'స్థానిక రాజకీయాల'తో ముడిపడిపోయిన వొకటి రెండు ఆహార సంబంధ విషయాలుచెప్పి ముగిస్తాను. కోవూరు తాలూకా అల్లూరులో వొక సహకార రైసుమిల్లు వుంది. జిల్లాలోని మొదటి సహకార రైసుమిల్లు. బాగానే పనిచేస్తున్న మిల్లుయిది. ఇప్పుడు మిల్లర్లు ఎవరంటే వారు నేరుగా ధాన్యాన్ని సేకరించకూడదనే రూలుంది గనుక ఫుడ్‌కార్పొరేషన్ వారే ఏజంట్లను, దళారులను నియమిస్తున్నారు. బాగనేవుంది. కాని యీ ఏజంట్ల నియామకంలో అది అనుసరించే కొలతబద్దలేమిటి? అంటే ఆ భగవంతుడికే తెలియాలంటున్నారు విషయజ్ఞులు. ముందు టెండర్లు పిల్చారు, మళ్ళీ రీటెండర్లన్నారు. టెండర్లు వెయ్యకపోయినా కొందరినిపిల్చి నియమించారు, మరికొందరువేసినా వల్లకాదన్నారు. ఏమైనా అల్లూరిది సహకార మిల్లుగనుక, అదీ కొంచెం బాగానడుస్తున్న మిల్లుగనుక సహజంగా యీ అల్లూరు సహకార మిల్లును ఫుడ్‌కార్పొరేషన్‌వారు ఏజంటుగా నియమించాల్సి వుంటుందనేది మొదటి తలకాయ వున్న ప్రతివొక్కరూ అనుకోవల్సినమాట!

కాని, ఏమి రాజకీయాలడ్డువచ్చాయో, యింతదాక యీ అల్లూరు సహకార రైసు మిల్లుమాత్రం ఏజంటుగా నియమింపబడలేదు. ఏమిటయ్యాకథ అంటే అది అంతే నంటున్నారు తత్వం బంధీకులు. ఈ సోషలిస్టిక్ పాటర్న్ ఆఫ్ సొసైటీ నినాదాల రోజుల్లో జిల్లాలో చాలకాలంగా వుంటున్న అల్లూరు సహకార మిల్లుకు ఆ మాత్రం కనీస పరిగణనైనా చూపకపోవడం యేమంటారు? తప్పుఎక్కడుంటారు? ఎక్కడైతే ఏమిగాని అల్లూరు సహకారమిల్లు సోదరులు తమకు జరిగిన యీ పట్టపగలు ఘోరఅన్యాయాన్ని గురించి నానా రచ్చ చేస్తున్నారు. ఢిల్లీదాకా వెళ్లాలని చూస్తున్నారు. సహకార మిల్లులనడం యేమిటి? ప్రభుత్వధనం వాటిల్లో ధారాళంగా పెట్టడమేమిటి? తిరా ప్రభుత్వంయిచ్చే కనీస పనులుకూడా దానికి ముట్టనీయకుండా బంద్ చేయడమేమిటి? ఇది మూల విధానాలకే గొడ్డలిపెట్టుకాదా? అని ఢిల్లీదాక అంటే కేంద్ర సహకారమంత్రి శ్రీ డే, ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, అదీ కాకుంటే శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి దగ్గరకువెళ్ళి తాడోపేడో తేల్చుకోవాలని చూస్తున్నారట. ఇది ఎట్లా పరిణమిస్తుందో, ఎక్కడకు దారితీస్తుందో చూద్దాం.

రెండు మూడునెల్లక్రితం గుట్టు చప్పుడుగా గప్‌చిప్‌గా జరిగిపోయిన యీ ఆహార ధాన్యాల ఎగుమతి విషయం మీదాకా వచ్చిందా! రాలేదని మాకుతెల్సు. అందుకే మూడు ముక్కల్లో చెప్పేస్తున్నాను. జిల్లా నుంచి బయటకెక్కడకూ, ప్రత్యేకించి యితర రాష్ట్రప్రాంతాలకు, ప్రదేశాలకు ఆహారధాన్యాలు వెళ్లడానికి లేదని నానా విధములైన రూల్సు, నిబంధనలూ యేర్పరచారు. మంత్రులు, అధికారులు అట్లనే ఆహారధాన్యాలను దొంగరవాణా చేయ దానికిలేదు, అలాచేస్తే కాల్చేస్తాం- అని వుపన్యాసాలు ధంచేస్తున్నారు. కాని నెల్లూరులోని వొకవ్యాపారి లారీలో 400 బస్తాల సజ్జలను ఇతర రాష్ట్రప్రాంతాలకు "పర్మిట్" మీద పంపేసుకొన్నాడు, జిల్లాలో సజ్జలకిప్పుడంతగా డిమాండ్ లేదని ప్రభుత్వాన్ని మాయచేసి! అసలు సంగతేమిటయ్యా అంటే మన ప్రాంతాల్లో సజ్జలు పుట్టి 500 రూపాయలైతే అప్రాంతాల్లో వెయ్యి రూపాయలట! చూశారా ఎంతలాభమో ఆ వ్యాపారికి! ఇదిచూసి ఇంకొకాయన మళ్ళీ "పర్మిట్"కు అప్లయి చేశాడట. ఆయనకు చాటుగా పర్మిట్ యిచ్చారో లేదోమాత్రం మాకు తెలియదుసుమండీ! ఇట్లావున్నది జిల్లా ఆహార రాజకీయం!

ఒంగోలు

(5 వ పేజీ తరువాయి)

ఈ కేసులో ముద్దయిలపక్షంగా శ్రీయుతులు అనంతబొట్ల రాఘవయ్య, సి. శ్రీనివాసులు (పి. పి. నెల్లూరు), కరవది పట్టాభిరామయ్య, కె. సంజీవరావుగారలు వాదించారు.

బ్లాక్‌మార్కెట్

కాపీస్టాంపులు కొరతకారణంగా, బ్లాక్‌మార్కెట్ ప్రారంభమైంది. 35 పైసలు అమ్మవలసిన స్టాంపు 40 పైసలకు అమ్ముతున్నారు. నిర్భయంగా, అవిచ్ఛిన్నంగా సాగుతున్న ఈ దోపిడిని అరికట్టడం అవసరం.

తాలూకాలో వర్షం

తాలూకాలో చాలచోట్ల మోస్తరైనవర్షం పడింది. పొగాకురైతులకు చాల సంతోషం కలిగింది. ఇది సంపూర్ణమైన వర్షంకాదు. ఒంగోలుకు వుత్తరంగా మెట్టపైర్లు వేసుకొనుటకు సరిపడు వర్షంపడి. పొగాకు జొన్న సాగుకు అనుకూలం. కాని దీనివల్ల నీటియెద్దడి పూర్తిగా తొలగుతుందని చెప్పలేము. ఒంగోలుకు దక్షిణంగామాత్రం మంచివర్షం. ఈ వర్షంతో కరువుపరిస్థితి సమసిపోయినట్లే భావించవచ్చు.

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 10-00

6 నెలలకు ,, 6-00

అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

యాలం నోటీసు

* * *

శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి, కోటారెడ్డిగార్లు చెల్లించవలసిన ఇనాం కంటాక్టు బాకీలకుగాను వారితాలూకు ఈ క్రింది స్థిరదరాస్తులు 6-1-66 తేదిన పగలు 11 గం॥కు గూడూరు తాలూకాకచ్చేరి ఆవరణంలో శ్రీ నెల్లూరు ఇనాంకంటాక్టు స్పెషల్ డిప్యూటీ తహశీల్దారువారివల్ల బహిరంగ యాలము వేయబడును. కొనదలచుకొన్నవారు ఆరోజుహాజరై పాటలో పాల్గొనవచ్చును. యాలం షరతులు స్పెషల్ డిప్యూటీ తహశీల్దారువారివల్ల తెలుసుకొనవచ్చును.

ఆస్తి వివరము:-

(1) మీనాక్షీసుందరం మైకామైన్ (ప్రై) లిమిటెడ్, మద్రాసు కంపెనీలోని 235 షేర్లు (ఒక్కొక్క షేరు వెల రూ. 1000/- లు.)

(2) నెల్లూరుజిల్లా, గూడూరు తా॥ గూడూరు గ్రామ నె 4 రు పట్టా దాఖలా సర్వే నె. 593/1 రు లోని య 2-42 టు లోని య 0-40 టు మెట్టభూమి.

(3) నెల్లూరుజిల్లా, గూడూరు తా॥ చెన్నూరు గ్రామం నెం. 525 రు. నె. 401 రు పట్టా దాఖలా సర్వే నెం. 524-1, 524-2, 525 ర్లలోని య 2-54 టు మాగాణి య 1-16¼ టు మెట్టభూమి.

(4) నెల్లూరుజిల్లా, నెల్లూరు తా॥ మనుబోలు గ్రామం నె. 889 రు పట్టా దాఖలా సర్వే నెం. 533-1, 535, 557 ర్లలోని య 54-87 టు మెట్టభూమి.

(5) నెల్లూరుజిల్లా, నెల్లూరు తా॥ కొమరిక గ్రామ నె. 116, 17 రు పట్టాదాఖలా సర్వే నె. 279 రు లోని య 0-41 టు మాగాణి, సర్వే నె. 13/A-1 రులోని య 0-60 సెంట్లు మెట్టభూమి

యన్. యానాదయ్య,
స్పెషల్ డిప్యూటీ తహశీల్దారు,
(ఇనాంకంటాక్టు), నెల్లూరు.

పెనుకొండ డి॥ ము॥ కోర్టులో

Sc. No. 584 of 1964.

E. P. No. 141 of 1965.

కె. ఎజా. అశ్వర్థనారాయణ శెట్టి - హిందూపురం —వాది.

సి. హనుమంతయ్య, సూగూరు, నృద్దవల్లి —ప్రతివాది.

ఈ నెంబరులోని ప్రతివాది బాపతు షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టుయెదుట 4-1-1966 తేదిన వేలము వేయబడును అని ఇందువల్ల అందరికీ తెలుపడమైనది.

షెడ్యూలు:- అనంతపురం డి. డి. హిందూపురం సబ్ డి. కు చేరిన హిందూపురం పొలంలో సూగూరు నృద్దవల్లివద్దగల ఆస్తి:- స. కుష్కి 330-2 1-14 0-44 పూరా

షరా:- 26-6-54 తేదిన Govt. వారికి రు. 500/- లకుగల తకావిబాకీ. 18-10-55 తేదిన నర్జల్లి కో.అప. సొసైటీవారికి రు. 400/- లకుగల మూపుదాయకం బాకీ కున్నూ 3-1-58 తేదిన రు. 1000/- లకున్నూ 21-9-61 తేదిన రు. 1000 కున్నూ 26-9-61 తేదిన రు. 1000 కున్నూ నర్జవల్లి కో. అ. సొసైటీ వారికిగల మూపుదాయకము బాకీ కున్నూ 30-4-64 తేదిన రామలింగప్ప పేర గల రు. 1500/- లు మూపుదాయకము బాకీకి లోబడి యాలము వేయబడును.

—కె. జి. వెంక(ట్రావు) - ప్లీడరు.

★★ రాష్ట్రరాజకీయాలు ★★

(మొదటి పేజీకొనవ)

వ్యక్తిగత సంబంధాలు, కసినం వరవ్వరం మాట్లాడుకొనడంకూడాలేని సహచరులతో ప్రధాని శాస్త్రి ప్రధానమంత్రిగా తమ బాధ్యతలను నిర్వర్తించవలసివస్తున్నదని, ఇది పరిపాలనా నిర్వహణలో ఎన్నో లోపాలకు కారణమవుతున్నదని విమర్శించాడు.

సంజీవరెడ్డిగారు, ఈ మాసాంతంలో హైదరాబాదువచ్చి రెండురోజులు ఉండి వెళ్ళారు. ఆరెండురోజుల్లో వీరికి ఇక్కడ ఎలాంటి ఏహారంగమైన ఎంగేజిమెంట్సూ లేవు. ఢిల్లీనుంచి వచ్చారు. ఢిల్లీకి వెళ్ళారు. మొదటిరోజున, -అనాడు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి సూర్యాపేట కాంవుకు వెళ్ళారు-సంజీవరెడ్డిగారు, వీ. సి, రామచంద్రారెడ్డిగార్లతో ఏకాంతంగా లోజనం జేశారు. ఇవ్వడు మళ్ళీ శ్రీకాకుళంజిల్లా పర్యటనకై వచ్చారు. వీ. సి. ఆయనతో వున్నారు. ఆరోగ్యం బాగాలేదని ముఖ్యమంత్రి తిరిగి రాజధానికి వచ్చేశారు.

బ్రహ్మానందరెడ్డిగారిఎన్నికపై కేసులో హైకోర్టుకూడా అయనకనుకూలంగా తీర్పు చెప్పింది. ఈ తీర్పు మరోవిధంగావుండి వుంటే, భారతప్రధాని కాదగిన మహానాయకుడని వున్నత్తూరుతున్న తన అనుచరులందరికీ ఆశాభంగంకలిగింది, సంజీవరెడ్డిగారు రాష్ట్రరాజధానివచ్చి మళ్ళీ 'గ్రీడ్యాండ్స్'ను బహుశా అలంకరించేవారు.

జాగర్లమూడి చంద్రమౌళిగారివక్షం ధిక్కారమును కొట్టివేస్తూ ఎలెక్షన్ట్రిబ్యునల్ తీర్పుచెప్పినవాడే బ్రహ్మానందరెడ్డి రాజకీయపరిస్థితిలో మార్పువచ్చింది.

ఢిల్లీనుంది హైదరాబాదు వచ్చివేయ దలచుకున్న సంజీవరెడ్డిగారికి దారిపొడుగునా సుగమంగా కనిపించకపోవడంలో ఆశ్చర్యంలేదు. 1962 లో సంజీవరెడ్డిగారు మళ్ళీ రాష్ట్రముఖ్యమంత్రి కాగలగడంలో వీ. సి. – తిమ్మారెడ్డిగార్ల ప్రధానపాత్ర అందరికీ, ముఖ్యంగా సంజీవరెడ్డిగారికి బాగాతెల్సిందే. పరిద్ధరూ పట్టుదలకల వ్యక్తులేకాని, ఒకసారి పార్టీనాయకుని అభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రవర్తించి అపకీర్తిని, పదవీరాహిత్యాన్నిపొందిన వీ. సి, మళ్ళీ అలాంటి 'తిరుగుబాటు'కు పూనుకొనడని సంజీవరెడ్డిగారికితెలుసు. అది వాస్తవం కూడా. దానికితోడు, అయన వయసు కూడా ముదురుతున్నది. కాని తిమ్మారెడ్డి పదవీకాంక్ష అపారమనీ, ముఖాలుకొట్టే విద్యలో అయన అరిశేరినవాడని కూడా సంజీవరెడ్డిగారికి తెలుసు. అందుకే తిమ్మారెడ్డిని మంత్రిగా బ్రహ్మానందరెడ్డిగారు తీసుకొనడానికి సంజీవరెడ్డి అంగీకరించలేదు అయన్ను పి. సి. సి అధ్యక్షుడుగా చేసి తన అదుపులో వుంచాడానుకుని వుంటారు.

రాజకీయదాతుర్యంలో యెవరికీ తీసిలోని బ్రహ్మానందరెడ్డిగారికి, హెచ్చుతున్న వీ. సి. – మూకల రామచంద్రారెడ్డి బలం పరిణామమెట్లా వుంటుందో వూహాతీతమైనదికాదు. నెల్లూరుజిల్లాలో వంచాయతి రాజ్యసభ, రైతుకాంగ్రెస్‌నభపేర తిమ్మారెడ్డిగారు వీ సి. కి వ్యతిరేకంగా ప్రారంభించినవుద్యమం; చిత్తూరుజిల్లా రాజకీయనభలో ఐలరామరెడ్డిగారికి వ్యతిరేకంగా, బహిరంగంగా, సంజీవరెడ్డిగారి ప్రత్యక్షంలో చేయించిన గలభా, అల్లరి ముఖ్యమంత్రిగారికేమాత్రం తెలియకుండా జరగడానికి వీల్లేదు. 'వీ. సి.' ని బలహీనపరచడం సంజీవరెడ్డిగారిక్కూడా అంగీకారయోగ్యమే. అందుకే చెంచురామానాయుడుగారికి మంత్రివదవి లభించింది. మొత్తం జిల్లాలో రాజకీయంగా విప్లవాత్మక వాతావరణం వచ్చిన మాట్ను అందరికీ తెలిసిందే. అయన మంత్రివదవి స్వీకరించిన మొదటిరోజుల్లో విశేషచర్చకలుసుకోగా, తను మంత్రికావడం, నెల్లూరుజిల్లాలో మరొక వర్గమనుబా వుండనడానికి నిదర్శనమని చెంచురామానాయుడుగారన్నారు.

కాని తిమ్మారెడ్డిగారు యింకా బలపడడము యిష్టంలేని సంజీవరెడ్డిగారు, జనరల్ ఎన్నికలు సమీపిస్తున్నరోజుల్లో, అయన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా కూడావుండడం యిష్టంలేదు కనుకనే నూకల రామచంద్రారెడ్డిని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవిని వహించమని వత్తిడి తెస్తున్నారు. ఈ అదనుతీసుకొని తిమ్మారెడ్డిని రెవెన్యూమంత్రిచేయాలని బ్రహ్మానందరెడ్డిగారిఆలోచన. లేదా రామచంద్రారెడ్డిగారిబలము పిడతల రంగారెడ్డిగారిని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా చేయాలని అభిలషిస్తున్నారు.

ఎ. చంద్రశేఖరరెడ్డి, చెంచురామానాయుడు ప్రభృతులను బలపరచి 'వీ. సి. వ్యతిరేకకూటమి'ని సృష్టించేటందుకు జి. సి. కొండయ్యలాంటివారు తాము 'స్వతంత్రులు'మనీ, పి ముఠాకు చెందనివారమని చెప్పుకుంటున్నారు.

ఈమార్పుల్లో, చీలికల్లో ఒక తమాషా వీమిటంటే, అందరూ తాము సంజీవరెడ్డి-బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన్ని బలపరచే వారమేనంటారు.

ఈ ఎత్తులకు పైఎత్తులువేస్తూ, పాచికల్లా స్థానిక కాంగ్రెసువాదులను వుపయోగిస్తున్న తెరవెనుక నాయకులెవరైనవ్యక్తికీ, వారిలో దామోదరం సంజీవయ్యగారు లేరనిచెప్పవచ్చును. కాని అంతమాత్రంతో వారికీపరిణామాలపట్ల అనాక్తి లేదనుకొనడం పొరబాటు.

సంజీవయ్యగారు జనవరి 4 నుంది 12 వరకు నర్మదజిల్లాలలో– విశాఖ, శ్రీకాకుళంతోనవో పర్యటనకై వస్తున్నారు.

వారదివరకే రాయలసీమ జిల్లాలలో పర్యటించివున్నారు.

— —

ఈ వారం విశేషాలు

(2 వ పేజీకొనవ)

గత బాజా నెలనుంది సైప్రస్‌లోని సమితి శాంతిదళం కమాండర్‌గా వనిచేస్తుండిన జనరల్ తిమ్మయ్య హృద్రోగం వల్ల మరణించారు. రెండవ ప్రపంచయుద్ధంలో బ్రిగేడ్ నాయకత్వం వహించిన తొలి భారతీయుడుగా వకాశ్మీరుల నందుకున్నాడు. 1948 లో కాశ్మీర్‌పై పాకిస్తానువారు దండయాత్ర చేసినప్పుడు దానిని అదుపులోపెట్టి 11 వేల అడుగుల ఎత్తునున్న 'జోగిలా'ను స్వాధీనంచేసుకోగలిగిన ధీశాలి తిమ్మయ్య. 1957 లో భారత సాయుధ దళాధిపతి పదవిని నిర్వహించారు. కొరియా యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘానికి అధ్యక్షులుగాకూడా అయన కొంతకాలం వనిచేశారు. అయన పూర్తి పేరు జనరల్ కోదండ సుబ్బయ్య తిమ్మయ్య.

• • •

వక్షంరోజులపాటు నేపాల్ రాజుగారు సతీసమేతంగా ఇండియాలో పర్యటించి స్వదేశానికి తిరిగిపోయారు ఇరుగుపొరుగు రాజ్యాలవారితో యీ సౌహార్ద్ర పర్యటనలను యేర్పాటుచేసుకోవడం మంచిదే. కాని యింతటితోనే మనం అల్పసంతోషపడిపోతే యెట్లా?

మొన్న బిబెట్ సమస్యపై బీజింగ్‌లో చర్చలరిగి ఓటింగ్‌దాకా వచ్చినపుడు యీ నేపాల్ ప్రతినిధిపాకిస్తాన్‌తోబాటు చైనాకు అనుకూలంగా వోటుచేసారు.ఇరుగుపొరుగు రాజ్యాలవారితో మన విదేశాంగవిధానం యేమవుతున్నట్టు? సింహళం, మాల్దీవులు, ఇరాక్ వగైరా దేశాలు తటస్థంగావుండిపోయాయి. బిబెట్ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను చైనా అణిచివేస్తున్నందుకు నిరసన తెలుపుతూ ఆమోదించిన ఐరాన తీర్మానానికి 43 వోట్లు అనుకూలంగాను 23 వోట్లు వ్యతిరేకంగాను వచ్చాయి.

• • •

బర్మాలో మూడురోజులపాటు పర్యటించి, జనరల్ నెవిన్‌తో సంప్రతించి ప్రధాని శ్రీ శాస్త్రి తిరిగివచ్చారు. బర్మాకు సంబంధించి మనకు మనస్తాపాన్ని కల్గించిన రెండు ముఖ్యమైన విషయాలున్నాయి. బర్మాలో వాణిజ్యం జాతీయం చేసినప్పుడు కొన్నివేల భారతీయ కుటుంబాలవారు నిర్వ్యాపారులైనారు, వారి ఆస్తిపాస్తులకు తగిన పరిహారంకూడా యివ్వలేదు. వేల కుటుంబాలవారు బర్మా కాందిశీకులుగా 'అలోలక్ష్మణా' అంటూ మనదేశానికి తిరిగిరావల్సివచ్చింది. ఎంతకాలమవుతున్నా భారతీయులకు యివ్వాల్సిన యీ పరిహార విషయం యింకా అనందిగ్గంగా నలుగుతూనే వున్నది. పొరుగుదేశమని యేమాత్రం కసిస మద్యాదలేకుండా బర్మా కఠినాతికఠినమైనవర్యలు తీసుకొంది. మనం పెద్దిబాగులవాళ్లమై మనవాళ్లను రప్పించుకుంటే చైనావారు వారిదేశస్థులను మాత్రం రప్పించుకోలేదు. అట్లనే చైనా, పాకిస్తాన్‌లతో మనకేర్పడిన వివాదాల్లో బర్మా అతి తాటస్థ్యవైఖరిని అవలంబిస్తున్నది. ఇక, ఇరుగుపొరుగు దేశాలైనా బర్మా-ఇండియాలమధ్య వాణిజ్య సంబంధాలు వుండవల్సినంతగా వుండడంలేదు. ఈ సమస్యలన్నిటివల్ల శ్రీ శాస్త్రిగారి పర్యటన ప్రభావమేమిటో నేరుగా బోధపడడం లేదుకాని పరస్పరావగాహన పెంపొందగలదని ఆశిద్దాం.

• • •

మనం పోరుతెరది కోటిటన్నుల ఆహారధాన్యాలడిగితే అమెరికా కోటిన్నరటన్నులు ఇస్తానంటున్నది. ఇది నిరుటి దిగుమతులకు రెండున్నరరెట్లు. తొమ్మిదేళ్లక్రిందట 1956 లో పి. ఎల్. 480 ద్వారాచందం జరిగింది. ఈ తొమ్మిదేళ్ళలో మూడున్నరకోట్ల టన్నుల ఆహారధాన్యాలు (రూ. 1500 కోట్లు) దిగుమతి అయినాయి. దశాబ్దం క్రితం మొదలుపెట్టి, ఇంత భారీసహాయం పొందినాకూడా యింతదాక మనం ఆహార రంగంలో న్యాయసమృద్ధిని సాధించగలమనే ధైర్యమే కానరావడంలేదు! అనావృష్టి అనో, జనాభాపెరుగుదల అనో, అతివృష్టి అనో కారణాలు వెతుక్కుంటూనే వున్నాం కాని అడుగడుగునా మన కృషిలోపం మాత్రంబట్టబయలైపోతున్నా మనకు జ్ఞానోదయంకావడంలేదు. ప్రస్తుతం అమెరికాలో వున్న ఆహారమంత్రివీం చేసుకొనివస్తాడో చూద్దాం.

• • •

విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ బర్మానుంది తిరిగిరాగానే వెంటనే మాస్కోకు ప్రయాణం కట్టారు. తాష్కెంటు సమావేశం లేది దగ్గరవడ్డున్నదిగదా! చూడబోతే యీ తాష్కెంట్ సమావేశంలో దాల మెలికలుండలోతున్నట్లున్నాయి. మన ఆందనాలు తప్పకోవన పోవడంలేదు గదా!

— —

పంచాంగం

పుష్యమాసము

1965 డిసెంబరు 23 తేది మొదలు 1966 జనవరి 21 తేదివరకు పుష్యమాసం.

వృష్ట్యర్ఘరిష్టమ్

ఇందు బహుళ అమావాస్యాంత కుజ బలన వృష్టి. ధాన్యములుధరలు నిలకడ. వ్యాధా అనారోగ్య దుర్భిక్ష పీడితములు.

ముక్కోటి ఏకాదశి

1966 జనవరి 3 తేది సోమవారం సూర్యోదయాత్పూర్వం 4-00 గంటలకు వైకుంఠద్వార ఉత్తరదర్శనం చేయవలెను.

డిసెంబరు తిథులు

25	శని	తదియ	తె. 5-40 గం.వ
26	ఆది	చవితి	పూర్తి.
27	సోమ	చవితి	ఉ. 7-53 గం.వ
28	మంగళ	పంచమి	ఉ. 10-03 గం.వ
29	బుధ	షష్ఠి	మ. 12 06 గం.వ
30	గురు	సప్తమి	మ. 1-54 గం.వ
31	శుక్ర	అష్టమి	మ. 3-10 గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

— —

కర్వూరపు బిళ్లలు
తయారుచేయు యంత్రం
అమ్మబడును

చేతియంత్రము. ఇది 'బాబీబాయి' గంపెనివారిది. ఇది నరికొత్తది. కుటీర పరిశ్రమలకు బాలా వుపయోగము, లాభకరము. దీనివల్ల మంచిఆదాయముండును. వెల సరసం. వలయువారు :–

వెల్లూరు బిజినెస్,
ట్రంకురోడ్డు – నెల్లూరు



Printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170. Thipparajuvari Street, Nellore (A. P.)